
epaper.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20
నల్లగొండ
బుధవారం 2 ఆగస్టు 2017

• బస్సుల కోసం విద్యార్థుల ఆందోళన



అదనపు బస్సులు నడపాలని కోరుతూ నల్లగొండ బస్టాండ్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న విద్యార్థులు 6

ఓటర్ల జాబితా నవీకరణ



పైలట్ ప్రాజెక్టుగా నల్లగొండ అసెంబ్లీ

మూడు కిలోమీటర్ల పరిధిలో పోలింగ్ బూత్

కుటుంబం ఓట్లన్నీ ఒకే చోట

అక్షరదోషాలు, ఫొటోల మార్పు

కొత్త ఓటర్ల నమోదు ఇక ఇంటి నుంచే..

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

ఎన్నికల సంస్కరణల్లో భాగంగా ఓటర్ల జాబితాను మరింత సులువుగా, కొత్తగా ఉండేలా కేంద్ర ఎన్నికల కమిషన్ నూతన విధానాన్ని తీసుకొస్తోంది. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 36 నియోజకవర్గాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకోగా, ఉమ్మడి జిల్లాల్లో నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఎంచుకుంది. ఓ చోట ఎదురెదురుగా పోలింగ్ బూత్‌లు ఉంటే, మరోచోట కిలోమీటర్ల కొద్దీ నడవాల్సిన పరిస్థితి. భర్త ఓటు ఓ బూత్ పరిధిలో ఉంటే భార్యా పిల్లల ఓట్లు ఎక్కడెక్కడో ఉంటాయి. ఓటరు కార్డుపై ఉన్న ఫొటో తనదో? మరెవరిదో? అన్న అనుమానం. అక్షర దోషాలు సరేసరి. దీంతో పలు చోట్ల ఇబ్బందులు ఎదురవుతుండగా, వాటన్నింటికీ పైలట్ ప్రాజెక్టులో బ్రేక్ వేయనున్నారు. అంతేగాక ఇకపై ఇంటి నుంచే ఓటరు నమోదు, బదలాయింపు చేసుకోవచ్చు. 7



నల్లగొండలో ఓటర్ల సవరణ, నమోదును పరిశీలిస్తున్న జేసీ నారాయణరెడ్డి

దొండ రైతులకు భరోసా ఏదీ?

- మున్నాళ్ల ముచ్చటగానే హైదరాబాద్ మార్కెట్‌కు బస్సు సౌకర్యం
- విధిలేని పరిస్థితిలో మళ్లీ దళారులను ఆశ్రయిస్తున్న రైతులు



(దేవరకొండ)

దొండ రైతుల ఆందోళనతో కదిలిన ప్రభుత్వం ఉచితంగా పంటను హైదరాబాద్‌కు తరలించేందుకు ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటుచేసింది. అక్కడా మద్దతు ధర లభించక రైతులు పంటను తరలించేందుకు ఆసక్తి చూపలేదు. చివరకు స్థానికంగా ఉన్న దళారులే వారికి దిక్కయ్యారు. స్ప్రెడ్‌లో...



వచ్చేదెంతో.. పోయేదెంతో!

- వ్యాట్, జీఎస్టీ వ్యత్యాసాలపై వాణిజ్యపన్నుల శాఖ మల్లగుల్లాలు
- 20 తరువాతే పన్ను రాబడిపై స్పష్టత
- మూడు జిల్లాల్లో తీవ్ర కసరత్తు
- గతం మాదిరిగా వచ్చేది కష్టమే
- ముమ్మరంగా చైతన్య సదస్సులు

(నల్లగొండ)

వ్యాట్ విధానంతో వాణిజ్య పన్నుల శాఖ ఇప్పటి వరకు ఏటా వచ్చే పన్నులతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాలం వెళ్లదీస్తూ వచ్చింది. అయితే జీఎస్టీ(వస్తు సేవల పన్ను) విధానంతో భవిష్యత్‌లో పన్ను రూపేణా వచ్చేదెంతో... పోయేదెంతో తేలక ఆ శాఖ మల్లగుల్లాలు పడుతోంది. ప్రస్తుతం పాత నిల్వలే మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. జీఎస్టీ లేబుల్ ఉన్న వస్తువులు మార్కెట్‌లోకి వస్తే ఆదాయంపై స్పష్టత రానుంది. 7

పరిహారం కోసం

నిర్వాసితుల ధర్నా

శివన్నగూడ పైలాన్ వద్ద బైఠాయింపు



మర్రిగూడ మండలం శివన్నగూడ రిజర్వాయర్ పైలాన్ వద్ద బైఠాయించిన నిర్వాసితులు 7

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

చెరువుగట్టు అక్రమాలపై

ఉన్నతాధికారుల విచారణ

- అధికారుల బదిలీలకు రంగం సిద్ధం 20
- వాటిని అడ్డుకునేందుకు అధికారుల పైరవీలు
- వారి తీరుపై రాష్ట్ర స్థాయి అధికారుల ఆగ్రహం

మనసుపెడితే మార్గం కనబడుతుంది. పట్టుదలే విజయాన్ని సాధిస్తుంది.ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లోనూ అనుకున్నది సాధించవచ్చు. ఆయన ఇంటి స్థలం కొంచమే. అయినా ఆశావాదంతో డాబాపై కూరగాయలు సాగు చేయడంతో పాటు ద్రాక్ష, క్యాప్సికం పండిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణుల సలహాలు, సూచనలు పాటిస్తూ సొగసుగా సాగు చేస్తున్నారు. అతడి డాబా అంతా పచ్చదనంతో కనువిందు చేస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంతో కట్టిపడేస్తోంది. ఆ వజ్ర సంకల్పుడే మిర్యాలగూడ పట్టణం రామచంద్రాగూడెంకు చెందిన తిరుమలగిరి వజ్రం.

- మిర్యాలగూడ టౌన్


ఇంటిపై తీగజాతి మొక్కలను పెంచేందుకు పందిరి ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

వజ్రం సంకల్పం..



పెరుగుతున్న కాయగూరల ధరలు ఒకవైపు.. రసాయన మందుల ప్రభావంతో ప్రజలకు అనారోగ్యం మరోవైపు ఘటనలతో కూరగాయల సాగు చేయాలన్న ఆలోచన వజ్రానికి వచ్చింది. వెంటనే డాబాపై ఇనుప రేకులలో పెద్దపెద్ద బాక్సులు తయారు చేసి వాటిలో పుట్టమట్టిని నింపారు. పొడవాటి కర్రలు, ఇనుప తీగ సహాయంతో పందిరి వేశాడు. వ్యవసాయ నిపుణుల సహకారంతో కూరగాయల విత్తనాలు తెచ్చి నాటారు.

ఖాళీ జాగా కనిపిస్తే చాలు...

పచ్చదనమంటే పరితపించే వజ్రం తన ఇంటిని నందనవనంగా మార్చారు. ఇంటి ముందు, పెరట్లో, డాబా మీద ఖాళీ స్థలం కనిపిస్తే చాలు ఆ స్థలానికి తగిన మొక్కను అక్కడ నాటారు. తీగజాతి మొక్కలను పెంచేందుకు డాబాపై ఇనుప వైరుతో పందిరి అల్లిన వజ్రం పచ్చదనంపై తనకున్న మక్కువను చాటారు. హరితహార కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ఆయన హాబీ. డాబాపై కూరగాయల మొక్కలైన టమాట, వంగ, పచ్చిమిర్చి, సొర,బీర, కాకర, దోస, అగాకర, చిక్కుడు, సొరతో పాటు ఆకు కూరలైన పాలకూర, బచ్చలకూర, కొత్తిమీర, పూదీన, తోటకూరలు పండిస్తున్నారు. ఏ ఉష్ణోగ్రతనైనా తట్టుకునే కాయగూరల సాగుతో పాటు శీతల ప్రాంతంలోనే పెరిగే ద్రాక్ష, క్యాప్సికాన్ని ప్రయోగాత్మకంగా పండిస్తున్నారు. ఇందుకు వ్యవసాయ నిపుణుల సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నారు. వజ్రం ఇంటిపై ఆవరణంతా పచ్చదనంతో నిండి ముచ్చటగొలుపుతోంది.



జీవరసాయన ఎరువులతో సేద్యం...

రసాయన ఎరువులతో సాగు చేసిన కూరగాయలు అనారోగ్య హేతువులుగా భావించి వర్మీకంపోస్టుతో కూరగాయల సేద్యం చేస్తున్నారు. తెగుళ్ల నివారణకు వేప నూనె, మిశ్రమాలను పిచికారి చేస్తున్నాడు. ప్రతి నిత్యం వీటిని కంటికి రెప్పలా పర్యవేక్షిస్తున్నారు.

బంధుమిత్రులకు పంచుతూ...

పర్యావరణ పరిరక్షణ కోసం వజ్రం నిరంతరం పరితపిస్తారు. తన డాబాపై సాగుచేస్తున్న మొక్కులను ఆసక్తిగలవారికి అందజేస్తూ ప్రోత్సహిస్తున్నారు. పండించిన కూరగాయలను బంధుమిత్రులకు పంపిణీ చేస్తూ ఔదార్యం చాటుకుంటూ కాలనీవాసుల ప్రశంసలు అందుకుంటున్నాడు.

ఖాళీ సమయాల్లో సామాజిక సేవ..

పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న వజ్రం ఖాళీ సమయాల్లో సమాజ చేస్తూ పట్టణ ప్రముఖుల అభినందనలు అందుకుంటున్నారు. హరితహార కార్యక్రమంపై 'హరితోద్యమం' అనే లఘుచిత్రాన్ని రూపొందించారు. సమాజంలో మార్పుతేవాలంటే ఓటరేనన్న అంశంతో వాల్‌పోస్టర్లు, కరపత్రాలు అచ్చు వేయించి జిల్లా అంతా ప్రచారం చేశారు. ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఫౌండేషన్ (ఎన్‌బీఆర్‌ఎఫ్) సభ్యుడిగా పలు సామాజిక కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నాడు. తరచుగా రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలిచారు. ఆపదలో అవసరమైనవారినికి తన మిత్రుల ద్వారా రక్తాన్ని అం దిం చేందుకు కృషి చేస్తున్నారు. స్వచ్ఛంద సంస్థలు ఏ ప్రజాహిత కార్యక్రమం నిర్వహించినా హాజరవుతారు. నిరుద్యోగలు కోసం ప్రతి మూడు మాసాలకోసారి జాబ్‌మేళాను బాధ్యతగా నిర్వహిస్తుంటారు. . పర్యావరణ పరిరక్ష ణ కోసం మట్టి వినాయక ప్రతిమలను వినియోగించేలా ప్రచార కార్యక్రమం నిర్వహించడంలో ముందుంటారు.



కూరగాయల సాగుతో ధరలకు అడ్డుకట్ట..



పచ్చదనాన్ని కాపాడితేనే మానవ మనుగడ. హరితహార కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి. మొక్కనాటితే సరిపోదు, పెంచి పోషించాలి. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో కూరగాయలు పెంచితే పెరుతున్న కూరగాయల ధరలకు అడ్డుకట్ట వేయవచ్చు. జీవరసాయన ఎరువులతో సాగు చేసిన కూరగాయలు తింటే ఆరోగ్యవంతంగా ఉండొచ్చు. నేను ఇంట్లో కూరగాయల సాగు చేయడంలో కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఉంది. తీరిక సమయాల్లో మిత్రులతో కలిసి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నా.

- తిరుమలగిరి వజ్రం

గృహాలన్నింటికీ త్వరలో అసెస్మెంట్లు

- మునిసిపల్ ఆర్‌ఓ ఖాజా ఆరిఫుద్దీన్

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ



ఆంధ్రజ్యోతి : జీఐఎస్ సర్వేఎంతవరకు వచ్చింది?

ఆర్‌ఓ : జీఐఎస్ సర్వే పట్టణంలో 80శాతం వరకు పూర్తయింది. విలీన గ్రామాల్లో సర్వే చేయాల్సి ఉంది.

ఆంధ్రజ్యోతి : ఈ సర్వే ఎంతవరకు ఉపయోగకరం?

ఆర్‌ఓ : పట్టణంలో ప్రధానంగా మునిసిపల్ సిబ్బందిచే సర్వే చేస్తే ఎటువంటి పొరపాట్లు జరిగే అవకాశం ఉండదు. సిబ్బంది కొరత కారణంగా గతంలో వి-మ్యాక్స్ సొల్యూషన్స్ అనే ప్రైవేట్ సంస్థకు సర్వే బాధ్యతలను అధికారులు అప్పగించారు.ఈ సర్వేలో కూడా కొన్ని తప్పులు దొర్లినట్లు కౌన్సిలర్లు అభ్యంతరం తెలిపారు. త్వరలో వాటిని సరిచేస్తాం.

ఆంధ్రజ్యోతి: ప్రకాశంబజార్‌లో మడిగెల వేలం విషయం ఎంత వరకు వచ్చింది?

ఆర్‌ఓ : 2016లో జరిగిన వేలం ప్రక్రియ కోర్టు పరిధిలో ఉంది. దాని గురించి నేనేమీ చెప్పలేను.

ఆంధ్రజ్యోతి : జియో ట్యాగింగ్ అంటే ఏమిటి?

ఆర్‌ఓ : ఆన్‌లైన్‌లో నమోదై ఉన్న గృహాలకు మాత్రమే జియో ట్యాగింగ్ చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు చేస్తున్న జియో ట్యాగింగ్ పూర్తి కావస్తుంది. ఆన్‌లైన్‌లో నమోదైన గృహాల వద్దకు సిబ్బంది వెళ్లి ఆయా ఇళ్లను రెండు విధాలుగా ఫోటోలు తీసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. దీంతో ఇంటి కొలతలతో పాటు ఫోటో కూడా ఆన్‌లైన్‌లో నమోదవుతుంది.

ఆంధ్రజ్యోతి: పేరు మార్పిడికి అసెస్మెంట్ల దరఖాస్తులు ఆలస్యం అవుతున్నాయి. దీనికి కారణం..

ఆర్‌ఓ : సిబ్బంది కొరత మూలంగా గతంలో ఆలస్యం జరిగింది. ప్రస్తుతం మెరుగైంది.

ఆంధ్రజ్యోతి : ఆస్తి పన్ను వసూళ్ల విషయంలో లక్ష్యం సాధించారా?

ఆర్‌ఓ : గత సంవత్సరం మార్చిలో ఆస్తి పన్నుపై వడ్డీ మాఫీ అనే పథకం ఉంది. ఈ సారి కూడా ఆ పథకం వస్తుందేమోనన్న ఆశతో చాలా మంది ప్రజలు ఆస్తి పన్ను చెల్లించలేదు. అయినప్పటికీ ఉద్యోగులను,సిబ్బందిని బృందాలుగా ఏర్పడి వసూళ్ల కార్యక్రమం చేపట్టాం. 70 శాతం పైగా వసూలు చేశాం.

ఆంధ్రజ్యోతి: అద్దె బకాయిల పరిస్థితి ఏమిటి?

ఆర్‌ఓ: మునిసిపల్ మడిగెలకు సంబంధించి ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాల్సిందిగా ఇప్పటికే నోటీసులు జారీ చేశాం. నోటీసులకు స్పందించకపోతే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయా షాపులను సీజ్ చేసేందుకు వెనకాడం.

- రామగిరి

మన దేవాలయం

సంకల్పం నెరవేర్చే శ్రీ పార్వతీ రామలింగేశ్వరుడు



నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లిలోని బస్టాండ్ వెనుక ఉన్న శ్రీ పార్వతీ రామలింగేశ్వరుడు కోరిన కోర్కెలు తీర్చే భక్తవల్లభుడుగా పూజలందుకుంటున్నాడు. ఇది పురాతనమైన శైవక్షేత్రం. 200 ఏళ్ల కిందట వరంగల్ జిల్లా పాలకుర్తికి చెందిన విస్నూర్ దొరలు ఈ గుడిని కట్టించినట్టు చరిత్ర చెబుతోంది. విస్నూర్ దొర భార్యకు పరమశివుడు కలలో కన్పించి తాను నార్కట్‌పల్లి వద్దకొలువై ఉన్నానని ఇక్కడ నాకో దేవాలయం కట్టించమని చెప్పాడట. స్వప్న వృత్తాంతాన్ని ఆమె భర్తకు వివరించడంతో ఆదొర నార్కట్‌పల్లిలో శివాలయాన్ని నిర్మించాడని ప్రతీతి. అప్పటి నుంచి ఈదేవాలయంలో నిత్య దూపదీప నైవేద్యాలు జరుగుతున్నాయి.

స్వామి బోళాశంకరుడు

ఈ దేవాలయంలోని స్వామి బోళా శంకరుడు. భక్తితో చెంబుడు నీళ్లు పోసి దేవరా అంటే వరాలిచ్చే దేవుడు శ్రీ పార్వతీ రామలింగేశ్వరుడు. ఈ దేవాలయంలో కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తాం. అధిక సంఖ్యలో భక్తులు వస్తారు. శనిత్రయోదశికి పూజలు చేస్తాం. గురుపౌర్ణమి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తాం.

- నిడిగొండ భగవాన్‌శర్మ, అర్చకుడు

రెగ్యులరైజ్ కోసం హోమియో సిబ్బంది ఎదురుతెన్నులు



నేరేడుచర్ల: తమ పోస్టులు రెగ్యులరైజ్ అవుతాయని హోమియో సిబ్బంది వేయి కళ్లతో ఎదరుచూస్తున్నారు. హోమియో విభాగంలో జిల్లాలో 42 మంది కాంపౌండర్లుగా, అటెండర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. కాంట్రాక్టు పద్ధతిలో 9 ఏళ్లుగా ఈ ఉద్యోగులు పనిచేస్తున్నారు.

నెలకు రూ.9వేల వేతనం మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తోంది. పెరిగిన నిత్యాసర ధరలతో ఈ వేతనం సరిపోక అవస్థలు పడుతున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనైనా తమఆశలు నెరవేరుతాయని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న ఉద్యోగులకు నిరాశ ఎదురవుతోంది. తమను పర్మినెంట్ చేస్తామని పాలకులు హామీలు ఇవ్వడమేగాని అమలు చేయడంలేదని బాధపడుతున్నారు. హామీలు ఇస్తున్నారు, తప్ప అమలుకు నోచుకోవడం లేదు.

పర్మినెంట్ చేయాలి..



ఎప్పుడు పర్మినెంట్ చేస్తారా అని తొమ్మిది ఏళ్లుగా ఏంతో ఆశతో జీవిస్తున్నాం. 9వేల జీతంతో కుటుంబాలను వెళ్లదీయాల్సి వస్తోంది. మా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి పర్మినెంట్ చేయాలి.

- షాహిని, హోమియో కంపౌండర్

విడిగా నూనెలు విక్రయిస్తే కఠిన చర్యలు



నూనె బాటిళ్లను పరిశీలిస్తున్న అధికారులు

మిర్యాలగూడ: రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు వంటనూనెలు విడిగా విక్రయించవద్దని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం పట్టణంలోని పాత బస్టాండ్, గణేష్ మార్కెట్, నూనె తయారీ మిల్లుల్లో పోలీస్, విజిలెన్స్ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మూడు తనిఖీ బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. మూడో బృందం ఆధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడలో తనిఖీ చేసి శాంపిళ్లను సేకరించామన్నారు. వాటిని ల్యాబ్‌లో పరిశీలించిన తరువాత సదరు మిల్లులు, దుకాణాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆహార పదార్థాల తయారీలో వాడే నూనెల విషయంలో వ్యాపారులు నిబంధనల మేరకు నడుచుకోవాలని కోరారు. నిబంధనలు ఉల్లఘిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట విజిలెన్స్ ఎస్‌ఐ ప్రసాదరావు, తదితరులు ఉన్నారు.

గుట్కా విక్రయదారులకు జరిమానా

నిడమనూరు: నిషేధిత గుట్కా విక్రయదారులకు, మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానా విధిస్తూ నిడమనూరు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి రాధాకృష్ణమూర్తి మంగళవారం తీర్పు చెప్పారు. కోర్టు నాజిర్ దైద శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం త్రిపురారం మండల కేంద్రంలో గత నెల 25న ఈవు యాదయ్య, జి.శ్రీనివాస్‌ల వద్ద 600 గుట్కా పాకెట్లను పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం నిందితులను కోర్టులో హాజరుపర్చగా చెరో రూ.వెయ్యి జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారని వెల్లడించారు. అదే విధంగా తిరుమలగిరిసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిన కేసులో ఒకరికి రూ.2 వేల జరిమానా విధించారని ఆయన తెలిపారు.

ఇడికూడలో తీవ్ర ఉద్రిక్తత

● మృతదేహాన్ని అనుమానితుల ఇంట్లో వేసే ప్రయత్నాన్ని అడ్డుకున్న పోలీసులు
● రోడ్డుపై మృతదేహంతో బంధువుల నిరసన



రోడ్డుపై నిరసన తెలుపుతున్న మృతురాలి బంధువులు

చండూరు: మండలంలోని ఇడికూడ గ్రామంలో సోమవారం నల్ల వెంకటమ్మ అనే మహిళ హత్యకు గురైన విషయం విదితమే. మంగళవారం పోస్ట్‌మార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని ఇడికూడకు తీసుకువచ్చారు. అదే గ్రామానికి చెందిన జక్కలి రవి, జక్కలి మోహన్ అనే ఇరువురు వెంకటమ్మను హత్యచేశారని ఆరోపిస్తూ మృతురాలి బంధువులు మృతదేహాన్ని వారి ఇంట్లో వేసే ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మృతదేహాన్ని ఇంట్లో వేస్తేనే అనుమానితులు ఇంటికి వస్తారని భావించిన బంధువులు ఇంట్లో మృతదేహాన్ని వేసేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులకు, మృతురాలి బంధువులకు మధ్య తోపులాటతో పాటు తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం మృతదేహాన్ని రోడ్డు పై ఉంచి నిరసన తెలిపారు. అనుమానితులను పోలీసులు వెనుకేసుకురావడం సరికాదని, వారిని ఇక్కడికి తీసుకురావాలంటూ మృతురాలి బంధువులు డిమాండ్ చేశారు. అనుమానితులు పోలీసుల అదుపులోనే ఉన్నారంటూ ఆరోపిస్తు వాగ్వాదానికి దిగారు. మృతురాలి పిల్లల పేరున డబ్బులు వేయించాలంటూ వాదనకు దిగారు. అనుమానితుల తరుపున మాట్లాడేందుకు ఎవరూ లేకపోవడంతో సమస్య వెంటనే ఒక కొలిక్కి వచ్చే అవకాశం కనిపించలేదు. అనుమానితుల తరుపున ఎవరైన వచ్చి హామీ ఇస్తేనే మృతదేహాన్ని తీస్తామని, లేకుంటే ఎన్ని రోజులైనా మృతదేహాన్ని ఇక్కడే ఉంచుతామంటూ మృతురాలి బంధువులు తెలుపుతున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా చండూరు సీఐ రమేష్, నల్లగొండ సీఐ ఆదిరెడ్డి, చండూరు, కనగల్, మునుగోడు మండలాల ఎస్‌ఐలు భాస్కర్‌రెడ్డి, నర్సింహా, రాములు నేతృత్వంలో గ్రామంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

ఆస్పత్రిలో నాగర్‌కర్నూల్ డీఎంహెచ్‌వో విచారణ

దేవరకొండ టౌన్: దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా తన భార్య చనిపోయిందని, అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా అప్పారెడ్డి గ్రామానికి చెందిన సైదులు మానవహక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో మంగళవారం నాగర్‌కర్నూల్ డీఎంహెచ్‌ఓ వెంకటదాస్ దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బందితో విచారణ చేపట్టారు. 2017 ఫిబ్రవరిలో సైదులు తన భార్య జోస్నను కాన్పు నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చాడు. వైద్య పరీక్షలు ని ర్వహించిన డాక్టర్లు జోస్న ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని హైదరాబాద్ ఉస్మానియాకు రెఫర్ చేశారు. కాగా మార్గమధ్యలో జోస్న మృతిచెందింది. నాభార్య మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని సైదులు మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. విచారణ నిమిత్తం కమిషన్ ఆదేశాల మేరకు ఆసుపత్రిలో విచారణ నిర్వహించి నివేదికను ఉన్నత అధికారులకు అందజేయనున్నట్లు డీఎంహెచ్‌వో తెలిపారు. విచారణ కార్యక్రమంలో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాములునాయక్, సిబ్బంది, డాకర్లు ఉన్నారు.

నిందితుడికి రిమాండ్

గుర్రంపోడు: మతిస్థిమితంలేని మహిళపై అత్యాచారం చేసిన నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్‌కు పంపినట్లు కొండమల్లేపల్లి సీఐ శివరాంరెడ్డి తెలిపారు. మంగళవారం గుర్రంపోడు పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సోమవారం లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన మతిస్థిమితంలేని మహిళపై అత్యాచారం చేసిన నిందితుడు కోమల మల్లయ్యను కోర్టుకు రిమాండ్‌కు పంపినట్లు వివరించారు. ఈ సమావేశంలో ఎస్‌ఐ క్రాంతికుమార్ ఉన్నారు.

ట్రాక్టర్ ఇంజన్ తిరగబడి డ్రైవర్ మృతి

నాగార్జునసాగర్: సిమెంటు ఇటుకల లోడుతో వెలుతున్న ట్రాక్టర్ ఇంజన్ తిరగబడి డ్రైవర్ మృతిచెందాడు. ఈ సంఘటన మంగళవారం సాగర్ పైలాన్ కాలనీలో చోటుచేసుకుంది. సాగర్ ఎస్సై గౌరునాయుడు తెలిపిన వివరాల ప్రకారం పెద్దవూర మండలం పర్వేదుల గ్రామానికి చెందిన దండా మోహన్‌రెడ్డి(30) తుమ్మచెట్టు వద్ద నుంచి సిమెంటు ఇటుకలను ట్రాక్టర్‌లో లోడు చేసుకోని పైలాన్ కాలనీకి వచ్చాడు. నాగార్జునపేట తండాకు వెళ్లే మార్గంలో ఉన్న ఇంటి వద్దకు వెళ్లే దారిలో లోడుతో ఎదురుగడ్డ(పైకి) ఎక్కుతుండగా ఒక్కసారిగా ఇంజన్ పైకి లేచి వెనక ట్రాలీకి గుద్దుకుంది. దీంతో డ్రైవింగ్ సీట్లో ఉన్న డ్రైవర్ ఇంజన్‌కు, ట్రాలీకి మధ్యన ఇరుక్కుని అక్కడికక్కడే మృతిచెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మొబైల్‌షాపులో చోరీ



వేలిముద్రల నమూనాలు సేకరిస్తున్న క్లూస్‌టీం

మిర్యాలగూడ అర్బన్: పట్టణంలోని హనుమాన్‌పేటలో ఎల్‌ఐసీ ఆఫీస్ ఎదురుగా ఉన్న మహాలక్ష్మి మొబైల్‌షాపులో చోరీ జరిగింది. సోమవారం రాత్రి షాపు యజమాని పవన్‌కుమార్ దుకాణం షట్టర్‌కు తాళంవేసి ఇంటికెళ్లాడు. షాపు వెనుకభాగంలోని తలుపులను ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించిన దొంగలు రిపేరింగ్‌కు ఇచ్చిన 15 సెల్‌ఫోన్లను, డెస్క్‌లో దాచిన రూ.15వేల నగదును అపహరించారు. మంగళవారం ఉదయం షాపు తీసేందుకు వచ్చిన యజమాని పవన్‌కుమార్ చోరీ జరిగినట్లుగా గుర్తించి టూటౌన్ పోలీస్‌లకు ఫిర్యాదు చేశాడు. నల్లగొండ నుంచి వచ్చిన క్లూస్‌టీంను రప్పించి చోరీ జరిగిన ప్రాంతాల్లో వేలిముద్రల నమూనాలు సేకరించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సాయిఈశ్వర్‌గౌడ్ తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

నార్కట్‌పల్లి: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్‌ఐ కే.గోవర్దన్ తెలిపారు. స్థానిక గ్రామ పంచాయతీ ఎదురుగా సుమారు 32ఏళ్ల వయసున్న వ్యక్తి పడి ఉండటాన్ని చూసిన స్థానికులు సమాచారం అందించగా వెళ్లి పరిశీలించేసరికి చనిపోయి ఉన్నాడని తెలిపారు. మృతుడు నీలిరంగు చొక్కా, నల్లరంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని, అతని వద్ద ఎలాంటి ఆధారాలూ లభించలేదన్నారు. మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీలో భద్రపర్చామని, మృతుడి ఆనవాళ్లు గుర్తుపట్టిన వారెవరైనా ఉంటే 9440795635ను సంప్రదించాలని కోరారు.

నేడు న్యాయవాదుల విధుల బహిష్కరణ

నల్లగొండ లీగల్: న్యాయవాది గట్టు కృష్ణారెడ్డిపై అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గోపాలకృష్ణ సోమవారం చేయిచేసుకోవటాన్ని నిరసిస్తూ న్యాయవాదులు బుధవారం విధులకు హాజరుకాకుండా నిరసన తెలియజేయాలని తీర్మానించారు. కృష్ణారెడ్డిపై చేయి చేసుకోవటమే కాకుండా వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో తప్పుడు కేసు నమోదు చేయించి అతడిని అరెస్ట్ చేయటానికి ప్రయత్నించాడని, దీన్ని న్యాయవాదుల సంఘం వ్యతిరేకించి మంగళవారం అత్యవసరంగా సమావేశమైనట్టు తెలిపారు. ఈ సంఘటనపై పలువురు న్యాయవాదులు ప్రసంగించారు. సమావేశంలో న్యాయవాదుల సంఘం పట్టణ అధ్యక్షుడు ఉమామహేశ్వర్, కార్యదర్శి శ్రీనివాస్ చక్రవర్తి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

కోదాడ రూరల్: కోదాడ మండలంలోని చిమిర్యాల క్రాస్ రోడ్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ తీగలు పట్టుకుని చిమిర్యాల గ్రామానికి చెందిన కలకొండ తిరపయ్య(34) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. మద్యానికి బానిస అయిన తిరపయ్య రెండు రోజుల క్రితం చిమిర్యాల గ్రామంలో తన బంధువుల ఇంట్లో దొంగతనానికి పాల్పడి రూ.10వేలు అపహరించాడు. అది తెలిసిన బంధువులు అతడిని పట్టుకుని తీవ్రంగా మందలించారు. దీంతో మనస్తాపానికి గురైన తిరపయ్య మంగళవారం సాయంత్రం విద్యుత్ తీగలను పట్టుకుని బలవన్మరణం చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దుకాణాలపై అనుస్క్రిప్ట్ అధికారుల దాడులు

చండూరు: చండూరులోని పలు ఫొటో స్టూడియోలు, ఫ్లెక్సీల దుకాణాలు, ఇతర దుకాణాలపైన ఈస్కై సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ యాంటీ పైరసీ అండ్ కాపీరైట్ ప్రొడక్టర్‌కు చెందిన సీఈఓ పీఎస్ సతీష్ నేతృత్వంలో దాడులు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వినియోగిస్తున్న అనుస్క్రిప్ట్ పైరసీది మాత్రమేనన్నారు. దీని వలన నాణ్యమైన సాఫ్ట్‌వేర్ లభించదని ఆయన తెలిపారు. దీనికి సంబందించి కంపెనీ ప్రతినిధులను కలిసి ఒరిజినల్ అనుస్క్రిప్ట్‌ను కొనుగోలు చేయాల్సిందిగా సూచించారు. ఈ సాఫ్ట్‌వేర్‌ను ఒక్కసారి కొనుగోలు చేస్తే జీవితకాలం ఉపయోగపడుతుందన్నారు. మొదటి సారి కావడంతో ఎవరిపైనా కేసులు నమోదు చేయడం లేదన్నారు. దీనిని గమనించుకోవాల్సిందిగా ఆయన సూచించారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా వెంకటాచారి



నిడమనూరు: ఇన్‌చార్జి ఎంపీడీవోగా తుంగతుర్తి వెంకటాచారి నియమితులయ్యారు. కార్యాలయం లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న తుంగతుర్తి వెంకటాచారిని ఇన్‌చార్జి ఎంపీడీవోగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో కార్యాలయంలో మంగళవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఎంపీపీ దాసరి నర్సింహ, పలువురు ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాల య సిబ్బంది ఆయనను అభినందించారు.

ఇతరులను నిందించడం సరికాదు...

● కాంగ్రెస్ జిల్లా నాయకుడు కర్నాటి వెంకటేష్



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశం

చండూరు: గట్టుప్పల మండలం విషయంలో అధికార పార్టీ నేతలు ఇతరులను నిందించడం సరికాదని, మండలం ఏర్పాటు కాకపోవడానికి కారకులు ఎవరో... అందరికీ తెలిసిందేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కర్నాటి వెంకటేశం అన్నారు. మంగళవారం చండూరులో విలేకరులతో మాట్లాడారు. మండలం ఏర్పడుతుందన్న సంతోషంతో అందరం కలిసి స్థానిక ప్రజాప్రతినిధులను కలిశామని, అన్నీ ఏర్పాట్లు చేసుకోమని తెలిపారని అన్నారు. ఏర్పాట్లలో నిమగ్నమైన క్షణంలో మండలం రద్దయిందని తెలిసిందని, స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు తెలియకుండానే మండలం రద్దయిందా... అని ఆయన ప్రశ్నించాడు. గట్టుప్పలను యాదాద్రి జిల్లాలో కలిపేందుకు ఒప్పుకోకపోవడం వలనే మండలం ఏర్పాటు కాలేదన్న ప్రజాప్రతినిధులు ఆ మాటకు కట్టుబడి ఉంటారా అని ఆరోపించారు. గతంలో 500ల జనాభా ఉన్న తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చేప్పుడు గట్టుప్పలను మండలంగా చేస్తామనే హామీని ప్రభుత్వ పెద్దలు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆయన కోరారు. జీఎస్టీపైన త్వరలో కాంగ్రెస్ అధ్వర్యంలో ఆందోళనా కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. ఆయన వెంట మండల నాయకులు కోడి గిరి బాబు, దోటి వెంకటేష్ యాదవ్, రంగన్‌బాయి వెంకన్న, భూతరాజు సూర్యం తదితరులు ఉన్నారు.

295వ రోజుకు చేరిన మండల దీక్షలు

మండలం కోసం గట్టుప్పల ప్రజలు చేపడుతున్న దీక్షలు మంగళవారం నాటికి 295వ రోజుకు చేరాయి. మంగళవారం నాటి దీక్షను పద్మశాలీసంఘం యువజన విభాగం అధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గట్టుప్పలను వెంటనే మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నామని జగన్నాథం, సీహెచ్ కృష్ణ, పున్న కిషోర్, భీమగాని మల్లేషం, యువజన సంఘం నేతలు సీహెచ్ దేవయ్య, రాజశేఖర్, రాములు, శ్రీకాంత్, రాజశేఖర్, నారాయణ పాల్గొన్నారు.



దీక్ష చేస్తున్న గట్టుప్పల గ్రామస్థులు

ప్రతి విద్యార్థి విధిగా మొక్కలు నాటాలి : ఎస్ఐ

నాగార్జునసాగర్: ప్రతి విద్యార్థి విధిగా తనవంతు కర్తవ్యంగా మొక్కలు నాటాలని సాగర్ ఎస్ఐ గౌరునాయుడు అన్నారు. మంగళవారం ఆయన సాగర్ హిల్‌కాలనీలో కృష్ణవేణి పాఠశాలలో నిర్వహించిన హరిత హారం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడారు.

ప్రతి విద్యార్థి తమ పాఠశాలలో, ఇంటి వద్ద ఒక మొక్కను నాటి దానిని పెంచి పెద్ద చేసే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది వెంకటస్వామి, సతీష్, రాజేష్, సత్యనారాయణ, రాంమోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదులాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీకాను తప్పక వేయించాలి



టీకాపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మునుగోడు: 9నెలల నుంచి 15ఏళ్ల లోపు పిల్లలం దరికి మీజిల్స్, రూబెల్లా టీకాను తప్పక వేయించాలని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఐతగోని నర్సింహ అన్నారు. మంగళవారం మునుగోడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో తట్టు, రూబెల్లా టీకా ప్రయోజనాలపై ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. ప్రభుత్వం తట్టు, రూబెల్లా వ్యాధుల నివారణకు ఒకే రకమైన టీకాను అందుబాటులో ఉంచిందన్నారు. ప్రజలను చైతన్యం చేసి ఈ టీకా వేయించేలా కృషి చేయాలన్నారు. ఇందుకు అందరి సహకారం తీసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ మునుగోడు సెక్టార్ పర్యవేక్షకురాలు రంగమ్మ, మండల కంటి వైద్య నిపుణుడు ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల ఏఎన్ఎం, అంగన్‌వాటీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయలు

కిలోకు

మునుగోడు : దోస రూ.20, బెండ 45, కాకర 25, బీర 36, ఆలుగడ్డ 20, దొండ 20, వంకాయ 15, గోకరకాయ 35, చిక్కుడు 30, టమాట 50, పచ్చిమిర్చి 40, క్యాబేజీ 10, క్యారెట్ 20, బీట్‌రూట్ 30, బీన్స్ 40, కీరా 30, మునగ 35

గ్యాస్ సమాచారం

(మునుగోడు)

విజయలక్ష్మి భారత్ గ్యాస్ ఏజెన్సీలో బుక్ చేసుకున్న మూడు రోజుల్లో గ్యాస్ వస్తుంది. ఆన్‌లైన్ ఫోన్ నెంబర్. 08681 237858, 94401 56789

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

● నల్లకుంట్ల సోమయ్య



సమావేశంలో మాట్లాడుతున్న సోమయ్య

నిడమనూరు: భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లకుంట్ల సోమయ్య అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సంఘం మండల మహాసభలో పాల్గొని మాట్లాడారు. సిమెంట్, స్టీల్ ధరలు రోజురోజుకు పెరుగుతుండటంతో నిర్మాణాలు నిలిచిపోతున్నందున కార్మికులకు సరైన పనులు దొరకడం లేదన్నారు. ప్రమాదంలో గాయపడినవారికి, మరణించిన వారికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. అనంతరం మండల నూతన కమిటీని నియమించారు. సలహాదారుడిగా సోరుప్పు నారాయణ, గౌరవాధ్యక్షుడిగా కొండేటి శ్రీను, మండల అధ్యక్షుడిగా గోగుల వెంకన్న, ఉపాధ్యక్షులుగా వింజమూరి శివ, అంజిరెడ్డి, వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా పోతుగంటి మట్టయ్య, కోశాధికారిగా కోదండ చరణ్‌రాజ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కేశవులు, తాడెపు నరహరి, అంకారావు, మహేష్, శ్రీను, శంకర్, మల్లికార్జున్, ఆంజనేయులు, సోమయ్య పాల్గొన్నారు.

చండూరు ఎంఆర్ఐగా చాంద్‌పాషా

చండూరు: చండూరు ఎంఆర్ఐగా చాంద్‌పాషా మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎంఆర్ఐ సరిత ఇటీవల ఎస్ఎల్‌బీసీకి బదిలీపై వెళ్లారు. మోత్కూర్‌లో పని చేస్తున్న చాంద్‌పాషా చండూరుకు బదిలీపై వచ్చి బాధ్యతలను స్వీకరించారు.

6న నాంపల్లి మండల సమావేశం

నాంపల్లి: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 6న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో టి.హన్మంతుప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు విధిగా హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు. కాగా ఆయా శాఖల అధికారులు ఈ నెల 3వరకు తమ శాఖాపరమైన పూర్తిస్థాయి నివేదికలను ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించవలసింగా కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

మునుగోడు రూరల్: మండల కేంద్రానికి చెందిన బొబ్బిళ్ల అంజయ్య ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 35వేల చెక్కు మంజూరయింది. కాగా మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అంజయ్యకు చెక్కు అందజేశారు. ఆయన వెంట టీఆర్ఎస్ జిల్లా నాయకుడు గుర్రాల పరమేష, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న విద్యుత్ కార్మికులు

చండూరు: విద్యుత్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించడం పట్ల మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం అధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేసీఆర్ నిర్ణయంతో ఏళ్ల తరబడి కాంట్రాక్ట్ కార్మికులుగా పని చేస్తున్న వారి కుటుంబాల్లో వెలుగు నిండిదన్నారు. విద్యుత్ కార్మిక కుటుంబాలన్నీ ముఖ్యమంత్రికి రుణపడి ఉంటారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు పెదగాని వేణుగౌడ్, పాండు, యాదయ్య, భిక్షమయ్య, సిద్ధి వేణుమాదవ్, కుమారస్వామి, లింగారెడ్డి, హరిలాల్, శ్రీనివాసులు, నర్సింహ, మహేష్, చంద్రమోహన్, రాంనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కూసుకుంట్ల రాక నేడు

మర్రిగూడ: మండలంలోని కల్యాణలక్ష్మీ పథకం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడానికి బుధవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మర్రిగూడకు రానున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ శేషగిరిరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపా రు. 18 మంది లబ్ధిదారులను చెక్కులు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

నల్లగొండ క్రైం : 9542011744
నల్లగొండ టౌన్ : 9441848394
నల్లగొండ అర్బన్ : 9948264839
నల్లగొండ రూరల్ : 9948131477
నల్లగొండ కల్చరల్ : 9989561808
స్టాఫ్ ఫొటోగ్రాఫర్ : 9885651126
రామగిరి : 9848981518

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhra Jyothi
మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నెంబరుకు తెలియజేయవచ్చు.
ఫోన్ నెంబరు : 9985411392

లక్ష్యాన్ని అధిగమించాలి

రామగిరి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ మునిసిపాలిటీలో చేపడుతున్న ఓడీఎఫ్ లక్ష్యాన్ని ఈనెల 5వ తేదీన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని స్వచ్ఛభారత్ నల్లగొండ ప్రత్యేకాధికారి దుర్గయ్య అన్నారు. మంగళవారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునిసిపాలిటీ పరిధిలో ఎన్ని గృహాలున్నాయి, వాటిలో ఎంత మందికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నాయి, ఇంకా ఎంతమంది నిర్మించుకోవాలి అనే విషయాలపై ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై మునిసిపల్ అధికారులు స్పందిస్తూ ఇప్పటికే 80శాతానికి పైగా పూర్తయ్యాయన్నారు. ఈనెల 15లోగా మిగిలిన పనులను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ గాడిపల్లి రాజేందర్ కుమార్, ఈఈ కందుకూరి వెంకటేశ్వర్లు, డీఈ రాములు, ఏసీపీ ప్రసాదరావు, ఏఈలు, టీపీబీఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ రికార్డులను వేగంగా సరిచేయాలి

● ఆర్డీవో వెంకటాచారి


సమీక్షలో పాల్గొన్న ఆర్డీవో వెంకటాచారి

తిప్పర్తి : ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీసీఎల్ఏ ఆదేశాల మేరకు జరుగుతున్న రెవెన్యూ రికార్డులను సరి చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆర్డీవో వెంకటాచారి అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆన్‌లైన్ పహణీ, చేతిరాత పహణీ ఒకేలా ఉండే విధంగా పని చేస్తున్నామని తెలిపారు. ప్రతి వ్యక్తికి చేతిలో పట్టా, స్వాధీనంలో భూమి, రికార్డులో పేరు ఉంటేనే భూమిపై సంపూర్ణ హక్కు ఉంటుందన్నారు. సకాలంలో సక్రమంగా జమాబందీ జరగక పోవటం, ప్రజల భాగస్వామ్యం లేక పోవటం, కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న భూములను అమెండ్‌మెంట్ చేసుకోకపోవటం, రెవెన్యూ అధికారులకు ప్రభుత్వం రెవెన్యూయేతర పనులు అప్పగించటం, వీఆర్ఓలకు ఆధునిక పరిజ్ఞానం లేక పోవటం తదితర కారణాలతో రికార్డుల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఆన్‌లైన్ పహణీ బేసిక్‌గా చేసుకుని మూడు రోజుల తర్వాత ఇంటింటి సర్వే చేసి వచ్చిన ఫిర్యాదులను తీసుకుని దానికనుగుణంగా మ్యాన్యువల్ పహణీ రాసి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పందిరి వెంకటేశ్వర మూర్తి, డీటీ కమలాద్రి, ఆర్ఐ అర్జున్‌రావు, వీఆర్ఓలు పాల్గొన్నారు.

ఆశాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

వేములపల్లి: ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ ఇన్‌చార్జి దుండిగాల అంజయ్య అన్నారు. మంగళవారం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఆశా వర్కర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆశా వర్కర్ల జీవితాల్లో వెలుగు నింపేందుకు త్వరలోనే వారి ఖాతాలో ప్రకటించిన రూ.6వేల వేతనాన్ని జమచేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆశాలకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను కలిపించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించేందుకు చర్యలు చేపట్టే విధంగా కేసీఆర్ కోరాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఏర్పాటు చేయగా మండల అధ్యక్షురాలిగా బొంగర్ల సుజాత, ఉపాధ్యక్షురాలిగా చెవుల దేవకమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి పుట్టల విఘ్నేశ్వరి, టీఆర్ఎస్‌కేవీ భవననిర్మాణ అధ్యక్షుడు కందుల అందోని, పెదమాం యూస్సీ నాగమణి, లక్ష్మీ, రాధిక, రజిత పాల్గొన్నారు.

టీవీయూవీ ఆధ్వర్యంలో ర్యాలీ


క్లాక్‌టవర్ సెంటర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

నల్లగొండ రూరల్ : తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టీవీయూవీ) ఆధ్వర్యంలో ఫీజు బకాయిలు, స్కాలర్‌షిప్‌లు, గురుకుల పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలని మంగళవారం స్థానిక క్లాక్ టవర్ సెంటర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ముక్కా సైదులు, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ పాల్వాయి రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థుల సత్యత్వం మీద ఉన్న శ్రద్ధ విద్యా వ్యవస్థ మీద లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళి కృష్ణ, వెంకట్, నాగరాజు, హరికృష్ణ, గణేష్, రామ్, సంధ్య, శ్రీలత, నాగరాణి, పద్మ, సునిత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

టీజేఎస్ఎఫ్‌లో విద్యార్థుల చేరిక


సభ్యత్వాలు స్వీకరిస్తున్న విద్యార్థులు

నల్లగొండ రూరల్: తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌బీఆర్ ఫంక్షన్ హాల్లో మంగళవారం జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. టీజేఎస్ఎఫ్ లో 300మంది విద్యార్థులు సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ పసుల చరణ్, విద్యార్థి సమాఖ్య జిల్లా కన్వీనర్ కర్నాటి రవితేజ, జాగృతి జిల్లా భోనగిరి దేవేందర్‌లు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారు తెలంగాణ నిర్మాణంలో కూడా విద్యార్థులు కీల పాత్ర పోషించాలని అన్నారు. జాగృతి కార్యక్రమాలపై ఆకర్షితులై సభ్యత్వాన్ని స్వీకరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జవహర్‌లాల్, వెంకట్, కిరణ్, జాగృతి నాయకులు నర్సింగ్‌రావు, టి, వెంకట్, శంకర్, జయశ్రీ, విఘ్నేశ్వర్‌రెడ్డి, శేఖర్, లింగం, వేణు, సతీష్, మల్లయ్య, నాగరాజు, మదన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి


క్లాక్‌టవర్ సెంటర్‌లో ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నల్లగొండ రూరల్: ఎస్సీల ఏబీసీడీల వర్గీకరణకు ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించి, ఆమోదింప చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక క్లాక్ టవర్ సెంటర్ వద్ద చేపట్టిన నిరవధిక నిరాహారదీక్షకు మంగళవారం కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెరిక వెంకటేశ్వర్లు, విద్యావంతుల వేదిక జేఏసీ నాయకులు పాల్వాయి రవి చుక్క సైదులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13 రోజులుగా దీక్ష చెపడుతన్న కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం స్పందించక పోవటం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరిక మల్లికార్జున్, బొజ్జ వెంకన్న, పెరిక హరిప్రసాద్, బొజ్జ గోపి, వడ్డెబోయిన సైదులు, తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

● అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యానియన్ జిల్లా కార్యదర్శి రామతారక


డిప్యూటీ తహసీల్దారుకు వినతి పత్రం అందిస్తున్న రామతారక, కేజీబీవీ సిబ్బంది

కనగల్: సమాన పనికి సమాన వేతన మిచ్చి సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయాలని కేజీబీవీ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి పై. రామతారక డిమాండ్ చేసారు. మంగళవారం సమస్యల పరిష్కారం కోరుతూ కనగల్ కేజీబీవీ అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులతో కలిసి ఆయన తహసీల్దారు కార్యాలయంలో డీటీ స్వర్ణలతకు వినతి పత్రం అందజేసారు. అనంతరం రామతారక మాట్లాడుతూ కేజీబీవీలో ఏళ్ల తరబడిగా కాంట్రాక్ట్ ఉద్యోగులు చాలీ చాలని జీతాలతో పనిచేస్తున్నారని అన్నారు. వీరికి జీతాలు పెంచుతూ జారీ చేసిన జీఓ 14 అమలుకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. జీఓ ప్రకారం అవుట్ సోర్సింగ్ వర్కర్లకు నెలకు 14 వేల 5 వందల వేతనాన్ని అందించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది నల్లబోతు సుజాత, మైసమ్మ, బాలమణి, రాయల యాదమ్మ, రెహానా తదితరులున్నారు.

వారెవ్వా ట్రాఫిక్ పోలీసు



ప్రజల రక్షణ కోసం నిరంతం ముందుంటామని పోలీసులు మరోసారి నిరూపించారు. క్లాక్‌టవర్ సెంటర్ చుట్టూ కోతకు గురైన ప్రదేశాన్ని కాంక్రీట్‌తో ట్రాఫిక్‌పోలీసులు మంగళవారం ఇలా మరమ్మతులు చేశారు.

నీటి సమాచారం

ఉదయం: ఆర్పీ రోడ్, పెద్దబండ, దారుషపా కాలనీ, మిర్యాలగూడ రోడ్, బొట్టుగూడ, గొల్లగూడ, అలకాపురి కాలనీ, గరుడాద్రి కాలనీ, జామ మసీదు, మునుగోడు రోడ్ హౌజింగ్ బోర్డ్ కాలనీ, అక్కచల్మ, ఏసురత్నం ఏరియా, శ్రీనివాస కాలనీ, సంజయ్ గాంధీ కాలనీ.

సాయంత్రం: పద్మావతి కాలనీ, ఆర్టీసీ కాలనీ, శివరాం నగర్, వెంకటసాయి గార్డెన్, దారుషపా కాలనీ, అన్సారి కాలనీ, బషీర్‌బాగ్ చౌరస్తా.

కూరగాయల ధరలు

ఆలుగడ్డ 30, దోసకాయ 20, సొరకాయ 20, బెండకాయ 60, దొండకాయ 40, వంకాయ 40, కాకరకాయ 60, బీరకాయ 60, టమాటా 100, క్యాప్సికం 60, గోకరకాయ 60, మిర్చి 120, క్యారెట్ 100, క్యాబేజీ 50, బీట్‌రూట్ 60, బీన్స్ 100, ఉల్లిగడ్డ 12, చిక్కుడు 60, పొట్లకాయ 30.

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: ఒక రోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. (08682-244684), ఆన్‌లైన్ బుకింగ్ నెం: 9848824365

హైదరాబాద్ రోడ్డు: ఒక రోజు ముందు బుక్ చేసిన వారికి, ఫోన్- 08682-247001/ ఆన్‌లైన్ బుకింగ్- 9440156789

హెచ్‌పీ: ఒకరోజు ముందు బుక్ చేసున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. 08682-248587 ఆన్‌లైన్ 9666023456

ఇండేన్: ఒకరోజు ముందు బుక్‌చేసున్న వారికి (08682-229944), ఆన్‌లైన్ బుకింగ్- 9848824365

సినిమాలు

తిరుమల - ఫిదా
వెంకటేశ్వర - గౌతమ్‌నంద
పీవీఎన్ - పటేల్

ఇన్‌చార్జి ఎంపీడీవోగా వెంకటాచారి


బాధ్యతలు స్వీకరిస్తున్న వెంకటాచారి

నిడమనూరు: ఇన్‌చార్జి ఎంపీడీవోగా తుంగతుర్తి వెంకటాచారి నియమితులయ్యారు. కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న తుంగతుర్తి వెంకటాచారిని ఇన్‌చార్జి ఎంపీడీవోగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో కార్యాలయంలో మంగళవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఎంపీపీ దాసరి నర్సింహ, పలువురు ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఆయనను అభినందించారు.

స్వయం సహాయక గ్రూపులకు కరువైన మద్దతు


చర్చిస్తున్న స్వయం సహాయక బృందం సభ్యులు

- రుణాలు చెల్లించినా రెండేళ్లుగా అందని వడ్డీ
- నెల నెలా రాని అభయహస్తం పింఛన్లు

తిరుమలగిరి(సాగర్): మహిళల ఆర్థిక స్వావలంబన కోసం గత ప్రభుత్వాల హయాంలో ప్రారంభించిన స్వయం సహాయక గ్రూపులకు ప్రస్తుత ఆశించిన మేర మద్ధతు ఇవ్వకపోవడంతో మహిళా సంఘాల సభ్యులు నిరాశ చెందుతున్నారు. బ్యాంకు లింకేజీల ద్వారా గ్రూపులుగా ఏర్పడిన మహిళా సంఘాలకు పావలా వడ్డీకి రుణాలు ఇస్తున్నిరు. గత ఎన్నికల్లో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందించి ఆదుకుంటామని హామీలు ఇచ్చిన ప్రభుత్వం నెరవేర్చడంలో విఫలమైంది. బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన సమభావన సంఘాల సభ్యులు తాము చెల్లించాల్సిన అసలు, వడ్డీని కిస్తుల ప్రకారంగా ప్రతి నెలా క్రమం తప్పకుండా చెల్లిస్తూనే ఉన్నారు. ప్రభుత్వం హామీ ప్రకారం ప్రతి 6 నెలలకు ఒకసారి గ్రూపు సభ్యులుకు వారు చెల్లించిన వడ్డీని వారి ఖాతాల్లోకి జమ చేయాలి. కానీ రెండు సంవత్సరాలుగా వారి ఖాతాల్లోకి వడ్డీ జమ ఐన దాఖలాలు లేవు. దీంతో వివిధ అవసరాలకు, చిన్న చిన్న వ్యాపారాలకు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్న ప్రభుత్వం అందించే వడ్డీ తిరిగి చెల్లించకపోవడంతో ఉపయోగం లేదని స్వయం సహాయక గ్రూపుల సభ్యులు నిరాశచెందుతున్నారు. మండల పరిధిలో 39 సంఘబంధాలు, 809 సమభావన సంఘాల్లో సుమారు 8 వేల మందిమహిళలు సభ్యులుగా ఉన్నారు. వీరు బ్యాంకు లింకేజీ పథకం ద్వారా రెండు సంవత్సరాల్లో 11 కోట్ల రుణాలను పొందారు. ప్రభుత్వం ప్రోత్సాహకంగా తిరిగి చెల్లించాల్సిన సుమారు రూ. 15లక్షల వడ్డీ పొందలేకపోయారు. స్త్రీ నిధి పథకం ద్వారా రుణాలు పొందిన వారి పరిస్థితి కూడా అదే విధంగా ఉందని సంబంధిత గ్రూప్ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. సంఘాల్లో సభ్యులుగా చేరిన వయో వృద్దులై ప్రీమియం చెల్లిస్తున్న మహిళా సభ్యులకు అభయ హస్తం ద్వారా నెల నెల ఫించన్లు అందజేయాల్సి ఉన్నా వారికి కూడా ప్రభుత్వం నెల నెల ఇవ్వకుండా 4, 5 నెలలకు ఒకసారి ఫించన్లు ఇస్తున్నారని వాపోతున్నారు. సభ్యత్వం ఉన్న మహిళల కోసం ప్రవేశపెట్టిన జనశ్రీ, ఆమ్‌ఆద్మీ, ప్రయోజనాలు కూడా ఈ సం వత్సరం రెన్యూవల్ చేయకపోవడం గమనార్హం. ప్రజా ప్రతిని ధులు స్పందించి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందించి ఆదుకోవాలని మహిళా సంఘాల సభ్యులు కోరుతున్నారు.

సమభావన సంఘాల బలోపేతానికి కృషి చేయాలి



సమభావన సంఘాల్లో ఉన్న సభ్యులకు రుణాలు ఇచ్చినా ప్రభుత్వం సకాలంలో వడ్డీని చెల్లించకపోవడంతో ప్రయోజనం లేదు. వ్యవసాయం, ఇతర అవసరాల కోసం బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుందామనుకున్నా వడ్డీ ఇవ్వకపోవడంతో ఉపయోగం లేదు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకొని సమభావన సంఘాల బలోపేతానికి కృషి చేయాలి.

- ఆంగోతు బాజు, రంగుండ్ల

అభయహస్తం పింఛన్లు నెల నెలా ఇవ్వాలి



ఆసరా ఫించన్లు నెల నెల ఇస్తున్నట్లుగానే మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉన్న వృద్ధులకు కూడా ఐదు, ఆరు నెలలకు ఒకసారి కాకుండా నెల నెల ఫించన్లు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

- సంద్రాల కోటమ్మ, తిరుమలగిరి

గిరిజన సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడి ఎన్నిక

త్రిపురారం: గిరిజన సంక్షేమ సంఘం సాగర్ డివిజన్ ఉపాధ్యక్షుడిగా మం డలంలోని చెన్నాయిపాలెం పంచాయతీ పరిధిలోని సత్యంపాడు తండాకు చెందిన ఇస్లావత్ హనుమంతు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ నాయక్ ఈ మేరకు ఉత్తర్వులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో

గుర్రంపోడు: ప్రభుత్వం సమభావన మహిళలకు అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పూలమ్మ కోరారు. మంగళవారం మండలంలోని కొప్పోలు ఎస్‌బీఐ శాఖలో స్వయం సహాయ సంఘం ఆవిర్భావం సందర్భంగా మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. 20 సంఘాలకుగాను రూ. 50 లక్షలు అందజేశారు. కార్యక్రమంలో ఏపీఎం మైసేశ్వర్‌రావు, కొప్పోలు శాఖ మేనేజర్ విఠల్‌బాబు, ఇబ్రహీం పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాలపై ర్యాలీ

పెద్దవూర: మండల కేంద్రంలోని నాగార్జున సాగర్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై మంగళవారం ఎంఆర్‌టీకాలపై ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ఎంఆర్‌టీకాలు 9నెలలనుంచి 15సంవత్సరాల పిల్లలకు తప్పక వేయాలన్నారు.ఆగస్టు 17నుంచి సెప్టెంబర్ 10వరకు గ్రామాలలో ఉచితంగా వేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్‌వో కృష్ణయ్య, లక్ష్మీదేవి, సబిత, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయలు

మార్కెట్ ధరలు (కిలో)

హాలియా: టమాట 50, వంకాయ 30, పచ్చిమిర్చి 70, బెండకాయ 30, దొండకాయ, 25, దోసకాయ 15, గోకర 35 అలుగడ్డ 35, చామగడ్డ 35 ఉల్లిగడ్డ 15, కీరా 40, క్యారెట్ 70, బీట్‌రూట్ 40

గ్యాస్ సమాచారం

వివేకానంద గ్యాస్ఏజెన్సీ (హాలియా)
ఫోన్ నెంబర్: 08680 278999

జూలై 15వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

సినిమాలు (హాలియా)

అచ్చిరెడ్డి: గౌతమ్‌నందా

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ


విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

త్రిపురారం: మండలంలోని పెద్దదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వసుధ ఫౌండేషన్ వారి సహకారంతో చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ ఛైర్మన్ దేవాసేనారెడ్డి 476 మంది విద్యార్థులకు రూ. 30వేల విలువ చేసే 2వేల నోటు పుస్తకాలు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఒక్కొరికి రూ. 5వేల ప్రోత్సాహకం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ శంకర్, హెచ్ఎం సైదులు, అశోక్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, కొప్పు సోము, ఉపా ధ్యక్షుడు శ్రీకాంత్, తిరుమలేష్, యాదు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

తిరుమలగిరి(సాగర్): రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రత్యేక అభివృద్ధి నిధులతో రాజవరం గ్రామంలో సుమారు 5 లక్షలతో సీసీ రోడ్లకు మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, ప్రముఖ న్యాయవాది ఎమ్‌సీ కోటిరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మేడం అంజయ్య, ఎంపీటీసీ పెదమైసయ్య, గార్లపాటి ధనమల్లయ్య, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ; మల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేయాలి: నాగిరెడ్డి


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

పెద్దవూర: కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేయాలని పండ్లతోటల సంఘం జిల్లా కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం తహసీల్దార్‌కు రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేసిన అనంతరం మాట్లాడారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా నకిలీ విత్తనాల వ్యాపారం యధేచ్చగా సాగుతున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. సబ్సిడీపై అన్ని రకాల వ్యవసాయ పరికరాలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదయ్య, వి.కృష్ణారెడ్డి, మల్లయ్య, లచ్చిరెడ్డి, వెంకటయ్య, చంద్రయ్య, షఫి తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న సోమయ్య

నిడమనూరు: భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లకుంట్ల సోమయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సంఘం మండల మహాసభలో పాల్గొని మాట్లాడారు. సిమెంట్, స్టీల్ ధరలు రోజురోజుకు పెరుగుతుండటంతో నిర్మాణాలు నిలిచిపోతున్నందున కార్మికులకు పనులు దొరకడం లేదన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. సలహాదారుడిగా సోరుప్పు నారాయణ, గౌరవాధ్యక్షుడిగా కొండేటి శ్రీను, మండల అధ్యక్షుడిగా గోగుల వెంకన్న, ఉపాధ్యక్షుడిగా వింజమూరి శివ, అంజిరెడ్డి, వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా పోతుగంటి మట్టయ్య, కోశాధికారిగా కోదండ చరణ్‌రాజ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కేశవులు, నరహరి, అంకారావు, మహేష్, శ్రీను, శంకర్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి మొక్కలు నాటాలి: ఎస్ఐ


మొక్కలు నాటుతున్న ఎస్ఐ

నాగార్జునసాగర్: ప్రతి విద్యార్థి విధిగా మొక్కలు నాటాలని ఎస్ఐ గౌరునాయుడు అన్నారు. మంగళవారం ఆయన హిల్ కాలనీలో కృష్ణవేణి పాఠశాలలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థి మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో వెంకటస్వామి, సతీష్, రాజేష్, సత్యనారాయణ, రాంమోహన్, హెచ్ఎం యాదులాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవరకొండ ముఖ్య ప్రజాప్రతినిధులు, అధికారుల ఫోన్ నెంబర్లు

జడ్పీ చైర్మన్	నేనావత్ బాలూనాయక్	9440867082
ఎమ్మెల్యే	ఆర్.రవీంద్రకుమార్	9440140755
ఎంపీపీ	శ్రీనివాస్ యాదవ్	9949014329
నగరపంచాయతీ చైర్మన్	మంజ్యానాయక్	9618455166
నగర పంచాయతీ వైస్‌చైర్మన్	జాన్‌యాదవ్	9440113830
దేవరకొండ డీఎస్పీ	రవికుమార్	9440795638
దేవరకొండ ఆర్డీఓ	లింగ్యానాయక్	8332843720
జడ్పీటీసీ	ఆలంపల్లి నర్సింహా	9440335121

ఇంటర్వ్యూ



అక్రమ సిట్టింగులు, బెల్టుషాపులు
నిర్వహిస్తే కఠినచర్యలు
సతీష్‌కుమార్, ఎస్ఐ చందంపేట

ఆంధ్రజ్యోతి : అక్రమ సిట్టింగులు, బెల్టు షాపులు నిర్వహిస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్ఐ : మండలంలో అక్రమ సిట్టింగులు, బెల్టుషాపుల నిర్వాహణ దాదాపుగా తగ్గిపోయాయి. బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించాం.

ఆంధ్రజ్యోతి : మండలంలో శాంతి భద్రతల పరిస్థితి ఎలా ఉంది?

ఎస్ఐ : ప్రస్తుతం మండలంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయి. గ్రామస్థాయి పోలీసులు నిత్యంగ్రామాల్లో పర్యటిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి : ఇసుక అక్రమ రవాణాపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్ఐ : చందంపేట మండలంలో ఇసుక అక్రమ రవాణా జరగడంలేదు. ఎస్ఎల్‌బీసీ కట్ట నిర్మాణం కోసం ఇసుకను కలెక్టర్ అనుమతి మేరకు తరలిస్తున్నారు.

- చందంపేట

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం 8న

చింతపల్లి : చింతపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 8న ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ఆర్.మమతబాయి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చింతపల్లి మండల పరిషత్ కార్యాలయంలో జరిగే సమావేశానికి జడ్పీచైర్మన్ బాలునాయక్, నల్లగొండ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రమావతు రవీంద్రకుమార్‌లు హాజరవుతున్నందున మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఆమె కోరారు.

కూరగాయల ధరలు

టమాట కిలో రూ.60, ఆలుగడ్డ40, పచ్చిమిర్చి80, బెండకాయ40, కాకరకాయ 40, దొండకాయ40, క్యాబేజీ 45, దోసకాయ40, క్యారెట్30, బీరకాయ40, చిక్కుడు60, చామగడ్డ25, వంకాయ30, పాలకూరకట్ట10, కొత్తిమీర5, పుదీన5.

సినిమాలు

దేవరకొండ
మనోజ్ - ఫిదా
శ్రీవెంకటేశ్వర - గౌతమ్‌నంద

గ్యాస్ సమాచారం

జులై 28 వరకు బుక్ చేసుకున్న హెచ్‌పీగ్యాస్ వినియోగదారులకు దేవరకొండ పట్టణంతోపాటు చింతపల్లి మండలంలో బుధవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

వ్యవసాయ పొలాల్లో మిషన్ భగీరథ మట్టికుప్పలు

- పనులు పూర్తయినా కాలువలను పూడ్చని కాంట్రాక్టర్
- ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు

చందంపేట : ప్రజలకు తాగునీటి సౌకర్యార్థం చేపట్టిన మిషన్ భగీరథ పనుల్లో భాగంగా పైప్‌లైన్ కోసం తవ్విన మట్టి కుప్పలు వ్యవసాయ పొలాల్లో సాగుకు అడ్డుగా మారాయి. కొన్ని చోట్ల కాల్వల కోసం తీసిన మట్టిని తొలగించలేదు. మరి కొన్ని చోట్ల కాలువలను సైతం పూడ్చలేదు. దీంతో వ్యవసాయం చేసేందుకు మట్టికుప్పలు అడ్డురావడంతో రైతులు వ్యవసాయం చేయలేని పరిస్థితి నెలకొంది. మట్టిని తొలగించేందుకు రైతులు పడరానిపాట్లు పడుతున్నారు. కాంట్రాక్టర్లు మాత్రం పనులు పూర్తిచేసి రాత్రికి రాత్రే యంత్రాలతో వెళ్ళిపోయారు. సదరు కాంట్రాక్టర్‌ను మట్టిని తొలగించాలని రైతులు కోరుతున్నప్పటికి రేపు, మాపు అంటు కాంట్రాక్టర్ కాలం వెళ్ళదిస్తున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వ్యవసాయ పొలాల్లో వేసిన మట్టికుప్పలను కాంట్రాక్టర్ తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



పోలేపల్లి వద్ద పొలాల్లో పూడ్చని మట్టిగుంతలు

మట్టికుప్పలను తొలగించాలి



వ్యవసాయ పొలాల్లో పైప్‌లైన్ కోసం తీసిన మట్టికుప్పలను తొలగించాలి. పైప్‌లైన్ పూడ్చలేదు. వ్యవసాయానికి అడ్డుగా మారింది. కాంట్రాక్టర్‌ను ఎన్నిసార్లు అడిగిన పట్టించుకోవడంలేదు.

● రమావతు హేమ్లా, రైతు పోలేపల్లి



వ్యవసాయ పొలాల్లో ఉన్న మిషన్ భగీరథ మట్టికుప్పలు

ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

పెద్దఅడిశర్లపల్లి : ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని షీటీం ఇంచార్జ్ ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పీఏపల్లి మండలం మోడల్‌స్కూల్‌లో షీటీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బాలికలపై దురుసుగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవన్నారు. కష్టపడి చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో మక్కపల్లి సర్పంచ్ అశోక్‌రెడ్డి, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ మల్లేష్, కస్తూర్భ ప్రిన్సిపాల్ నాగలక్ష్మీ, హెడ్‌కానిస్టేబుల్ గోపి, శంకర్‌రాజు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న రాజశేఖర్‌రెడ్డి

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి : ఏబీవీపీ



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దేవరకొండ టౌన్ : విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తు ఏబీవీపీ ఆధ్వర్యంలో దేవరకొండ ఆర్డీవో కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పొట్టిపాక నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల ఆత్మ బలిధానాల సాక్షిగా తెలంగాణ సాధించుకున్నప్పటికీ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పట్టించుకోవడంలేదన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడి అరికట్టాలని, స్కాలర్‌షిప్స్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, బకాయిలు వెంటనే విడుదల చేయాలని, పీఎస్, పీఎన్‌సీ చక్రపాణిని తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కడ్తాల జగన్, అజయ్, గిరి, అంజి తదితరులు పాల్గొన్నారు.

బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలి

దేవరకొండ : బంగారు తెలంగాణ సాధనలో విద్యార్థులు భాగస్వాములు కావాలని టీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు వేములరాజు, కొర్రరాంసింగ్, పాండునాయక్‌లు అన్నారు. మంగళవారం దేవరకొండ హెచ్ఆర్డీ కళాశాలలో టీఆర్ఎస్వి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 లక్షల సభ్యత్వాల సేకరణే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. విద్యారంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నాడని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత విద్యార్థి సంఘం నాయకులపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు బొడ్డుపల్లి కృష్ణ, నరహరి, గణేష్, మధు, విజయలక్ష్మీ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు నిర్వహిస్తున్న నాయకులు

ఎకరాకు రూ.10లక్షలు చెల్లించాలి

దేవరకొండ : డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ఎకరాకు రూ.10లక్షల చొప్పున పరిహారం అందించాలని చింతపల్లి పెద్దచెరువు మాజీచైర్మన్ ఉలుపల మనోహర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పెద్దమ్మ పండగను ఘనంగా నిర్వహించాలి

దేవరకొండ టౌన్ : పెద్దమ్మ పండగను ఘనంగా నిర్వహించాలని యాదవ సంఘం నాయకులు నక్క వెంకటేష్‌యాదవ్ కోరారు. మంగళవారం పట్టణంలోని మద్దెలమ్మ దేవాలయంలో నిర్వహించిన యాదవ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు నేతాళ్ళ వెంకటేష్, బచ్చనమోని వెంకటయ్య, బత్తుల శ్రీనయ్య, నడికి అంజయ్య, సిద్దిరాములు, మహేష్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని ప్రారంభించాలి

దేవరకొండ టౌన్ : మండలంలోని తూర్పుపల్లి గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించాలని మంగళవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు యాదయ్య, శ్రీకాంత్, రమేష్, అనిల్, దేవేందర్, మల్లేష్, చంద్రశేఖర్, వెంకటయ్య పాల్గొన్నారు.

'డబుల్'లో రిజర్వేషన్లు కల్పించాలి

డిండి : డబుల్‌బెడ్‌రూం ఇళ్ళలో వికలాంగులకు 3శాతం రిజర్వేషన్లు కల్పించాలని వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు పిల్లి వెంకటయ్య మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. బ్యాంక్‌లతో ప్రమేయంలేకుండా వికలాంగులకు నేరుగా రుణాలు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కులం పేరుతో దుర్భాషలాడారని ఫిర్యాదు

దేవరకొండ టౌన్ : దేవరకొండ ఆర్డీవో కోర్టు ప్రాంగణంలో డిండి మండలం గోనబోయినపల్లి గ్రామానికి చెందిన దండు విజయశ్రీని కులం పేరుతో దూషించారని మంగళవారం దేవరకొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు అందించారు. సీఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం భూమి తగాదా విషయంలో గోనబోయినపల్లి గ్రామానికి చెందిన విజయశ్రీ ప్రత్యర్థులు మంద జానయ్య అనుచరులు కులంపేరుతో దూషించారని, చంపుతానని బెదిరించారని దరఖాస్తు అందించడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి

దేవరకొండ టౌన్ : సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పించన్ విధానం పునరుద్దరించాలని కోరుతూ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కొర్ర కృష్ణకాంత్ కోరారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో చౌకిసింగ్, నానుచౌహాన్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

nlgtownoffice@gmail.com

5 నల్లగొండ ***

నల్లగొండ ● బుధవారం 2 ఆగస్టు 2017

నల్లగొండ | కనగల్ | తిప్పర్తి | మాడ్గులపల్లి

సమాచారం

పార్లమెంటు ముట్టడిని విజయవంతం చేయాలి

మాడ్గులపల్లి : బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీలో ఈ నెల 6న తలపెట్టనున్న పార్లమెంటు ముట్టడిని విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఉరుబింది శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కుక్కడం గ్రామంలో బీసీ యువజన సంఘం కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు లింగయ్య, మల్లయ్య, సోమయ్య, వెంకన్న, నాగయ్య, రాములు, నరేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను పరిశీలించిన కమిషనర్



పనులను పరిశీలిస్తున్న కమిషనర్

రామగిరి : పట్టణంలో వివిధ కాలనీల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను మునిసిపల్ కమిషనర్ రాజేందర్ కుమార్ మంగళవారం తెల్లవారుజామున ఆకస్మికంగా పర్యటించి ఆయా పనులను పరిశీలించారు. కొన్ని చోట్ల మురుగుకాలువలు అస్తవ్యస్తంగా ఉండటంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుంచి పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ గడ్డం శ్రీను, పర్యావరణ ఇంజనీర్ కొమ్ము ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి తరానికి కృష్ణమూర్తి ఆదర్శం

నల్లగొండ రూరల్: ఫ్యూడల్, నిజాం దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించిన కె.కృష్ణమూర్తి మార్గం నేటి తరానికి ఆదర్శనీయమని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో కె.కృష్ణమూర్తి 11వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం, అరాచకత్వాన్ని జమీందారి పైశాచికత్వాన్నికి ఎదురొడ్డి పోరాటం చేసిన మహనీయులన్నారు. ఈ కార్యక్రమంలో నారి ఐలయ్య, చినపాక లక్ష్మీనారాయణ, ఊట్కూరి నారాయణరెడ్డి, ఎండి.సలీమ్, జిల్లా అంజయ్య, బొల్లు వసంతకుమార్, దండెంపల్లి సత్తయ్య, బొల్లు వసంతకుమార్, దండెంపల్లి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకంటి అంజయ్య వర్ధంతి

నల్లగొండ రూరల్ : సీఐటీయూ సీనియర్ నాయకుడు నకిరేకంటి అంజయ్య 2వ వర్ధంతిని మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చినపాక లక్ష్మీనారాయణ, సలీమ్, సత్తయ్య, యాదయ్య, ఎన్ లింగయ్య, అశోక్‌రెడ్డి, శ్రీకాంత్, శంకరయ్య, నర్సింహ, రాంబాబు, నర్సింహ, భిక్షం పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి

నల్లగొండ రూరల్ : మౌళిక వసతులు కల్పించని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో డీఆర్వో భీమ్యానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యాయుడు ఇందూరి సాగర్, జిల్లా అధ్యక్షుడు బీవీ చారి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు.

వెయ్యి ఎకరాల భూ పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

● ఎంపీ గుత్తా సుఖేందర్ రెడ్డి

మాడ్గులపల్లి : ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు దళితులకు వెయ్యి ఎకరాల భూ పంపిణీ ఏర్పాటు చేశామని, రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని నల్లగొండ పార్లమెంటు సభ్యుడు గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తహసీల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో... ఏర్పాటు కార్యక్రమంలో నిర్వహించిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్‌ల పంపిణీ కార్యక్రమాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్ రావుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణగా మార్చే దిశగా కృషి చేస్తున్నారని అన్నారు. ఆడపిల్ల తల్లిదండ్రులకు భారం కాకూడదని, లక్ష్మీ దేవతగా భావించాలనే సదుద్దేశ్యంతో సీఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద రూ.75 వేలు అందిస్తున్నారన్నారు. మండల పరిధిలోని పాములపహాడ్, కల్వలపాలెం, ఆగామోత్కూర్, తోపుచర్ల, కుక్కడం గ్రామాలకు చెందిన 16 మంది ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి చెక్‌లను అందజేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆరు మండలాలను ఏర్పాటు చేశారని, నూతనంగా ఏర్పాటు చేసిన మాడ్గులపల్లి మండలంలో ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో దళితులకు భూ పంపిణీ చేసేందుకు 40ఎకరాలకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా ఎమ్మెల్యే భాస్కర్ రావు మాట్లాడుతూ బంగారు తెలంగాణ లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని, మండలంలోని ప్రధానమైన సమస్య పెండింగ్‌లో ఉన్న వరద కాలువ పనులను ఎంపీ గుత్తా సహకారంతో, మంత్రి హరీష్‌రావుతో మాట్లాడి రెండు మూడు రోజుల్లో 600 మీటర్ల కాలువ పనులను త్వరగా పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాశం రాంరెడ్డి, వేములపల్లి జడ్పీటీసీ ఇరుగుదిండ్ల పద్మ, వైస్ ఎంపీపీ రావు ఎల్లారెడ్డి, ఎంపీటీసీలు పుట్టా పద్మ, దామిడి శ్రీరాంరెడ్డి, బీరవోలు అరుణమ్మ, కందిమళ్ల రేణుక, సర్పంచ్‌లు కందిమళ్ళ విష్ణువర్ధన్‌రెడ్డి, అలివేలు రామచంద్రారెడ్డి, చింతకాయల పద్మ వీరమల్లు, కూరెళ్ల నాగమణి, నాయకులు బాబయ్య, మోహిసిన్ అలీ, నరేందర్ రెడ్డి, ఏడుకొండలు, రాంబాబు, లక్ష్మయ్య, చొక్కారావు పాల్గొన్నారు.



కళ్యాణలక్ష్మి చెక్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీ గుత్తా

క్రీడాకారులు పతకాలు సాధించి జిల్లాకు పేరు తేవాలి

● కలెక్టర్ గౌరవ్ ఉప్పల్



పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్

నల్లగొండ స్పోర్ట్స్ : జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే చెస్ పోటీల్లో పతకాలు సాధించి జిల్లాకు పేరు తేవాలని జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. మంగళవారం కింగ్స్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో జరిగిన చెస్ చాంపియన్‌షిప్ పోటీల్లో పతకం సాధించిన మేడం పవన్‌తేజ, అలేఖ్యా, అకాడమీ నిర్వాహకులు జిల్లా కలెక్టర్‌ను కలిసిన సందర్భంగా పవన్‌తేజను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడారు. పవన్‌తేజ పోర్టుబెల్ అండమాన్‌నికోబార్ ఇటీవల జరిగిన జాతీయ స్థాయి యూత్ అండర్ 25చెస్ చాంపియన్‌షిప్‌లో 34వ స్థానాన్ని కైవసం చేసుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో చెస్ అకాడమి డైరెక్టర్ విశ్వప్రసాద్, పున్న మట్టయ్య, వాగేశ్వరి పాల్గొన్నారు.

ప్రతిపక్షాల కుట్రను తిప్పి కొట్టాలి

టీఆర్‌వీకేఎస్ కంపెనీ సెక్రటరీ పి.కరెంటు రావు

నల్లగొండ టౌన్ : విద్యుత్ శాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల విలీనాన్ని అడ్డుకునేందుకు ప్రతి పక్షాలు చేస్తున్న కుట్రను కార్మికులంతా సమిష్టిగా ఉండి తిప్పి కొట్టాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం టీఆర్‌వీకేఎస్ కంపెనీ సెక్రటరీ పి.కరెంటు రావు పిలుపునిచ్చారు. విలీనాన్ని అడ్డుకునేందుకు కొందరు కోర్టుల్లో వ్యాజ్యం దాఖలు చేయటాన్ని ప్రతిపక్షాల కుట్రగా భావిస్తూ టీఆర్‌వీకేఎస్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు సర్కిల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నేతృత్వంలోనే టీఆర్‌వీకేఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 20,907 మంది విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల విలీనానికి మార్గం సుగమం చేసుకుని విలీన ప్రక్రియను పూర్తి చేసుకోవటం జరిగిందన్నారు. దీన్ని జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు కోర్టుల్లో కేసు దాఖలు చేయటం సరి కాదన్నారు. అయితే కార్మికుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ప్రతిపక్షాలు కేసును విత్‌డ్రా చేసుకోవాలన్నారు. లేని పక్షంలో ప్రతిపక్షాల నాయకుల ఇళ్లను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌వీకేఎస్ అధ్యక్షుడు కె.విష్ణువర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్‌వి రావు, డివిజన్ అధ్యక్షుడు జంధ్యాల వెంకన్న, సెక్రెటరీ జి.రాములు, మహిళా నాయకులు రమ్యకిరణ్, నాగలక్ష్మి, శైలజ, ఉమ, కార్మికులు అరవింద్, గిరి, ఊశయ్య, పెద్దులు, రవి, వెంకట్, నరసింహారెడ్డి, వేణు, శేఖర్, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.



సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం

అక్రమ పట్టాలను రద్దు చేయాలి

తిప్పర్తి : మండలంలోని రాజుపేట రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 6, 299, 333లలో జరిగిన అక్రమ పట్టాలను రద్దు చేయాలని ఆర్డీవో వెంకటాచారికి తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం కొంతమంది రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు తెలిపిన వివరాల ప్రకారం సర్వే నంబర్ 6లో 5 ఎకరాల భూమిలో వంద సంవత్సరాలుగా మేమే ఉంటున్నామని, అయినప్పటికీ మాకు సంబంధం లేకుండా మా గ్రామానికి చెందిన బైరోజు పిచ్చమ్మ, ఇరగదిండ్ల నాగమ్మలు అక్రమంగా పట్టా చేసుకుని బ్యాంకు రుణాలు కూడా పొందారని, వాటిని రద్దు చేసి తమకు పట్టా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భోగోజు బ్రహ్మచారి, భోగోజు వెంకటాచారి, భోగోజు కోటయ్య, భోగోజు సత్యం, చెన్నోజు మణెమ్మ పాల్గొన్నారు.



ఆర్డీవోకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

25వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోస్టర్ ఆవిష్కరణ

నల్లగొండ రూరల్: విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు విజ్ఞాన శాస్త్రం దోహదపడుతుందని జిల్లా విద్యా శాఖాధికారి వై.చంద్రమోహన్ అన్నారు. మంగళవారం పట్టణంలో సాంకేతిక మండలి సహకారంతో నిర్వహిస్తున్న 25వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 3వ తేదిన దేవరకొండలోని ఎస్‌టీ ఆల్ఫ్‌న్సెస్ ఉన్నత పాఠశాలలో ఉదయం 10గంటలకు మిర్యాలగూడెంలో సెయింట్ మేరి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం 2గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతి, ఎన్‌సీఎస్‌సీ జిల్లా అకడమిక్ కోఆర్డినేటర్ బుర్రి గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

సీఐటీయు జిల్లా కార్యదర్శి సత్తయ్య

కనగల్: హమాలీల సంక్షేమానికి ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. మంగళవారం కనగల్‌లోని వేముల నాగయ్య స్మారక భవనంలో హమాలీల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు నకిరేకంటి అంజయ్య రెండో వర్ధంతిని నిర్వహించారు. అనంతరం సత్తయ్య మాట్లాడుతూ అంజయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయు మండల అధ్యక్ష, కార్యదర్శులు నెటుగుందరాశి లింగయ్యయ్య, కానుగు లింగస్వామి, గ్రామ హమాలీల సంఘం అధ్యక్షుడు కందికట్ల సైదులు, పినపురెడ్డి శేఖర్ రెడ్డి, బచ్చగోని వెంకన్న, పాలకూరి క్రిష్ణయ్య, పాశం మల్లిఖార్జున్, ఏటెల్లి కృష్ణయ్య, నీలకంఠం గోపాల్, మునగాల చిన ఈదయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని మూసివేయడం బాధాకరం

వేములపల్లి: నిరుద్యోగ యువతకు అండగా ఉండాల్సిన గ్రంథాలయాన్ని మూసివేయడం బాధాకరమని ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు బొంగర్ల వినోద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రంథాలయం ఎదుట ఆయన నిరసన వ్యక్తం చసి మాట్లాడారు. ఉద్యోగ ప్రకటనలు వెలువడిన సమయంలో గ్రంథాలయం పది రోజులుగా మూసివేయడంతో నిరుద్యోగ యువత ఆందోళన చెందుతుందన్నారు. నిరుద్యోగులకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచి వారి భవిష్యత్‌కు బాటలు వేయాల్సిన గ్రంథాలయంలో అపరిశుభ్ర వాతావరణంలో తెరుచుకోక పోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి గ్రంథాలయాన్ని తెరిపించాలని కోరారు. కార్యక్రమంలో మొండికత్తి వీరస్వామి, పగడాల పవన్, శివసాయి, మనోజ్, నవీన్, సైదులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



మత్తుపదార్థాల వినియోగంపై పక్కా నిఘా

సాయిఈశ్వర్‌గౌడ్, టూటౌన్ సీఐ

ఆంధ్రజ్యోతి : మత్తుపదార్థాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు...?

సీఐ : మత్తుపదార్థాల వినియోగంపై పోలీస్ నిఘా కొనసాగుతోంది. ఎవరైనా ఉపయోగిస్తున్నట్లుగా తెలిస్తే సమాచారం అందించాలని కోరుతున్నాం. మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై స్కూళ్లు, కళాశాలల విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తాం.

ఆంధ్రజ్యోతి : తల్లిదండ్రులకు మీరిచ్చే సూచనలు ఏమిటీ..?

సీఐ : తల్లిదండ్రులు ప్రధానంగా తమ పిల్లల ప్రవర్తనపై దృష్టిసారించాలి. పాకెట్ మనీ విరివిగా ఇవ్వకుండా జాగ్రత్తపడాలి. పాకెట్‌మనీ విరివిగా ఇవ్వడం వల్ల పిల్లలు చెడు అలవాట్లకు దగ్గరయ్యే ప్రమాదముంది.

ఆంధ్రజ్యోతి : గుట్కా, గంజాయి విక్రయాలను నియంత్రించలేక పోతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి..?

సీఐ : పట్టణ, పరిసర ప్రాంతాల్లో గుట్కా విక్రయాలను నియంత్రించేందుకు ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నాం. గంజాయి సరఫరాను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

● మిర్యాలగూడ అర్బన్

కూరగాయల ధరలు

కిలోకు : టమాట రూ.70, వంకాయ 30, పచ్చిమిర్చి 90, బెండ 30, దొండ 20, దోసకాయ20, బీర 40, చిక్కుడు40, గోకర 30,ఆలుగడ్డ20, చామగడ్డ 40, ఉల్లిగడ్డ20, కీర40, క్యారెట్80, బీట్‌రూట్ 60.

మాంసం ధరలు (కిలోకు)

మటన్ కేజీ ధర - రూ.460
చికెన్ కేజీ ధర - రూ.146

గ్యాస్ సమాచారం

ఇండేన్: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9848824365

హెచ్‌పీ: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9666023456

సినిమాలు

రాఘవ	పటేల్‌సర్
శ్రీనివాస	ఫిదా
వెంకటేశ్వర	గౌతమ్‌నందా

● మిర్యాలగూడ టౌన్

అశోక్‌నగర్‌లో పడకేసిన పారిశుధ్యం

● అపరిశుభ్ర వాతావరణంతో ఇక్కట్లు
● దుర్గంధం వెదజల్లుతున్న డ్రైనేజీలు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని అశోక్‌నగర్‌లో పారిశుధ్యం పడకేసింది. 24, 25 వార్డులతో కలిసి ఉన్న ఈ కాలనీ మున్సిపల్ కార్యాలయానికి అత్యంత సమీపంలో ఉన్నప్పటికీ పారిశుధ్య సమస్యను పట్టించుకోవడం లేదు. కాలనీలో అస్తవ్యస్తంగా తయారైన పారిశుధ్యంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారు. చెత్తసేకరణ క్రమంగా జరగక ప్రధానకూడళ్లలో చెత్తకుప్పలు పేరుకపోతున్నాయని స్థానికులు అంటున్నారు. ప్రధాన వీధిలో శిథిలావస్థకు చేరిన మురుగు కాల్వల పునరుద్ధరణ చర్యలు మరుగునపడ్డాయి. దీంతో డ్రైనేజీలు పూడిపోయి మురుగునీరు బయటకు వెళ్లని పరిస్థితి నెలకొంది. రోజుల తరబడి నిలుస్తున్న మురుగునీరు దుర్గంధాన్ని వెదజల్లడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పలు వీధుల్లో నిలుస్తున్న నిలుస్తున్న వృర్థజలాలతో మురుగుటిగంటలు ఏర్పడి దోమలకు ఆశ్రయమిస్తున్నాయి. దీంతో కాలనీలో దోమలవ్యాప్తి అధికమవుతోంది. వర్షాకాలం ఆరంభసమంలోనే దోమల బెడద ఇలా ఉంటే రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా తయారవుతోందనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల ప్రభావంతోపాటు పందుల సంచారం అధికమైందని స్థానికులు వాపోతున్నారు. పందుల సంచారంతో డెంగ్యూ జ్వరాలను వ్యాప్తిచేసే దోమల ప్రభావం పెరిగే అవకాశాలున్నాయని ప్రజలంటున్నారు. మునిసిపల్ అధికారులు స్పందించి అపరిశుభ్ర వాతావరణ పరిస్థితులను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



కాలనీలో మురుగుకాల్వ దుస్థితి

కంపుకొడుతున్న మురుగుకాల్వలు



కాలనీలో మురుగు కాల్వల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. చెత్త సేకరణ సవ్యంగా జరగడం లేదు. దీంతో దోమలు బెడద, పందుల సంచారం ఎక్కువైంది. అధికారులు చర్యలు తీసుకొని పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలి.

-రాజేష్, స్థానికుడు

అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం :ఎంపీ గుత్తా

వేములపల్లి: అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయంగా సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి 26మందికి, కల్యాణలక్ష్మి, ఒకరికి షాదీముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పుట్టినప్పటి నుంచి వివాహం జరిగే వరకు తల్లిదండ్రులు భారంగా భావించకుండా ఉండేందుకు పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టామన్నారు. విద్య, ఉద్యోగాలకు అనేక నిధులు కేటాయించిన ఘతన రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇప్పటికే కార్పొరేట్ సంస్థలకు దీటుగా అనేక గురుకుల పాఠశాలలను నెలకొల్పడమేకాకుండా అనేక మంది కాంట్రాక్టు ఉద్యోగులను శ్వాశత ఉద్యోగులుగా నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో బి. కిషన్‌రావు, తహసీల్దార్లు దేశ్యానాయక్, లాల్‌బహదూర్‌శాస్త్రి, జడ్పీటీసీ ఇరుగుదిండ్ల పద్మాగోవింద్, వైస్ ఎంపీపీ రావు యల్లారెడ్డి, సర్పంచ్ జడ రాములుయాదవ్, ఎంపీటీసీ పాశం రాంరెడ్డి, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, చిర్ర మల్లయ్యయాదవ్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

ఆంధ్రాబ్యాంకు ఎదుట గోల్డ్‌లోన్ ఖాతాదారుల ఆందోళన

● సమాచారం ఇవ్వకుండానే వేలం వేశారని ఆరోపణ

దామరచర్ల : తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే తాకట్టుపెట్టిన బంగారాన్ని వేలం వేశారని ఆరోపిస్తూ మంగళవారం మండలకేంద్రంలోని ఆంధ్రాబ్యాంకు ఎదుట పలువురు ఖతాదారులు ఆందోళన చేపట్టారు. ఆంధ్రాబ్యాంకులో 16 మంది ఖాతాదారులు 405 గ్రాముల బంగారాన్ని తాకట్టుపెట్టి సుమారు రూ. 11 లక్షల రుణం తీసుకొన్నారు. గత నెల 29న తీసుకొన్న డబ్బులు చెల్లించలేదంటూ బ్యాంకు అధికారులు బంగారాన్ని వేలం వేశారు. ఈ విషయం తెలుసుకున్న ఖాతాదారులు బ్యాంకుగేటు మూసివేసి నిరసన వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకొన్న ఉన్నతాధికారులు విచారణ నిమిత్తం మిర్యాలగూడ బ్రాంచి మేనేజర్ శ్రీనివాసన్‌ను పంపించారు. సంబంధిత ఖాతాదారుల నుంచి ఆయన వివరాలు సేకరించారు. పూర్తిస్థాయిలో విచారించి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తానని తెలిపారు. అక్కడికి చేరుకొన్న పోలీసులు ఖాతాదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు ఖాతాదారుడు రమావత్ రవీందర్ మాట్లాడుతూ 13 తులాల బంగారాన్ని తాకట్టుపెట్టి రూ. 1. 20 లక్షల అప్పు తీసుకొన్నాని ఇటీవల రెన్యూవల్ కొరకు బ్యాంకు మేనేజర్‌కు డబ్బు కట్టినప్పటికీ రసీదు ఇవ్వకుండా, ఎలాంటి సమాచారం తెలపకుండా వేలం వేశారని ఆరోపించాడు. ఖాతాదారులు రమావత్ బాలు, కేవ్లా మాట్లాడుతూ బంగారాన్ని విడిపించేందుకు డబ్బులు లేకపోవటంతో వేలానికి ముందే రెన్యూవల్ చేసినప్పటికీ వేలం వేశారని ఆరోపించారు. దీనిపై బ్యాంకు మేనేజర్ కామేష్‌బాబు వివరణ ఇస్తూ గడువు ముగియటంతో సంబంధిత వ్యక్తులకు సమాచారం తెలిపి తాకట్టు బంగారాన్ని నిబంధనల మేరకే వేలం వేశామని వేశామన్నారు. ఆందోళనలో బాలు, రవీందర్, వెంకటేశ్వర్లు, ఛీర్యా, సైదా, కవిత, మీరా పాల్గొన్నారు.



ఆంధ్రాబ్యాంక్ ఎదుట ఆందోళన చేస్తున్న ఖాతాదారులు

ఆశాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

వేములపల్లి: ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర సమితీ కార్మిక విభాగం నియోజకవర్గ ఇన్‌చార్జి దుండిగాల అంజయ్య అన్నారు. మంగళవారం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఆశా వర్కర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆశా వర్కర్ల జీవితాల్లో వెలుగు నింపేందుకు త్వరలోనే వారి ఖాతాలో ప్రకటించిన రూ.6వేల వేతనాన్ని జమచేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆశాలకు ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యాలను కలిపించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించేందుకు చర్యలు చేపట్టే విధంగా కేసీఆర్ కోరాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఏర్పాటు చేయగా మండల అధ్యక్షురాలిగా బొంగర్ల సుజాత. ఉపాధ్యక్షురాలిగా చెవుల దేవకమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి పుట్టల విఘ్నేశ్వరి, టీఆర్‌ఎస్‌కేవీ భవన నిర్మాణ అధ్యక్షుడు కందుల అందోని, పెదమాం ఝాన్సీ, నాగమణి, లక్ష్మీ, రాధిక, రజిత తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

దామరచర్ల : వర్షాకాలంలో గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో ఎంపీడీవో ఉమాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు మూడావత్ రవినాయక్, మండల కార్యదర్శి ధనావత్ ప్రకాశ్‌నాయక్ మాట్లాడుతూ గ్రామాల్లో మురుగునీటి నిలువలు లేకుండా చర్యలు తీసుకొని దోమలవ్యాప్తిని అరికట్టాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు జిల్లా నాయకులు సపావట్ పాపానాయక్, ఎర్రానాయక్, లింగారెడ్డి, శివ, జాను, రాందాస్ పాల్గొన్నారు.

సంక్షేమపథకాలు అందించాలి: సీఐటీయూ

దామరచర్ల : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను సక్రమంగా అందించాలని భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి ఎండీ సలీం అన్నారు. ఇసుక అక్రమాలను నియంత్రించి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి దొరికేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు. సమావేశంలో మండల కార్యదర్శి భైరం దయానంద్, నాయకులు పాపానాయక్, పల్లపు సైదులు, బాబ, సుదర్శన్, బారెడ్డి రవీందర్‌రెడ్డి, గోపి, అంజయ్య, దుర్గయ్య పాల్గొన్నారు.

అదనపు బస్సు సర్వీసుల కోసం విద్యార్థుల ఆందోళన

- బస్టాండ్‌లో బైఠాయించిన విద్యార్థులు
- ఎక్కడికక్కడే నిలిచిపోయిన బస్సులు
- విద్యార్థులను అరెస్ట్ చేసిన పోలీసులు



పోలీసులతో వాగ్వాదం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

నల్లగొండ అర్బన్ : నల్లగొండ నుంచి చండూరు రోడ్‌లో బస్సు సర్వీసులు పెంచాలని పలు మార్లు ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకొచ్చినప్పటికీ ఫలితం లేక పోవటంతో ఆగ్రహం చెందిన విద్యార్థులు మంగళవారం ఆర్టీసీ నల్లగొండ డిపోను పెద్దఎత్తున ముట్టడించారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో సుమారు 500మందికి పైగా విద్యార్థులు బస్టాండ్‌లో బైఠాయించి నిరసన చేశారు. బస్టాండ్‌లో నుంచి బస్సులు బయటకు వెళ్ళకుండా, లోపలకు రాకుండా అడ్డుకున్నారు. సుమారు 2గంటల పాటు ఆందోళనకు చేయటంతో బస్సులు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ నల్లగొండ డిపో పరిధిలోని చండూరు రూట్‌లో బస్ సర్వీసులు తక్కువగా ఉన్నాయని, ఉదయం పూట పాఠశాలలకు, కళాశాలలకు విద్యార్థులు వచ్చే సమయానికి ఒకటే బస్సు ఉండడంతో బస్సు నిండిపోయి చాలా బస్టాపుల వద్ద బస్ ఆపకుండానే వస్తుండడంతో కళాశాలలకు సరైన సమయానికి రాలేక పోతున్నామని, మరికొన్ని సార్లు సెలవు పెట్టాల్సి వస్తుందని వాపోతున్నారు. చండూరు రూట్ నుంచి జిల్లా కేంద్రానికి వచ్చే విద్యార్థులు అధికంగా ఉన్నారని అందుకనుగుణంగా ఆర్టీసీ అధికారులు బస్సులు నడపటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు అదనపు బస్సులు నడిపే వరకు ఆందోళన విరమించబోమని విద్యార్థులు బస్టాండ్‌లో బైఠాయించటంతో డిపో మేనేజర్ సురేష్‌కుమార్ వచ్చి మాట్లాడారు. అయినా విద్యార్థులు ఆందోళన విరమించక పోవటంతో సీఐ ఆదిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కలగజేసుకుని ఆందోళన చేస్తున్న పలువురు విద్యార్థులను అరెస్టు చేసి ఆందోళన విరమించారు.



బస్టాండ్‌లో ధర్నా చేస్తున్న విద్యార్థులు

గతంలో కంటే ఎక్కువ సర్వీసులు నడుపుతున్నాం..

చండూరు రూట్‌లో గతంలో కంటే ఎక్కువ సర్వీసులు నడుపుతున్నామని డిపో మేనేజర్ సురేష్‌కుమార్ తెలిపారు. ఉదయం 7గంటల నుంచి ప్రతి గంటకు ఒక బస్సు చొప్పున ఉదయం 4 ట్రిప్పులు, సాయంత్రం 4 ట్రిప్పులు నడుపుతున్నామన్నారు. కాకపోతే విద్యార్థులంతా ఒకే సమయానికి బయలుదేరటంతో బస్సులు సరి పోవటం లేదన్నారు. చండూరు రూట్‌లో మహిళల కోసం విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా మహిళా స్పెషల్ బస్సును నడపనున్నట్లు తెలిపారు.

బస్సులు లేక...

కనగల్: నిత్యం వందలాది మంది కళాశాల విద్యార్థులు కనగల్ నుంచి నల్లగొండకు చదువు కోసం వస్తుంటారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆర్టీసీ బస్సు సర్వీసులను నడపక పోవటంతో వారు బస్టాండ్‌కు ఒకటి రెండు బస్సులు వస్తే కళశాల సమయం దాటుతుందని అందరు ఒకేసారి ఎక్కేందుకు ఎగబడుతున్నారు. ప్రమాదమని తెలిసిన బస్సు డోర్లలో, టాప్‌పైకి ఎక్కే నిచ్చెనపై వేలాడుతూ వెళ్తున్నారు. విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని అవసరమైనన్ని బస్సులను అదనపు బస్సులను నడపాలని జైగౌడ విద్యార్థి సంఘం నాయకుడు పంతంగి పవన్ డిమాండ్ చేశారు.



ఫుట్‌బోర్డుపై ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న విద్యార్థులు


మినీ లోకం



మంచి మాట

విద్య మన నీడ లాంటిది. దాన్ని మననుంచి ఎవరూ వేరు చేయలేరు.

\- షేక్‌స్పియర్



కార్మికులెవరూ అధైర్యపడవద్దు

- 1104 రీజనల్ సెక్రటరీ ఎన్.వెంకటయ్య



సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

నల్లగొండ టౌన్ : కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల విలీన ప్రక్రియపై కొందరు కోర్టును ఆశ్రయించటంపై ఎవరూ కూడా అధైర్యపడాల్సిన అవసరం లేదని, తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 రీజనల్ సెక్రటరీ ఎన్.వెంకటయ్య అన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల క్రమబద్ధీకరణను కోర్టు ద్వారా అడ్డుకుంటున్న కుట్రలను నిరసిస్తూ 1104యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు న్యాయం జరిగేంత వరకు 1104 యూనియన్ పోరాటం కొనసాగిస్తుందన్నారు. గతంలో కూడా జేఎల్ఎంల రెగ్యులరైజేషన్ విషయంలో కూడా కొందరు కోర్టునాశ్రయిస్తే అప్పట్లో 1104 యూనియన్ అండగా నిలిచిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో యూనియన్ కార్మికుల పక్షపాతిగా వ్యవహరించటమే కాకుండా వారికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అదనపు కార్యదర్శి ఎం.థామస్, డివిజనల్ కార్యదర్శి శ్రీనివాస్, అదనపు కార్యదర్శి పీవీ నాయక్, రాంబాబు, రమావత్ రవినాయక్, మాధురి యాదయ్య, సోమప్ప, ఉపేందర్, కోటి రాంమూర్తి పాల్గొన్నారు.

గొర్రెలను టెండర్ల ద్వారా కొనుగోలు చేయాలి

నల్లగొండ : గొర్రెలను టెండర్ల ద్వారా కొనుగోలు చేయాలని గతంలోనే తాము ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశామని, ఇప్పటి నుంచైనా ఆ విధానం ద్వారా గొర్రెలను కొనుగోలు చేయాలని తెలంగాణ వెటరినరీ అసిస్టెంట్ సర్జన్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కేశవ్ అజ్మీరా, జనరల్ సెక్రటరీ ఎ.శ్రీకాంత్ రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. అన్ని చెక్ పోస్టుల సరిహద్దుల్లో నిఘా కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని, ఈ విషయం గురించి కలెక్టర్‌కు తెలిపామన్నారు. రీసైక్లింగ్ అనేది పశు వైద్యాధికారుల చేతుల్లో లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే గొర్రెలను కొనుగోలు చేయాలంటూ గొర్రెల దళారులు పశు వైద్యాధికారులను బెదిరింపులకు గురి చేస్తున్నారని గుర్తు చేశారు. రీసైక్లింగ్‌కు అవకాశం లేదని, గొర్రెలకు చెవిపోగు నంబర్‌తో గుర్తింపు వేసి వాటిని లబ్ధిదారుల చెంతనే ఉంచటం జరిగిందన్నారు.

మజిల్స్ రూబెల్లా టీకా కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలి

- 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ టీకా వేయించాలి
- ఆగస్టు 17 నుంచి ప్రారంభం
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ భానుప్రసాద్ నాయక్

నల్లగొండ అర్బన్ : పిల్లల బంగారు భవిష్యత్ కోసం కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మజిల్స్ రూబెల్లా (ఎంఆర్) కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టి విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ భానుప్రసాద్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఎంఆర్ ప్రోగ్రామ్‌పై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిల్లల్లో వచ్చే ప్రాణాంతకమైన మీజిల్స్ రూబెల్లా వ్యాధుల నుంచి రక్షించేందుకు యునిసెఫ్ సాయంతో ఎంఆర్ టీకాను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ టీకా ఒకసారి వేస్తే జీవితంలో ఈ వ్యాధి బారిన పడకుండా ఉంటారన్నారు. ఆగస్ట్ 17 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఎంఆర్ టీకా కార్యక్రమం ప్రారంభమవుతుంది. సెప్టెంబర్ 23 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. గతంలో ఎలాంటి టీకాలు, వ్యాక్సిన్లు వేసుకున్నా సరే ఈ టీకా వేయించుకోవచ్చన్నారు. ఎంఆర్ టీకా కార్యక్రమంపై గత 40 రోజులుగా గ్రామ స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, మండల స్థాయిలో, డివిజన్ స్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించినట్లు తెలిపారు. డీఐవో, ఎంఆర్ క్యాంపెయిన్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో 3.93 వేల మందికి టీకాలు వేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో యునిసెఫ్ ప్రతినిధి సంజీవ్ పాండే, జిల్లా మాస్ మీడియా అధికారి బి.వెంకన్న, హెచ్ ఈవో రఫీ పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో

ఈ నెల 4నుంచి బీజేవైఎం ఆధ్వర్యంలో క్రీడలు

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల నరసింహారెడ్డి

నల్లగొండ టౌన్ : పండిట్ దీన్‌దయాళ్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీ నుంచి ఖేల్ భారత్ పేరుతో క్రీడలను నిర్వహించనున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల నరసింహారెడ్డి తెలిపారు. దీనదయాళ్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహించటం జరిగిందన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 4వ తేదీ నుంచి ఎన్‌జీ కళాశాల మైదానంలో కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని కబడ్డీ క్రీడాకారులందరూ వీలైనంత త్వరగా నమోదు చేసుకోవాలని సూచించారు. క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులుతోపాటు ఉత్తమ ప్రతిభ కనబర్చిని క్రీడాకారులకు పారితోషికాలు కూడా అందిస్తామన్నారు. జిల్లాలోని కబడ్డీ క్రీడాకారులందరూ ఈ క్రీడల్లో పాల్గొన్న ఖేల్ భారత్‌ను విజయవంతం చేయాలని కోరారు.



ఖేల్‌భారత్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతరం ఖేల్‌భారత్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కనగల్ మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతేపాక సాంబయ్య, పోతెపాక లింగస్వామి, సోమ నరసింహ, నవకిశోర్ రెడ్డి, రూపని లింగయ్య, గుండగోని సాయి, మారోజు శ్రీరాం రెడ్డి, పేర్ల ఫణి తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ

నల్లగొండ రూరల్ : ఉచిత కుట్టు మిషన్ శిక్షణ 3వ బ్యాచ్‌ను ఈ నెల 5న ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో ప్రారంభిస్తున్నట్లు కోర్సు నిర్వహకులు పి. యాదగిరి మంగళవారం తెలిపారుజ టైలరింగ్ కోర్సు నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న మహిళలు, విద్యార్థినిలు, గృహిణులు, నిరుద్యోగ యువతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా సేవాకార్యక్రమాల్లో భాగంగా ఉచిత స్పోకేన్ ఇంగ్లీష్ కోర్సు క్లాసులు ప్రారంభమయ్యాయని, ఆసక్తిగల వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వివరాల కోసం సెల్: 9704951818, 9032796669 నెంబర్లను సంప్రదించాలన్నారు.

నల్లగొండ కల్చరల్: కాళోజి, ఆచార్య జయశంకర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జిల్లాలోని పాఠశాలల్లో 8,9,10వ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీలు ఈ నెల 6న నిర్వహిస్తున్నట్లు జాగృతి జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవేందర్ ఓ ప్రటనలో తెలిపారు. వృత్తులు, సంస్కృతి అనే అంశాలపై పోటి నిర్వహింస్తామని పోటిలో పాల్గొనే వారు 8328193096 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

కవి సమ్మేళనానికి ఆహ్వానం

కోదాడ, గరిడేపల్లి: జిల్లా కేంద్రంలో ఈనెల 6న తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వ హించే కవి సమ్మేళనానికి కవులు, కళా కారులను ఆహ్వానిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు ఉపేందర్ రావు, ని యోజకవర్గ కన్వీనర్ ఆర్.శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం తెలిపారు.

ఓటర్ల జాబితా నవీకరణ

- పైలట్ ప్రాజెక్టుగా నల్లగొండ అసెంబ్లీ
- మూడు కిలోమీటర్ల పరిధిలో పోలింగ్ బూత్
- కుటుంబం ఓట్లన్నీ ఒకే చోట
- అక్షరదోషాలు, ఫొటోల మార్పు, కొత్త ఓటర్ల నమోదు ఇక ఇంటి వద్దే

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

ఎన్నికల సంస్కరణల్లో భాగంగా ఓటర్ల జాబితాను మరింత సులువుగా, కొత్తగా ఉండేలా కేంద్ర ఎన్నికల కమిషన్ నూతన విధానాన్ని తీసుకొస్తోంది. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 36 నియోజకవర్గాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకోగా, ఉమ్మడి జిల్లాల్లో నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఎంచుకుంది. ఓ చోట ఎదురెదురుగా పోలింగ్ బూత్‌లు ఉంటే, మరోచోట కిలోమీటర్ల కొద్దీ నడవాల్సిన పరిస్థితి. భర్త ఓటు ఓ బూత్ పరిధిలో ఉంటే భార్యా పిల్లల ఓట్లు ఎక్కడెక్కడో ఉంటాయి. ఓటరు కార్డుపై ఉన్న ఫొటో తనదో? మరెవరిదో? అన్న అనుమానం. అక్షర దోషాలు సరేసరి. దీంతో పలు చోట్ల ఇబ్బందులు ఎదురవుతుండగా, వాటన్నింటికీ పైలట్ ప్రాజెక్టులో బ్రేక్ వేయనున్నారు. ఇదంతా ఓ ఎత్తయితే కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలంటే ఇకపై 6-ఏ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. ఇంట్లోనే ఓటు నమోదు, దేశంలో ఏ ప్రాంతంలో ఓటు ఉన్నా, ఎక్కడికీ వెళ్లకుండా ఇతర నియోజకవర్గానికి మార్చుకునే అవకాశం ఈ ప్రాజెక్టులో ఉంది.

నల్లగొండలో ఇంటింటి సర్వే

ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలన్న యోచనతో కేంద్ర ఎన్నికల సంఘం ఐఆర్ఇఆర్(ఇంటెన్సివ్ రివిజన్ ఆఫ్ ఎలక్ట్రోల్ రోల్స్) పేరిట నూతన కార్యాక్రమాన్ని చేపట్టింది. రాష్ట్రంలో మున్సిపల్ నియోజకవర్గాలను లక్ష్యంగా చేసుకొని 36 నియోజకవర్గాలను ఎంపిక చేసింది. అందులో ఉమ్మడి జిల్లా నుంచి నల్లగొండ అసెంబ్లీని ఖరారు చేశారు. నియోజకవర్గంలో 258 పోలింగ్ బూత్‌లు ఉండగా, బూత్ లెవల్ అధికారిని నియమించి వారికి ఒక సహాయకుడిని ఇచ్చారు. ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా రూపొందించిన సాఫ్ట్‌వేర్ లోడ్ చేసిన ట్యాబ్‌లతో సిబ్బంది ఇంటింటి సర్వే ప్రారంభించారు. మూడు కిలోమీటర్ల పరిధిలోనే పోలింగ్ బూత్ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటుండటంతో కొన్ని బూత్‌లు తొలగించగా, మరికొన్ని కొత్తగా ఏర్పాటు చేయాల్సి వచ్చింది. గతంలో 258 బూత్‌లు ఉండగా, అందులో 14 ప్రాంతాల్లో అవసరం లేదని తేల్చారు. కొత్తగా మూడు ప్రాంతాల్లో బూత్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. నల్లగొండ నియోజకవర్గంలో మొత్తం 248 బూత్‌లు సరిపోతాయని నిర్ధారించారు. ఇక సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ పేరు, ఇంటి నెంబరు, సెల్ నెంబరు, ఫొటో తదితర వివరాలన్నీ సరి చూస్తున్నారు. అందులో ఎలాంటి మార్పులు చేయాలన్న క్షణాల్లో ట్యాబ్‌లో చేసేస్తున్నారు. సర్వే బృందం వచ్చినప్పుడు ఓటరు గుర్తింపు కార్డు చూపితే పని మరింత సులభతరం అవుతోంది. కొత్తగా ఓటు నమోదు సైతం వెనువెంటనే చేసేస్తున్నారు. గతంలో 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు ఇవ్వాలంటే ఫామ్-6ఏ నింపి అధికారుల ధ్రువీకరణ తీసుకోవాల్సి వచ్చేది. కాగా, నూతన సర్వేలో భాగంగా అడిగిన వివరాలు సమర్పిస్తే అక్కడికి అక్కడే కొత్త ఓటరును నమోదు చేస్తున్నారు. దేశంలో ఎక్కడ ఓటు ఉన్నా ఎలాంటి దరఖాస్తు, వివరణ లేకుండా ఓటరు కోరితే నల్లగొండకు బదలాయిస్తున్నారు. ఆగస్టు 28 నాటికి ఓటర్ల ముసాయిదా ప్రకటించాలన్న లక్ష్యంగా ఎన్నికల సిబ్బంది పనిచేస్తున్నారు. ఈ సర్వే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే పూర్తయింది. అక్కడ క్షేత్రస్థాయిలో తలెత్తిన ఇబ్బందులను సవరించి రాష్ట్రంలో నవీకరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం తీసుకొచ్చింది. పైలట్ ప్రాజెక్టు విజయవంతమైతే సమీప భవిష్యత్తులో జిల్లా అంతటా దీన్ని అమలు చేయనున్నారు.



ట్యాబ్ ద్వారా ఓటర్ల సవరణ చేస్తున్న సిబ్బంది



పైలాన్ ఎదుట ధర్నా చేస్తున్న అఖిలపక్ష నాయకులు

పరిహారం కోసం
భూ నిర్వాసితుల ధర్నా

మర్రిగూడ: డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా శివన్నగూడ (చర్లగూడెం) రిజర్వాయర్ భూ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వాలని అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో పైలాన్ వద్ద మంగళవారం మహా ధర్నా జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు జడ్పీటీసీ మేతరి యాదయ్య, ఎంపీపీ అనంతరాజుగౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వం బాధిత నిర్వాసితులకు పూర్తిస్థాయి పరిహారం ఇవ్వకుండా రిజర్వాయర్ పనులు చేపట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. చర్లగూడెం రిజర్వాయర్ కింద నర్సిరెడ్డిగూడెం, చర్లగూడెం, వెంకెపల్లి, వెంకెపల్లి తండా పూర్తిగా ముంపునకు గురవుతున్నాయన్నారు. భూములు కోల్పోతున్న బాధిత రైతులకు 2013 భూసేకరణ చట్ట ప్రకారం ఎకరాకు రూ.12 లక్షల పరిహారం ఇవ్వాలని, ఆర్అండ్ఆర్ కింద పునరావాసం కల్పించి ప్రతి ఇంటికీ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. శివన్నగూడ పైలాన్ ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్రి రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మంగళవారం రిజర్వాయర్ పనులను చేపట్టకుండా అడ్డుకున్నారు. కార్యక్రమంలో రైతులు బండి హనుమంతు, రావుల రాములు, కొండయ్య, యాదగిరిరెడ్డి, భిక్షం, మల్లయ్య, లింగం, యాదగిరి, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్ల సస్పెన్షన్

నల్లగొండ: విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్లను సస్పెండ్ చేస్తూ అధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అడవిదేవులపల్లికి చెందిన టి.రవి, డిండి మండలం గోనబోయినపల్లికి చెందిన కె.రామస్వామి హరితహారం మొక్కలను నాటించకుండా ఎక్కడపడితే అక్కడ పడవేయడంతో వారిని సస్పెండ్ చేశారు. అదేవిధంగా నిడమనూరు మండలం వేంపాడుకు చెందిన ఎన్.రమణ ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం చేసినందుకు విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు డీఆర్‌డీవో పీడీ అంజయ్య తెలిపారు.

వచ్చేదెంతో.. పోయేదెంతో!

- వ్యాట్, జీఎస్టీ వ్యత్యాసాలపై వాణిజ్యపన్నుల శాఖ మల్లగుల్లాలు
- 20 తరువాతే పన్ను రాబడిపై స్పష్టత
- మూడు జిల్లాల్లో తీవ్ర కసరత్తు
- గతం మాదిరిగా వచ్చేది కష్టమే
- ముమ్మరంగా చైతన్య సదస్సులు

(నల్లగొండ)



వ్యాట్ విధానంతో వాణిజ్య పన్నుల శాఖకు ఇప్పటి వరకు ఏటా వచ్చే ట్యాక్స్‌తో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాలం వెళ్లదీస్తూ వచ్చింది. అయితే జీఎస్టీ(వస్తు సేవల పన్ను) విధానంతో భవిష్యత్‌లో పన్ను రూపేణా వచ్చేదెంత... పోయేదెంతో తేలక ఆ శాఖ మల్లగుల్లాలు పడుతోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన విధానంతో ఆ శాఖ వ్యాపార వర్గాలను మళ్లీ కదిలించాల్సి వచ్చింది. ఏడున్నర లక్షల టర్నోవర్ ఉన్న వ్యాపారులను వ్యాట్ నుంచి జీఎస్టీలోకి మార్చారు. జీఎస్టీ విధానంతో రూ.20 లక్షల టర్నోవర్ ఉన్న వారు ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. అయితే జూలై 1 నుంచి జీఎస్టీ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ ప్రక్రియ బాలారిష్టాలు ఎదుర్కొంటూ వస్తోంది. వ్యాట్‌కు, జీరో దందాలకు అలవాటు పడిన వ్యాపారులు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. దీంతో జీఎస్టీకి జై కొడదామా, జీరో దందాకు మార్గాలు వెతుకుదామా అన్న మీమాంసలో వ్యాపారులుండగా, వీరందరినీ దారిలోకి తెచ్చి జీఎస్టీకి మరల్చడం వాణిజ్య పన్నుల శాఖకు తలనొప్పిగా మారింది. ఈ నేపథ్యంలోనే మరో రెండు నెలల పాటు చైతన్య సదస్సులు నిర్వహించుకునేందుకు ఆ నిర్ణయించింది.

జీఎస్టీతో 40 శాతం కోల్పోయినట్లే...

కేంద్ర ప్రభుత్వం కొన్ని వర్గాలకు తీపి, మరికొన్ని వర్గాల వ్యాపారులకు చేదును పంచింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వ్యాపారాలు, ఇతర ఆటోమొబైల్ రంగాలు, వ్యవసాయ అనుబంధ రంగాలు కొంత అటూ ఇటుగా మారాయి. వ్యాట్ ఉన్నప్పుడు ఒకలా పన్ను, జీఎస్టీతో మరోలా పన్ను ఉండటంతో ఈ పరిస్థితి తలెత్తింది. జీఎస్టీకి ముందు వాణిజ్య పన్నుల శాఖకు ఉమ్మడి జిల్లాల నుంచి ఏటా రూ.375 కోట్లు వ్యాట్ రూపేణా వచ్చేది. ప్యాడీ, పప్పు దినుసులపై కేంద్రం జీఎస్టీలో సానుభూతి చూపించడంతో 30 శాతం వరకు ట్యాక్సును వాణిజ్య పన్నుల శాఖ కోల్పోనుంది. అదే విధంగా ఇతర రాష్ట్రాల్లో కార్లు, వాహనాలు కొనుగోలు చేసి జిల్లాలో విక్రయించినప్పుడు పన్న వచ్చేది. కానీ, ప్రస్తుతం ఒకే దేశం ఒకే పన్ను విధానంతో కారు తయారైనా రాష్ట్రానికే పన్ను చెందనుంది. దీంతో రాష్ట్ర పన్నుల శాఖ నష్టపోనుంది. ఇప్పటి వరకు రూ.375కోట్లు పన్నుల రూపేణా పొందిన ఆ శాఖ అదనంగా మరో 15 శాతం వృద్ధి సాధించేంది. అయితే జీఎస్టీతో ఇకపై 45 శాతం ట్యాక్స్‌ను కోల్పోనుంది. అంటే రూ.225 కోట్లు మాత్రమే పన్నుల రూపేణా రానున్నట్టు అంచనా.

ఈ నెల 20 తరువాతే స్పష్టత


జీఎస్టీ అమలులోకి వచ్చాక వాణిజ్య పన్నుల శాఖ ఆదాయ లెక్కల్లో నిమగ్నమైంది. వ్యాట్‌లో ఉన్న నూటికి 95 శాతం వ్యాపారులను జీఎస్టీలోకి మార్పించారు. ప్రస్తుతం నల్లగొండ జిల్లాలో 4,344 మంది, సూర్యాపేట జిల్లాలో 3,042 మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 1299 మంది వ్యాపారులు జీఎస్టీలోకి మారారు. కొత్తగా మరో 1100 మంది జీఎస్టీలోకి వచ్చినట్లు వాణిజ్య పన్నుల శాఖాధికారులు తెలిపారు. కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న వారికి మూడు రోజుల్లో అప్రూవల్ లభిస్తోంది. అయితే వ్యాట్ నుంచి జీఎస్టీలోకి మారినప్పటికీ వ్యాపారులు వెనువెంటనే ట్యాక్స్ చెల్లిస్తారంటే నమ్మశక్యంగా లేదు. ప్రస్తుతం పాత నిల్వలే మార్కెట్‌లో చలామణి అవుతున్నాయి. మరో మూడు నెలల వరకు సరిపడా పాత స్టాక్ ఉన్నట్లు సమాచారం. జీఎస్టీ లేబుల్ ఉన్న వస్తువులు మార్కెట్‌లోకి వస్తే వస్తు సేవ పన్నుపై మరింత స్పష్టత రానుంది. అయితే వాణిజ్య పన్నుల శాఖ జూలై 1 నుంచే ఈ విధానంపై పరిశీలన నిర్వహిస్తుండగా, ఈ నెల 20న జీఎస్టీపై స్పష్టత రానుంది. ఎంతమంది వ్యాపారులు వస్తు సేవల పన్ను చెల్లించేందుకు సిద్ధమయ్యారు... ఇప్పటి వరకు ఎంత మంది చెల్లించారనేది మూడు జిల్లాల అధికారులు లెక్క తేల్చనున్నారు. గతానికి, ప్రస్తుతానికి వస్తున్న తేడాలను పరిశీలించి ఆ తర్వాత వ్యాపారులను మరింత చైతన్య పర్చి జీఎస్టీ పరిధిలోకి తేనున్నారు. ఒక వేళ వ్యాపారులు జీఎస్టీలోకి రాకుండా తప్పించుకుంటే స్ట్రీట్ సర్వే నిర్వహించి వారిపై కొరడా ఝుళిపించేందుకు వాణిజ్య పన్నుల శాఖాధికారులు సిద్ధమవుతున్నారు.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.


● సాగర్ సమాచారం



నాగార్జునసాగర్ :
నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.70 (అడుగులు) (116.41 టీఎంసీలు)


నీటి విడుదల
ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 400 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 400 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : నిల్
శ్రీశైలం నీటిమట్టం : 777.90 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 632.70 అడుగులు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 3.20 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21అడుగులు కాగా, 20.6 అడుగులుగా నమోదైంది.

పాఠశాల విద్యకు డిటెన్షన్ !

- **కసరత్తు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం**
- **5, 8 తరగతులకు కామన్ పరీక్షలు..**
- **తప్పితే.. మళ్లీ అదే తరగతి**

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి)

పాఠశాల స్థాయిలో సరైన విద్యా ప్రమాణాలు లేక.. కళాశాల స్థాయిలో విద్యార్థులు పోటీని తట్టుకోలేక పోతున్నారనే వివిధ రాష్ట్రాల నుంచి అభిప్రాయాల మేరకు 5, 8 తరగతులకు పదోతరగతి పరీక్షల తరహాలో బోర్డు పరీక్షలు నిర్వహించడానికి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెడుతున్నారు. ఈ బిల్లును విద్యా విషయక కేంద్ర సలహా మండలి(సీఏబీఈ) సమావేశంలో 24 రాష్ట్రాల డిమాండ్ మేరకు రూపొందించినట్టు కేంద్ర మానవవనరుల శాఖ మంత్రి ప్రకాష్ జావడేకర్ ఇటీవల రాజ్యసభలో ప్రకటించారు. ప్రస్తుతం గల విధానంలో ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు ఎటువంటి బోర్డు పరీక్షలు లేనందున విద్యార్థుల విద్యా విషయక ప్రతిభను మదింపు చేయలేకపోతున్నారు. దీంతో పదోతరగతిలో నిర్వహిస్తున్న బోర్డు పరీక్షలో చాలా మంది విద్యార్థులు వెనకబడి పోతున్నారు. డిటెన్షన్ విధానం అమలు చేయడం ద్వారా విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి తరగతిలో విద్యార్థి విద్యా విషయాల్లో సరైన ప్రతిభతో పురోగతి సాధించినట్టయితే దేశంలో అత్యున్నతమైన విద్యా ప్రమాణాలతో ఆదర్శవంతమైన విద్య అందుబాటులోకి వస్తుందని అంటున్నారు.

ఆర్థిక భారం.. నిర్వహణ కష్టమే...

కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువస్తున్న 5, 8 తరగతులకు బోర్డు పరీక్షల విధానం రాష్ట్ర ప్రభుత్వ ఆజమాయిషీలోని విద్యాశాఖకు ఆర్థిక భారంగా మారనుంది. ఆర్థిక వ్యయంతో పాటు పరీక్షల నిర్వహణకు కూడా సరైన యంత్రాంగం లేక ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాలు పేర్కొంటున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 685 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో ఈ విద్యాసంవత్సరం 52,142 మంది విద్యార్థులు ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు అభ్యసిస్తున్నారు. 5వ తరగతిలో 4,477 మంది, 8వ తరగతిలో 6,316 మంది విద్యార్థులు ఉన్నారు. కొత్త విధానం ద్వారా వీరికి బోర్డు పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. అయితే ఈ రెండు తరగతుల్లో కనీసం 10 నుంచి 20 శాతం మంది విద్యార్థులు చదువుల్లో వెనకబడినవారే ఉంటారని అంచనా.. బోర్డు పరీక్షల్లో వీరు ఒక సబ్జెక్టు తప్పినా.. మళ్లీ అదే తరగతి చదవాల్సి ఉంటుంది. అయితే ఒకసారి పరీక్ష తప్పిన విద్యార్థి... మళ్లీ అదే తరగతి చదవడానికి ఆసక్తి చూపక చదువుకు దూరమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. తల్లిదండ్రులకు కూడా సరైన అవగాహన లేకపోవడంతో తమ పిల్లలకు చదువురాదని బడిమాన్పించి పనిలో పెట్టే ప్రమాదం ఉందని భావిస్తున్నారు. డిటెన్షన్ విధానం ద్వారా పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు, పరీక్షా పత్రాల వాల్యుయేషన్, అందుకు ప్రత్యేక స్పాట్ కేంద్రాలు, ఫెయిల్ అయిన విద్యార్థులకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. ఇదంతా అంతంత మాత్రంగానే ఉన్న పాఠశాలల ఉపాధ్యాయులపై అదనపు భారమే కాకుండా ప్రభుత్వానికి కూడా వ్యయ భారం కానుంది.



కొత్త విధానంతో 'అందరికీ విద్య'కు విఘాతం

దేశంలో సంపూర్ణ అక్షరాస్యతే సకల సమస్యలకు పరిష్కారమే కాకుండా.. దేశ ప్రగతికి దోహదపడుతుంది. ఈ మేరకు అక్షరాస్యత అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టాయి.. వయోజనులకు అక్షరాస్యతతో పాటు ప్రతి బడి ఈడు పిల్లలు నిర్బంధంగా చదువుకోవాల్సిందేనని విద్యాహక్కు చట్టాన్ని తీసుకువచ్చారు. పాఠశాలల్లో డ్రాపవుట్స్‌ను నివారించి.. విద్యను కొనసాగించడానికి విధానాలు రూపొందించారు. దానిలో భాగంగానే పాఠశాల తరగతులకు డిటెన్షన్‌ను అమలు చేయలేదు. ఒకటో తరగతిలో చేరిన విద్యార్థి నిరాటంకంగా పదో తరగతి వరకు చదవు కొనసాగించడానికి అవకాశాలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం ప్రభుత్వం 5, 8 తరగతులకు డిటెన్షన్ అమలుతో అందరికీ విద్య అందించాలనే విద్యాహక్కు చట్టం స్ఫూర్తికి విఘాతం కలుగుతుందని ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయ పడుతున్నారు. సామాజిక, ఆర్థిక స్థితిగతులు, కుటుంబ పరిస్థితులు పాఠశాల స్థాయి విద్యార్థుల ప్రతిభాపాటవాలపై ఎక్కువగా ప్రభావం చూపుతాయని, ఈ విధానంలో నిరుపేద, పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు వెనకబడితే.. వాళ్లు అక్కడికే విద్యను వదిలిపెట్టి పూర్తిగా పాఠశాలలకే దూరమయ్యే ప్రమాదం ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



డిటెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తాం

కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేయనున్న పాఠశాల స్థాయిలో బోర్డు పరీక్షలు, డిటెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తాం.. ప్రభుత్వ పాఠశాల విద్యనే లోపభూయిష్టంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధ్యాయుల కొరత, సదుపాయాల లేమి ఎక్కువగా ఉంది. ప్రాథమిక స్థాయిలో ఉపాధ్యాయులు కూడా అన్ని సబ్జెక్టులు బోధించే నిష్ణాతులు లేరు.. విద్యార్థులు, తల్లిదండ్రులకు విద్యపై సరైన అవగాహన లేదు.. ఇన్ని సమస్యల మధ్య విద్యార్థి ప్రతిభను అంచనా వేయలేం. దీంతో డిటెన్షన్ అయిన విద్యార్థి బడికి పూర్తిగా దూరమయ్యే ప్రమాదం ఉంది.

- పి.సత్తయ్య, ప్రధాన కార్యదర్శి, డీటీఎఫ్



పేదలు విద్యకు దూరం..

కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకురానున్న 5, 8 తరగతులకు డిటెన్షన్ విధానంతో కామన్ పరీక్షలతో పేద కుటుంబాల విద్యార్థులు విద్యకు దూరమవుతారు. పాఠశాల స్థాయిలో విద్యార్థి రాణింపునకు కుటుంబ, ఆర్థిక, సామాజిక స్థితిగతులు కారణమవుతాయి. దీంతో కుటుంబ సమస్యల కారణంగా కూడ సరైన శ్రద్ధపెట్టని విద్యార్థులు రెండుసార్లు పరీక్ష తప్పితే ఇంటివద్దే ఉండే ప్రమాదం ఉంటుంది. దీంతో డ్రాపవుట్స్ పెరుగుతాయి. సరైన విద్యా సదుపాయాలు కల్పించడంపై శ్రద్ధలేని ప్రభుత్వం ప్రతిభ, విద్యా ప్రమాణాల పేరుతో డిటెన్షన్ విధానం అమలు చేయడం సరికాదు.

- ముక్కెర్ల యాదయ్య, ప్రధాన కార్యదర్శి, టీఎస్ యూటీఎఫ్

ఆంజనేయుడికి వైభవంగా నాగవల్లి దళార్చనలు

యాదాద్రి టౌన్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగళవారం క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి నాగవల్లి దళార్చనలు వైభవంగా జరిగాయి. పుష్కరిణి వద్దనున్న ఆంజనేయస్వామిని వేదమంత్రాలు, పంచామృతాలతో అభిషేకించిన అర్చకులు సింధూరం, వివిధ పూలతో అలంకరించారు. తమలపాకులతో సహస్రనామార్చనలు చేశారు. వడపప్పు, పానకం, అరటి పండ్లు నివేదన చేసి వితరణ చేశారు. అదేవిధంగా ప్రధానాలయంలోని స్వయంభువులను, బాలాలయ కవచ మూర్తులను పూజారులు ఆరాధించారు. మండపంలో ఉత్సవమూర్తులను అభిషేకించి, తులసీ దళాలతో అర్చించారు. అనంతరం హోమపూజలు నిర్వహించి నిత్యకల్యాణ పర్వాలను ఆగమ శాస్త్రరీతిలో జరిపారు. శివాలయంలో రామలింగేశ్వరుడికి స్మార్త పద్ధతిలో నిత్యపూజలు కొనసాగాయి. స్వామికి మంగళవారం భక్తుల నుంచి రూ.4,94,516 ఆదాయం సమకూరింది.



బాలాలయంలో హుండీ లెక్కింపులు నిర్వహిస్తున్న సిబ్బంది

నేటి నుంచి పవిత్రోత్సవాలు

పంచనారసింహుడు కొలువుదీరిన యాదాద్రి క్షేత్రంలో బుధవారం నుంచి మూడు రోజుల పాటు ఆగమ శాస్త్ర పద్ధతిలో పవిత్రోత్సవాలు కొనసాగనున్నాయి. సంవత్సర కాలం పాటు ఆలయ పూజా పర్వాల నిర్వహణలో దొర్లిన పొరపాట్ల నివారణకు శ్రీ వైష్ణవ ఆలయాల్లో పవిత్రోత్సవాలను నిర్వహించడం సంప్రదాయం. యాదాద్రీశుడి సన్నిధిలో ఆగస్టు 2 నుంచి 4వ తేదీ వరకు పవిత్రోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు, ఈ మూడు రోజుల పాటు భక్తులు నిర్వహించుకునే మొక్కు కల్యాణాలు, బ్రహ్మోత్సవాలు, సుదర్శన హోమ పూజలు రద్దు చేసినట్టు దేవస్థాన ఈవో గీత తెలిపారు.





ఆంజనేయస్వామికి పూజలు, బాలాలయంలో కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

స్వామి హుండీల ఆదాయం రూ.76.93లక్షలు


యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామికి భక్తులు కానుకలుగా హుండీలలో సమర్పించిన నగదు, నగల లెక్కింపులను మంగళవారం బాలాలయ కల్యాణమండపంలో నిర్వహించారు. స్వామికి 33 రోజుల హుండీ ఆదాయం 76లక్షల 93 వేల 440 సమకూరినట్టు, బంగారం 76 గ్రాములు, వెండి 1 కిలో 505 గ్రాములు వచ్చినట్టు దేవస్థాన ఈవో గీతారెడ్డి తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 5



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో ప్రోత్సాహకరం. ఉన్నత విద్యా విషయాలు, సమావేశాలు, చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు, వ్యూహరచనలకు అనుకూలం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఇంటి అవసరాలకు సకాలంలో డబ్బు చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.




మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. బంధుమిత్రులతో సమావేశాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. సమావేశాల్లో, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు సహకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం.




సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సృజనాత్మక రంగాల వారికి ప్రోత్సాహకరం. చిన్నారుల విషయంలో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. బదిలీలు, మార్పులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. సంస్మరణలు, ఆధ్మాత్మిక కార్యక్రమాలు సాంత్వన కలిగిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో అదనపు ఆదాయం అందుకుంటారు. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో పెద్దల నుంచి మంచి సలహాలు లభిస్తాయి.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలించడంతో మనసు ఉల్లాసంగా ఉంటుంది. కొత్త పనులు ప్రారంభిస్తాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం నిధుల సేకరణకు ప్రయత్నిస్తారు. ప్రయాణాలు, సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు. పెట్టుబడులు ప్రోత్సాహకరం. బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

థర్మల్ బాధితులకు న్యాయం చేస్తాం



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

దామరచర్ల : యాదాద్రి థర్మల్ విద్యుత్ పరిశ్రమ ఏర్పాటుతో భూములు కోల్పోతున్న బాధిత రైతులకు పక్షం రోజుల్లో న్యాయం చే స్తామని ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవా రం అడవిదేవులపల్లి, దామరచర్ల తహసీల్దార్ కార్యాలయాల్లో జరిగిన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం, తాళ్ల వీరప్పగూడెంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బాధిత రైతులు ఎలాంటి అపోహలకు గురికావద్దని వారికి న్యా యం జరుగుతుందని తెలిపారు. రెండు మండలాల్లో 21 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. సమావేశం అనంతరం తాళ్లవీరప్పగూ డెం, కపూర్‌తండ, మోదుగులకుంటతండాలకు చెందిన రైతులు పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని వారిని కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో కిషన్‌రావు, ఎంపీపీ కూరాకుల మంగ మ్మచిన్నరామయ్య, జడ్పీటీసీ కేతావత్ శంకర్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ దుర్గంపూడి నారా యణరెడ్డి, తహసీల్దార్‌లు గణేష్, ప్రమీల, ఎంపీడీవో ఉమాదేవి, నాయకులు కుందూరు వీరకోటిరెడ్డి, ధనావత్ బాలునాయక్, కొత్త మర్రె డ్డి, నేనావత్ కోట్యానాయక్ పాల్గొన్నారు.

మహిళా హక్కుల సాధనకు పోరాడాలి- ఐద్వా

మిర్యాలగూడ అర్బన్: మహిళలు రాజ్యాంగబద్ధంగా తమ హక్కులను సాధించుకునేందుకు పోరాటాలు చేపట్టాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ప్రభావతి అన్నారు. మంగళవారం నిర్వహించిన ఐద్వా పట్టణ మహాసభకు ఆమె హాజరై మాట్లాడారు. సమాజంలో మహిళలకు విద్య, వైద్యంలో అన్యాయం జరుగుతుందన్నారు. మహిళా హక్కులకు భంగం వాటిల్లకుండా ప్రభుత్వాలు చట్టాలను కఠినతరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు ఎస్‌కె. బీబమ్మ, సాయమ్మ, వేముల రాజ్యం, ఊర్మిళ, వసంత, బాయమ్మ, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు డబ్బీకార్ మల్లేష్, జగదీష్‌చంద్ర, వెంకటేశ్వర్లు, మహ్మద్‌బీన్ సయ్యద్, బావండ్ల పాండు, పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

అటవీ భూమి సాగుదారుల జిల్లా సదస్సు10న

● గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్

మిర్యాలగూడ అర్బన్: అటవీ భూములను సాగు చేస్తున్న గిరిజన రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న తిరుమలగిరి మండల కేంద్రంలో గిరిజన రైతుల జిల్లా స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్ తెలిపారు. మంగళవారం స్థానిక భిక్షునాయక్ స్మారక భవనంలో సదస్సు కరపత్రాలను విడుదల చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా అటవీ భూములను సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు హక్కు పత్రాలు జారీ చేయాలని పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో 355 ప్రకారం, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రెండో రోడ్డు మ్యాప్ ప్రకారం అర్హులైన గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. గిరిజన రైతుల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న సదస్సుకు జిల్లా నలుమూలల నుంచి అటవీ భూములు సాగు చేస్తున్న గిరిజన రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం నాయకులు దేశీరాం, ప్రకాశ్‌నాయక్, బాబునాయక్, జగన్‌నాయక్ పాల్గొన్నారు.

గంధమల్లకు దారేది..

పరిహారంకోసం నిర్వాసితుల ఆందోళన

● భూ నిర్వాసితుల ఆందోళన బాట
● భూ సేకరణ సర్వే అడ్డగింపు
● మా జీవనాధారం ఈ భూములే
● భూమికి భూమి ఇవ్వాల్సిందే..
● ఇంటికో ఉద్యోగం : నిర్వాసితుల డిమాండ్
● పునరావాసం ఊసే లేకుండానే సర్వేపై ఆగ్రహం


గంధమల్ల రిజర్వాయర్ ప్రతిపాదిత చెరువు, (ఇన్‌సెట్లో) ముంపు ప్రభావిత గంధమల్ల గ్రామం

(ఆంధ్రజ్యోతి- యాదాద్రి)
ఎకరం భూమి కూడా నదీ జలాల సాగుబాటు లేని యాదాద్రి భువనగిరి జిల్లాకు గోదావరి జలాలు అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న రిజర్వాయర్ల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను ముంపు ప్రభావిత గ్రామాల ప్రజలు అడ్డుకుంటున్నారు. తాతలు.. తండ్రుల కాలం నుంచి భూమినే నమ్ముకుని జీవిస్తున్న తమను సాగు చేసుకుంటున్న భూమికి నివసిస్తున్న ఊరికి దూరం చేస్తే ఎట్లా బతికేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పునరావాస చర్యలపై ఎలాంటి హామీ లేకుండానే కనీసం తమకు సమాచారం లేకుండా మా భూములు సర్వే చేస్తే ఎలా అంటూ సర్వే పనులను అడ్డుకున్నారు. భూమికి ప్రత్యామ్నాయంగా వ్యవసాయ యోగ్యం గల భూమి, ఇంటికో ఉద్యోగంతోపాటు పునరావాస కార్యక్రమాలు చేపట్టిన తర్వాత భూసేకరణ ప్రక్రియ చేపట్టాలని డిమాండ్‌చేశారు. యాదాద్రి భువనగిరి - సిద్దిపేట సరిహద్దు గల తుర్కపల్లి మండలం గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ సర్వే పనులకోసం వచ్చిన కాళేశ్వరం ప్రాజెక్టు అధికారులు, రెవెన్యూ, సర్వే అధికారులను అడ్డుకుని తిప్పిపంపించారు.

జిల్లాలో భారీ రిజర్వాయర్లు

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లాలో సాగునీటిని అందించేందుకు ముమ్మరంగా సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఈ ప్రాజెక్టు ద్వారా ఎత్తిపోసిన నీటిని నిల్వ చేసేందుకు జిల్లాలో 21.20టీఎంసీల నీటి సామర్థ్యం గల బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్లను నిర్మించేందుకు చేయడానికి సాంకేతిక, ఆర్థిక అనుమతులు, టెండర్ ప్రక్రియ పూర్తి చేశారు. రిజర్వాయర్ల నిర్మాణానికి భూసేకరణ, ముంపు భాదిత నిర్వాసితులకు పునరావాస కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభుత్వం సంసిద్ధమైంది. యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాల సరిహద్దున గల గంధమల్ల వద్ద 9.81 టీఎంసీలు, జిల్లా కేంద్రానికి సమీపంలోని భువనగిరి మండలం బస్వాపూర్ వద్ద 11.39టీఎంసీల నిల్వ సామర్థ్యం గల రిజర్వాయర్లను నిర్మించాలని నిర్ణయించారు. గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి రూ.730కోట్ల 25 లక్షలు, బస్వాపూర్ రిజర్వాయర్, 22వేల ఎకరాల ఆయకట్టుకు డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి రూ.1600కోట్ల98లక్షల అంచనాలతో టెండర్లు పూర్తి చేశారు.

రిజర్వాయర్లకు భూ సేకరణ

భువనగిరి మండలం బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణానికి సుమారు 3,981.20 ఎకరాల భూమిని సేకరించాలని అధికారుల ప్రాథమిక అంచనా.. 11.39టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్ నిర్మాణ కారణంగా భువనగిరి మండలం బీఎన్ తిమ్మాపూర్, వడపర్తి, బస్వాపూర్, యాదగిరిగుట్ట మండలం రాళ్లజనగాం పరిధిలోని లప్పానాయక్‌తండా, తుర్కపల్లి మండలం రుస్తాపురం రెవెన్యూ శివారు ప్రాంతాలు ముంపు ప్రభావితం కానున్నట్లుగా అంచనా వేస్తున్నారు. ఇక యాదా ద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గందమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి ప్రాథమికంగా 1,625 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయించారు. 9.8టీఎంసీల సామర్థ్యం గల ఈ ప్రాజెక్టు కింద గంధమల్ల, ఇందిరానగర్, బీమరిగూడెం, చెక్కలగూడెం గ్రామాలతోపాటు వీరారెడ్డిపల్లిలో పాక్షిక రెవెన్యూ ప్రాంతం ముంపు ప్రభా వితమైతుందని భావిస్తున్నారు. పూర్తిస్థాయిలో ప్రాజెక్టు కింద దాదాపు నాలుగు వేల ఎకరాల భూసేకరణ జరపాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

2018 నాటికి నీరందించాలనే లక్ష్యం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు రిజర్వాయర్లు, డిస్ట్రిబ్యూటరీ కాల్వల పనులను సమాంతరంగా చేపట్టి 2018 చివరి నాటికి యాదాద్రి భువనగిరి జిల్లాకు గోదావరి జలాలు అందించాలని లక్ష్యంగా ప్రభుత్వం ప్రకటిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు కంటే ముందే సిద్దిపేట జిల్లాలోని మల్లన్న సాగర్, కొండ పోచమ్మతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని గంధమల్ల బస్వాపూర్ రిజర్వాయర్లు, కాల్వల పనులు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల్లోని చెరువులకు కాల్వల ద్వారా ప్రాజెక్టు నిర్మాణానికి ముందే కాల్వల ద్వారా నీరందించి చెరువులను గోదావరి జలాలతో నింపాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. ఈ రెండు రిజర్వాయర్ల ద్వారా జిల్లాలోని ఆలేరు, భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గాలతోపాటు సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి, నల్లగొండ జిల్లాలోని నకిరేకల్ నియోజవర్గాల్లో దాదాపు 2.40లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందరించాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు.

భూ సేకరణను వ్యతిరేకిస్తున్న నిర్వాసితులు

కాళేశ్వరం ప్రాజెక్టు కింద జిల్లాలో భారీ రిజర్వాయర్ల నిర్మాణంకోసం ప్రభుత్వం పూర్తిస్థాయిలో సంసిద్ధం కాగా, అవసరమైన భూ సేకరణను ముంపు ప్రభావిత గ్రామాల ప్రజలు మూకుమ్మడిగా వ్యతిరేకిస్తున్నారు. తమకు భూములే ఆధారమని, ఈ భూములు కోల్పోతే జీవించేది ఎట్లా అని ప్రశ్నిస్తున్నారు. కనీసం పునరావాస చర్యలపై ఎలాంటి ప్రకటన లేకుండా ఏకంగా సర్వేకు వస్తే ఎట్లా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది అసలు తమ భూములు వదులుకొనేది లేదని బీష్మ ప్రతిజ్ఞలు చేస్తుండగా, మరికొంత మంది భూమికి భూమి ప్రత్యామ్నాయంగా చూపాలని, పూర్తిస్థాయి నష్ట పరిహారం, పునరావాస చర్యలతోపాటు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ రెండు ప్రాజెక్టుల్లో భూ సేకరణకు అవసరమైన సర్వే పనులను ప్రారంభించేందుకు సోమ, మంగళవారాలు గంధమల్ల గ్రామానికి వెళ్లిన ఇరిగేషన్, రెవెన్యూ, సర్వే అధికారులను అడ్డుకున్నారు. ఒకటి రెండు రోజుల్లో రెవెన్యూ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు నిర్వాసితులతో సమావేశాలు జరిపి, న్యాయమైన పరిహారం, పూర్తిస్థాయి పునరావాస చర్యలు కల్పించే దిశగా హామీఇచ్చి.. ఒప్పించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. నిర్వాసితులకు పూర్తి న్యాయం కోసం నిర్వాసితుల పక్షాన పోరాటాలు, ఆందోళన లకు సిద్ధమవుతున్నారు. దీంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో అటు గంధమల్ల రిజర్వాయర్, బస్వాపూర్ రిజర్వాయర్ల నిర్వాసితుల ఆందోళనలు ఉధృతం కానున్నాయి.

రెండోరోజూ అడ్డుకున్న గ్రామస్థులు



తుర్కపల్లి : గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణ పనుల్లో భాగంగా గ్రామంలో రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు చేపట్టిన భూసర్వే పనులను ఉదయం గ్రామస్థులు రెండోరోజు మంగళవారం కూడా అడ్డుకున్నారు. జిల్లా ఉన్నతాధికారులు గ్రామాన్ని సందర్శించి.. మా డిమాండ్‌ను విన్న తర్వాత ప్రభుత్వంనుంచి స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు సర్వే పనులు చేపట్టనివ్వమని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, ప్రస్తుతం ఉన్న గంధమల్ల చెరువును 9.8టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్‌గా మారిస్తే 4027ఎకరాల భూమి ముంపునకు గురి కానున్నది. ఈ రిజర్వాయర్ పనులు చేపట్టేందుకు గాను ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో ఉదయం సర్వే పనులను ప్రారంభించారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు అక్కడికి చేరుకుని సర్వే పనులను అడ్డు కున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే తహసీల్దార్ నాగలక్ష్మి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి అక్కడికి చేరుకున్నారు. సర్వే పనులకు రైతులతో పలు సంప్రదింపులు జరిపి సర్వే పనులకు సహకరించాలని తహసీల్దార్ నాగలక్ష్మి రైతులను కోరారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎంతమంది రైతుల భూములు రిజర్వాయర్‌లో పోతుందో సర్వే చేస్తేనే తెలుస్తుందని, సర్వేను ఆధారంగా చేసుకునే ప్రభుత్వం పరిహారం ఇచ్చేందుకు అంచనా వస్తుందని, ఇది ప్రాథమిక సర్వే మాత్రమేనని పేర్కొన్నారు. అయినా గ్రామస్థులు ఒప్పు కోకపోవ డంతో అధికారులు వెను తిరిగారు.

భూమికి భూమే ఇవ్వాలి



తమకు ఐదు ఎకరాల పొలం మాత్రమే ఉంది.మా తాతల ముత్తాతల కాలం నుంచిఈ భూమినే నమ్ముకుని బతుకుతున్నాం. ఇప్పుడు పొమ్మంటే ఎక్కడికిపోవాలి. భూమికి భూమి, ఇల్లుకు ఇల్లు కట్టిస్తేనే ఇక్కడి నుంచి పోతాం. మా పొట్ట కొట్టే రిజర్వాయర్ పనులు చేపట్టవద్దు.

- రమణబోయిన ఉప్పలమ్మ

మరో చోట భూమి ఇవ్వాలి



మా పెద్దలు సంపాదించిన భూమినే నమ్ముకుని బతుకుతున్నాం. తమకు స్థిరాస్తి ఉందనే ధీమా ఇన్నాళ్లు ఉంది. కాబట్టి మాకు కనీసం రిజర్వాయర్ నిర్మాణంలో పోతున్న భూమిలో సగమైనా మరో చోట కొనివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

- శాగర్ల పరమేశ్,

దొండ సాగుకు ఏదీ భరోసా ?

● మున్నాళ్ల ముచ్చటగానే హైదరాబాద్ మార్కెట్‌కు బస్సు సౌకర్యం
● విధిలేని పరిస్థితిలో మళ్లీ దళారులను ఆశ్రయిస్తున్న దొండ రైతులు
● తీవ్ర నష్టాలతో అయోమయంలో దొండ రైతులు


దొండసాగు దృశ్యం

దేవరకొండ : పీఏపల్లి మండలంలోని దొండ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లోని మార్కెట్‌కు దొండ పంట ను తరలించేందుకు ఉచితంగా ఏర్పాటు చేసిన బస్సు సౌకర్యం మున్నాళ్ల ముచ్చటగానే ముగిసింది. మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో దొండ రైతులు మళ్లీ దళారీలను ఆశ్రయించే దుస్థితి నెలకొంది. పీఏపల్లి మండలంలోని కొనమేకలవారిగూడెం, ఘణపురం, వద్దిపట్ల, అక్కంపల్లి, అంగడిపేట గ్రామాల్లోని ఏఎమ్మార్పీ ఆయకట్టు రైతులు 1500ఎకరాల వరకు దొండపంటను సాగు చేశారు. కానీ, మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో రైతులు దళారులు చెప్పిన ధరకే 50కేజీల బస్తాకు రూ.200 నుంచి రూ.300వరకు మాత్రమే పలుకుతోంది. దీంతో తీవ్రంగా నష్టపోతున్న రైతులు గతేడాది ప్రాజెక్టుల బాట కార్యక్రమానికి వచ్చిన తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు, జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా పీఏపల్లిలో కూరగాయల హబ్ ఏర్పాటుకు మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి హామీ మేరకు పీఏపల్లిలో రెండు ఎకరాల స్థలంలో రూ.60 లక్షల వ్యయంతో కూరగాయల హబ్ నిర్మా ణ పనులు కొనసాగుతున్నాయి. కానీ, ప్రస్తుతం మార్కెట్ ఏర్పాటయ్యే వరకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు దొండ పం టలను రోడ్డుపై పారబోసి కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టడంతో తెలంగాణ ప్రభు త్వం స్పందించింది. పీఏపల్లినుంచి హైదరాబాద్ మార్కెట్‌కు దొండ రైతులకోసం బస్సు సౌకర్యం కల్పించింది. కానీ, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో దొండ రైతులకు కల్పించిన బస్సు సౌకర్యం మున్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. మూడు రోజులు మాత్రమే బస్సు నడిపిన మార్కెటింగ్‌శాఖ రైతులు దొండ కాయలను బస్సుల్లో హైదరాబాద్ మార్కెట్‌కు తరలించడం లేదన్న నేపంతో బస్సులను రద్దు చేశారు. దీంతో విధిలేని పరిస్థితిలో దొండ రైతులు దళారులు చెప్పిన ధరకే విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఎకరాకు రూ.2 లక్షల పెట్టుబడులు పెట్టి దొండ పంటలను సాగు చేసినా.. 50కేజీల బస్తాకు దళారీలు రూ.200 నుంచి రూ. 300మాత్రమే కొనుగోలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఉద్యానవనశాఖ, మార్కెటింగ్‌శాఖ అధికారులు సరైన సూచనలు, సలహాలు ఇవ్వకపోవడంతో నష్టపోతున్నామని రైతులు తెలుపుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పీఏపల్లిలోనే మార్కెట్ ఏర్పాటు చేసి రైతులనుంచి దొండ పంటను కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.





దొండకు మద్దతు ధర కల్పించాలి



దొండ రైతులకు మద్దతు ధర ప్రభుత్వమే కల్పించాలి. పీఏపల్లిలోనే ధర నిర్ణయించి 50 కేజీల బస్తాకు రూ.800చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేయాలి. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతులు దళారీలను ఆశ్రయించి మోసపోతున్నారు. దొండ రైతుల సమస్యలు పరిష్కరించాలి.

- పల్లా నర్సింహారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి

ధర నిర్ణయించి కొనుగోలు చేయాలి



పీఏపల్లిలోనే దొండ పంటకు ధర నిర్ణయించి.. ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. గిట్టుబాటు ధర లేకపోవడంతో గత కొన్నేళ్లుగా తీవ్రంగా నష్టపోయాం. హైదరాబాద్‌కు తాత్కాలికంగా బస్సులు ఏర్పాటు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారే తప్పా రైతులకు ఎలాంటి మద్దతు ధర కల్పించడం లేదు.

- వెంకటయ్య, దొండ రైతు, కొనమేకలవారిగూడెం

సాఫ్ట్‌వేర్ శ్రామికుడు

● వినూత్నంగా కూరగాయల సాగు
● సేంద్రియ ఎరువులతో నాణ్యమైన పంట
● వంట నూనెలు కుంకుడు కాయరసం, వేప, కోడిగుడ్లు, ఎండు మట్టి, పచ్చి మట్టితో సాగు


పంటలను పరిశీలిస్తున్న రమాకాంత్

చదువు పూర్తయిన తర్వాత ఉపాధి కోసం ఏ రంగంలోకి వెళ్లినా..మనకు ఇష్టమైన రంగంపై వైపే మనసు గుంజుతోంది. అప్పుడే సంతృప్తి ఉంటుంది. ఈ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిది కూడా ఇదే పరిస్థితి. ఎంచక్కా హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలి వ్యవసాయ రంగం వైపు వచ్చారు. వినూత్న ఆలోచనలతో వివిధ పంటలను పండిస్తున్నారు. సీవిఆర్ పొన్నుస్వామిలను ఆదర్శంగా తీసుకుని సేంద్రియ పద్ధతుల్లో పండ్ల తోటలను సాగు చేస్తున్నారు. పండ్ల తోటల్లో పందిర్లు వేసి అంతర పంటగా కూరగాయలను పండిస్తు న్నారు. ఈ సాఫ్ట్‌వేర్ శ్రామికుడే హైదరాబాద్‌కు చెందిన పైడిపల్లి రమాకాంత్.



(రాజాపేట)
రామాకాంత్ కుటుంబసభ్యులు రాజాపేట మండలం బొందుగుల్ల గ్రామంలో వ్యవసాయ భూమిని కొనుగోలు చేశారు. వ్యవసాయంతో మక్కువతో రమాకాంత్ హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలిపెట్టారు. 20 ఎకరాల్లో మామిడి, 10 ఎకరాల్లో నిమ్మ, అయిదు ఎకరాల్లో కూరగాయలు సాగు చేస్తున్నారు. మామిడి, నిమ్మతోటల్లో అంతర పంటలుగా మునగ, జామ, బొప్పాయి సాగు చేస్తున్నారు. ఐదెకరాల్లో కూరగాయాలు సాగు చేస్తూ రెండెకరాల్లో రూ.4 లక్షల వెచ్చించి రాతి స్తంభాలతో పందిర్లు వేశారు. . ఈ పందిర్లలో తీగ జాతి రకానికి చెందిన సొర, బీర, కాకర సాగు చేస్తున్నారు. ఈ పందిర్ల కింద అంతర పంటగా గోరు చిక్కుడు, టమాటాలను డ్రిప్ విధానం ద్వారా సాగు చేస్తున్నారు. ఈ పండ్ల తోటలు, కూరగాయల తోటలను పశువుల ఎరువు, సేంద్రియ ఎరువులతో సాగు చేస్తున్నారు. సివిఆర్ పోన్ను స్వామి పద్ధతులను అనుసరిస్తు న్నారు. వంట నూనెలు, వేపనూనె, కోడిగుడ్లు, కుంకుడుకాయలు, ఎండుమట్టి, పచ్చి మట్టి వాడుతూ రసాయన ఎరువుల వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తున్నారు. ఎండా కాలంలో భూమిపై ఉన్న ఎండు మట్టిని, వర్షాకాలంలో భూమి లోపలి పచ్చి మట్టిని సేకరించి దానినే ఎరువులుగా వాడుతున్నారు. ఎండు మట్టితో ద్రావణాన్ని తయారు చేసి డ్రిప్ ద్వారా మొక్కలకు అందిస్తున్నారు. భూమి లోపలి పచ్చి మట్టితో ద్రావణాన్ని తయారు చేసి మొక్కలకు పిచికారి చేసి తెగుళ్లను నివారిస్తున్నారు. అదే విధంగా వంట నూనెలు, కంకుడుకాయలు, వేపనూనె, కోడిగుడ్లు వాడుతూ మరో పద్ధతిలో సాగు చేస్తున్నారు. ఆవనూనె నువ్వుల నూనె, కుసుమ నూనె, కాటన్‌నూన్‌లో కుంకుడుగాయలు, వేపనూనె రసాలను కలిపి డ్రిప్ ద్వారా మొక్కలకు అందిస్తున్నారు. కోడిగుడ్ల, వేపనూనె కలిపి మొక్కలపై పిచికారి చేస్తున్నారు. తక్కువ ఖర్చుతో వినూత్న పద్ధతుల్లో నాణ్యమైన దిగుబడులు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇక్కడ పండిన కూరగాయలను హైదరాబాద్ మార్కెట్‌లో విక్రయిస్తున్నారు.

ప్రభుత్వం ప్రోత్సహించాలి



సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేసే రైతులను ప్రభుత్వం ప్రోత్సహించాలి. పండించిన కూరగాయలు అమ్మడానికి ప్రత్యేక మార్కెట్ సదుపాయాన్ని కల్పించాలి. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించేందుకు వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలి. సివిఆర్, పొన్నుస్వామి విధానానిని మరింత ప్రచారం ల్పించాలి.

- పైడిపల్లి రమాకాంత్, సాఫ్ట్‌వేర్ రైతు



ఆలోచన విధానం, సునిశిత దృష్టి.. ప్రధానం

పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో పదం, దానికి ఒక సంబంధం ఇస్తారు. మరో పదం ఇచ్చి ఆ పదానికి కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నల్లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు కూడా ఉంటాయి. అభ్యర్థి ఆలోచన విధానం, విజ్ఞానం, సునిశిత దృష్టి, పరిశీలనాత్మకతను అంచనా వేయడమే ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఇందులో మూడు రకాల ప్రశ్నలు ఉంటాయి. అవి..

1. పదాల పోలిక పరీక్ష
2. వర్ణమాల అక్షరాల పోలిక పరీక్ష
3. సంఖ్యలతో పోలిక పరీక్ష



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 1

1. **చాక్‌పీస్: నల్లబల్ల:: ---- : పలక**
ఎ) కలం బి) పెన్సిల్ సి) బలపం డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: నల్లబల్లపై చాక్ పీస్‌తో రాస్తారు. అదేవిధంగా పలకపై బలపంతో రాస్తారు.

2. **విటమిన్ ఎ : రేచీకటి :: ------ : రికెట్స్**
ఎ) విటమిన్ బి బి) విటమిన్ సి
సి) విటమిన్ డి డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: విటమిన్ ఎ లోపంతో వచ్చే వ్యాధి రేచీకటి. అదేవిధంగా విటమిన్ డి లోపంతో వచ్చే వ్యాధి రికెట్స్

3. **పత్రం: క్లోరోఫిల్ :: రక్తం : -----**
ఎ) కెరొటిన్ బి) జాంథోఫిల్
సి) హిమోగ్లోబిన్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: పత్రాల ఆకులు పచ్చగా ఉండటానికి కారణం క్లోరోఫిల్. అదేవిధంగా రక్తం ఎర్రగా ఉండడానికి కారణం హిమోగ్లోబిన్

4. **ధర్మామీటర్: ఉష్ణోగ్రత :: అమ్మీటర్ : -------**
ఎ) విద్యుత్ బి) ఉష్ణం సి) తేమ డి) వేగం
సమాధానం : **ఎ**
వివరణ: ఉష్ణోగ్రతను కొలిచే సాధనం ధర్మామీటర్. అలాగే విద్యుత్‌ను కొలిచేది అమ్మీటర్

5. **రైతు : పొలం :: శాస్త్రజ్ఞుడు: -------**
ఎ) కర్మాగారం బి) పాఠశాల
సి) ప్రయోగశాల డి) రంగస్థలం
సమాధానం: **సి**
వివరణ: రైతు పనిచేసే ప్రదేశం పొలం. అదేవిధంగా శాస్త్రవేత్త పనిచేసే ప్రదేశం ప్రయోగశాల

6. **పక్షులు : ఆర్నిథాలజీ::గుండె: ------**
ఎ) హెమటాలజీ బి) కార్డియాలజీ
సి) సెమన్‌టిక్స్ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: పక్షులను గురించి వివరించే శాస్త్రం ఆర్నిథాలజీ. అదేవిధంగా హృదయ స్పందన గురించి వివరించే శాస్త్రం కార్డియాలజీ

7. **రైతు : నాగలి :: సైనికుడు: ---------**
ఎ) తుపాకి బి) కత్తి సి) సూది డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: నాగలిని ఉపయోగించే వ్యక్తి రైతు. అదేవిధంగా తుపాకిని ఉపయోగించే వ్యక్తి సైనికుడు

8. **పాల స్వచ్ఛత: లాక్టోమీటర్ :: భూకంపాలు: ---**
ఎ) బారోమీటర్ బి) అనిమోమీటర్
సి) ఆడో మీటర్ డి) సిస్మోగ్రాఫ్
సమాధానం: **డి**
వివరణ: పాల స్వచ్ఛతను కొలిచే పరికరం లాక్టోమీటర్. అలాగే భూకంప తీవ్రతను కొలిచే సాధనం సిస్మోగ్రాఫ్

9. **బలం: వాట్ :: విద్యుత్ : --------**
ఎ) జౌల్ బి) డిగ్రీ సి) ఆంపియర్ డి) సెకండ్స్
సమాధానం: **సి**
వివరణ: బలానికి ప్రమాణం వాట్ అలాగే విద్యుత్‌కు ప్రమాణం ఆంపియర్

10. **ముఖేష్: హాకీ :: చెస్ : -------**
ఎ) గగన్ నారంగ్ బి) హరి కృష్ణ
సి) లక్ష్మణ్ డి) ఎవరూకాదు
సమాధానం: **బి**
వివరణ: ముఖేష్ హాకీ క్రీడాకారుడు. అలాగే హరికృష్ణ చెస్ క్రీడాకారుడు

11. **కొలంబో : శ్రీలంక :: ------ : ఆఫ్ఘనిస్థాన్**
ఎ) ఇస్లామాబాద్ బి) కాబూల్ సి) తింపు డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: శ్రీలంక రాజధాని కొలంబో. అలాగే ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్

12. **హస్తినాపురం : న్యూఢిల్లీ :: మద్రాస్ : -----**
ఎ) చెన్నై బి) పనాజి సి) కోల్‌కతా డి) ముంబై
సమాధానం: **ఎ**
వివరణ: హస్తినాపురానికి కొత్త పేరు న్యూఢిల్లీ, అలాగే మద్రాస్‌కు కొత్త పేరు చెన్నై

13. **భరతనాట్యం: తమిళనాడు :: యక్షగానం: -------**
ఎ) కేరళ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: తమిళనాడు శాస్త్రీయ నృత్యం భరతనాట్యం. కర్ణాటక శాస్త్రీయ నృత్యం యక్షగానం

14. **న్యూజిలాండ్ జాతీయ పక్షి : కివి :: మన జాతీయ పక్షి : --------**
ఎ) నెమలి బి) పావురం సి) చిలుక డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: న్యూజిలాండ్ జాతీయ పక్షి కివి అదేవిధంగా మన జాతీయ పక్షి నెమలి.

15. **చార్మినార్: హైదరాబాద్ :: తాజ్‌మహల్:-------**
ఎ) న్యూఢిల్లీ బి) ఆగ్రా సి) మీరట్ డి) ఔరంగాబాద్
సమాధానం: **బి**
వివరణ: చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. తాజ్‌మహల్ ఆగ్రాలో ఉంది.

16. **ఇండియా : రూపాయి :: జపాన్ : -------**
ఎ) డాలర్ బి) ఫ్రాంక్ సి) యన్ డి) దీనార్
సమాధానం: **సి**
వివరణ: ఇండియా కరెన్సీ రూపాయి. జపాన్ కరెన్సీ యన్

17. **గ్రహాలు : ఖగోళ శాస్త్రం :: నాణేలు : -----------**
ఎ) సిస్మోగ్రాఫ్ బి) పేలియోగ్రఫీ
సి) పాథాలజీ డి) న్యూమిస్‌మాటిక్స్
సమాధానం: **డి**
వివరణ: గ్రహాల గురించి వివరించే శాస్త్రం ఖగోళశాస్త్రం. అలాగే నాణేల గురించి వివరించే శాస్త్రం న్యూమిస్‌మాటిక్స్

18. **ఆర్య సమాజం: దయానంద సరస్వతి:: రామకృష్ణ మిషన్: --------**
ఎ) అనిబిసెంట్ బి) స్వామి వివేకానంద
సి) నివేదిత డి) ఎవరూకాదు
సమాధానం: **బి**
వివరణ: ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి. అదేవిధంగా రామకృష్ణ మిషన్ స్థాపకుడు స్వామి వివేకానంద

19. **స్వామి వివేకానంద: నరేంద్రదత్:: దయానంద సరస్వతి: -------**
ఎ) గదాధరుడు బి) మూల శంకర్
సి) రామచందర్ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్రదత్. దయానంద సరస్వతి అసలు పేరు మూల్ శంకర్

20. **మెగస్తనీస్: ఇండికా:: పాణిని: -----------**
ఎ) అష్టాధ్యాయి బి) హర్ష చరిత్ర
సి) చరక సంహిత డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: మెగస్తనీస్ రచించిన గ్రంథం ఇండికా, అదేవిధంగా పాణిని రచించిన గ్రంథం అష్టాధ్యాయి.

21. **పాస్కల్: ఒత్తిడి:: ఆంపియర్: -------**
ఎ) విద్యుత్ బి) బలం సి) శక్తి డి) స్వచ్ఛత
సమాధానం: **ఎ**
వివరణ: పాస్కల్ అనేది ఒత్తిడికి ప్రమాణం. అలాగే ఆంపియర్ అనేది విద్యుత్‌కు ప్రమాణం

22. **కన్నడం: కర్ణాటక:: మరాఠీ: -------**
ఎ) మధ్యప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) గుజరాత్ డి) రాజస్థాన్

23. **హాంకాంగ్: చైనా:: వాటికన్: --------**
ఎ) నార్వే బి) డెన్మార్క్
సి) నెదర్‌లాండ్ డి) రోమ్
సమాధానం: **డి**
వివరణ: చైనాలోని ఒక నగరం హాంకాంగ్. అలాగే రోమ్‌లోని నగరం వాటికన్ సిటీ

24. **ఇన్సులిన్: హార్మోన్::ట్రిప్సిన్: -------**
ఎ) ఎంజైమ్ బి) విటమిన్ సి) హార్మోన్ డి) గ్రంధి
సమాధానం: **ఎ**
వివరణ: ఇన్సులిన్ అనేది హార్మోన్. అలాగే ట్రిప్సిన్ అనేది ఒక ఎంజైమ్

25. **వినడం: చెముడు:: మాట్లాడడం: --------**
ఎ) నిశ్శబ్దం బి) మూగ సి) శాంతి డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: వినలేకపోవడం చెముడు అలాగే మాట్లాడలేకపోవడం మూగ

26. **భాక్రానంగల్: సట్లెజ్:: హీరాకుడ్ : -------**
ఎ) గోదావరి బి) కృష్ణ సి) కావేరి డి) మహానది
సమాధానం: **డి**
వివరణ: భాక్రానంగల్ డ్యామ్ సట్లెజ్ నదిపై ఉంది అలాగే హీరాకుడ్ డ్యామ్ మహానదిపై ఉంది.

27. **హరిత విప్లవం: మొక్కలు:: నీలి విప్లవం: ------**
ఎ) చేపలు బి) పాలు సి) నూనె గింజలు డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: మొక్కల అధికోత్పత్తికి చేపట్టిన కార్యక్రమం హరిత విప్లవం. అలాగే చేపల అధిక దిగుబడికి చేపట్టిన కార్యక్రమం నీలి విప్లవం

28. **తూర్పు: వాయవ్యం:: నైరుతి: ----**
ఎ) ఈశాన్యం బి) తూర్పు సి) ఆగ్నేయం డి) ఉత్తరం
సమాధానం: **బి**
వివరణ: తూర్పునకు 135 డిగ్రీల అపసవ్యదిశ వాయవ్యం. నైరుతికి 135 డిగ్రీల అపసవ్య దిశ తూర్పు

29. **సత్యజిత్ రే: సినిమా:: పికాసో: ------**
ఎ) రచయిత బి) నాటక కర్త
సి) చిత్రకారుడు డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సినిమా రంగానికి చెందిన ప్రముఖుడు సత్యజిత్ రే. అలాగే సుప్రసిద్ధ చిత్రకారుడు పికాసో

30. **రెస్టారెంట్: మెను:: లైబ్రరీ: -----**
ఎ) చదువు బి) పుస్తకాలు సి) విద్య డి) క్యాటలాగ్
సమాధానం: **డి**
వివరణ: మెను అనేది ఐటెమ్స్ లిస్ట్. కేటలాగ్ అనేది బుక్స్ లిస్ట్

31. **ఓనం: కేరళ:: బిహు: ------**
ఎ) కర్ణాటక బి) మిజోరాం సి) అసోం డి) ఒడిశా
సమాధానం: **సి**
వివరణ: కేరళ ప్రజలు చేసుకొనే పండుగ ఓనం. అసోం ప్రజలు చేసుకొనే పండుగ బిహు

32. **ప్రమాదం: అజాగ్రత:: వ్యాధులు: -------**
ఎ) అపరిశుభ్రత బి) వైద్యుడు
సి) మందులు డి) వైద్యం సమాధానం: **ఎ**
వివరణ: అజాగ్రత్తతో ప్రమాదం లభిస్తుంది. అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలుతాయి.

33. **శిల్పం: రూపం:: పాట ------**
ఎ) సంగీతం బి) గానం సి) చెప్పలేం డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: శిల్పానికి మంచి రూపం ఉండాలి. అలాగే పాటకు మంచి గానం ఉండాలి.

అడ్మిషన్స్

ఐఎన్ఎటి 2017

పుణెలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయుసిఏఏ), నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రో ఫిజిక్స్ (ఎన్‌సిఆర్ఏ) సంస్థల్లో పిహెచ్‌డి చేసే వారికి ఉద్దేశించిన రీసెర్చ్ స్కాలర్‌షిప్‌నకు ప్రకటన విడుదలైంది.
విభాగాలు: ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, ఫిజిక్స్
అర్హత: ఆగస్టు నాటికి 55 శాతం మార్కులతో (బిఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ)(ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ ఆస్ట్రానమీ/ అప్లయిడ్ మేథమెటిక్స్) లేదా బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ పూర్తి.
ఎంపిక: ఐయుసిఏఏ - ఎన్‌సిఆర్ఏ అడ్మిషన్ టెస్ట్(ఐఎన్ఎటి 2017), ఇంటర్వ్యూ ద్వారా
పరీక్ష కేంద్రం: ఐయుసిఏఏ, పుణె
ఇంటర్వ్యూ: డిసెంబరు 7, 8
వేదిక: ఎన్‌సిఆర్ఏ - టిఐఎఫ్ఆర్, పుణె
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 15, 2017
వెబ్‌సైట్: http://inat.ncra.tifr.res.in/inat

పుణె పాలిటెక్నిక్

పుణెలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ - **అడ్వాన్స్‌డ్ డిప్లొమా(ఆటోమోటివ్ మెకట్రానిక్స్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ స్కిల్ బేస్డ్ జాబ్ ఓరియంటెడ్ కోర్సును **'మెర్సిడెజ్ - బెంజ్'** సహకారంతో నిర్వహిస్తున్నారు.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: డిప్లొమా/ డిగ్రీ (ఇంజనీరింగ్)
ఎంపిక: ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా
ఎంట్రెన్స్ ఎగ్జామ్: ఆగస్టు 18
పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.
వెబ్‌సైట్: www.gppuneamc.org

ఎయిమ్స్

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)- పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన **'ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్'**కు దరఖాస్తులు కోరుతోంది.
ఎగ్జామినేషన్ తేదీ: సెప్టెంబరు 8
పరీక్ష కేంద్రం: ఢిల్లీ/ ఎన్‌సిఆర్
ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3, 2017
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 17, 2017
వెబ్‌సైట్: www.aiimsexams.org

డిఎస్‌సి

ద ఢిల్లీ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్(డిఎస్‌సి)- పీజీ(కమ్యూనికేషన్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. మ్యాట్/ క్యాట్ అర్హత పొంది ఉండాలి. లేదా డిఎస్‌సి ఇంటర్నల్ అడ్మిషన్ టెస్ట్‌లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.dsc.edu.in/

డిఐఎంహెచ్

చెన్నైలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి (డిఐఎంహెచ్)- బిఎస్ఎంఎస్/ బిఏఎంఎస్/ బిఎన్‌వైఎస్/ బియుఎంఎస్/ బిహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: హయ్యర్ సెకండరీ
క్యాంపస్‌లు: తిరునల్వేలి. చెన్నై, మధురై, కన్యాకుమారి **దరఖాస్తు ఫీజు:** రూ.500
అప్లికేషన్ డౌన్‌లోడింగ్‌కు చివరి తేదీ: ఆగస్టు 30, 2017
హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31, 2017
చిరునామా: The Secretary, Selection Committee, Directorate of Indian Medicine and Homoeopathy, Arignar Anna Govt.Hospital of Indian Medicine Campus, Arumbakkam, Chennai-600106
వెబ్‌సైట్: www.tnhealth.org

‘ద లైఫ్ డివైన్’ గ్రంథ రచయిత ఎవరు?

హోంరూల్ ఉద్యమం


1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం
2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్
3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్‌పీస్ ఉద్యమం
4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్పడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ
6. ‘న్యూ ఇండియా’ పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జె.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్
7. ‘ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్’ అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ
8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్‌దాస్
సి) బి.పి.వాడియా డి) జె.ఎస్.అరుండేల్
9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899
10. బెనారస్‌లో ‘కేంద్రీయ హిందూ కళాశాల’ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
11. ‘భగవద్గీత’ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్
12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్
13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జె.ఎస్.అరుండేల్
14. ‘ద లైఫ్ డివైన్’ అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవింద్‌ఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్
15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్
16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ
17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లీన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా
18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా
19. ‘న్యూ ఇండియా’ డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916
20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మాంటేగ్
సి) హార్డింజ్ డి) పాల్ రిచర్డ్



కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914
22. 1917లో ఏ ఐఎన్‌సి సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి
23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాభాయి దేశ్‌ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్

పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ



బాలగంగాధర్ తిలక్



అనిబిసెంట్

24. ‘బాయ్ స్కౌట్ అసోసియేషన్’ అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్
25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా
26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో ‘థియోసాపికల్ కళాశాల’ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లీన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి
28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్
29. బ్రిటిష్ సారథ్యం కింద ఉంచుతూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హార్డింజ్
30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్పడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ డి) పైవారందరూ
31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్
32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్డ్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా
33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి
34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్
35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి
36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ
37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా
38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా
39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్‌సర్ డి) లాహోర్
40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918
41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ
42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు
43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42
44. భారతదేశ వైశ్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్
45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917
46. ‘వందేమాతరం’ అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్
47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్
48. ‘సావిత్రి’ అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్
49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

సమాధానాలు

1) బి	8) ఎ	15) డి	24) బి	33) డి	42) సి
2) ఎ	9) బి	16) ఎ	25) ఎ	34) ఎ	43) ఎ
3) సి	10) సి	17) బి	26) సి	35) డి	44) బి
4) బి	11) డి	18) సి	27) డి	36) డి	45) సి
5) ఎ	12) బి	19) డి	28) ఎ	37) సి	46) బి
6) డి	13) ఎ	20) బి	29) బి	38) బి	47) సి
7) సి	14) ఎ	21) సి	30) డి	39) ఎ	48) డి
		22) ఎ	31) సి	40) బి	49) బి
		23) డి	32) బి	41) డి	

JOBS ఉద్యోగాలు

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 58
కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జులై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500 (ఒబిసిలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
చిరునామా: The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
వెబ్‌సైట్: www.vmmc.sjh.nic.in/

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
లా గ్రాడ్యుయేట్స్
ఖాళీలు: 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హత పొంది ఉండాలి.
వయసు: 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)
ఖాళీలు: 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: ఎన్‌సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలకైతే ఎన్‌సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: 19 నుంచి 25 ఏళ్లు
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ **ఖాళీలు:** 142
ట్రేడ్స్ వారీ ఖాళీలు: మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్(మేట్) 94, ఎంటిఎస్ 1, దోబి 1, టైలర్ 1
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిఫార్మసీ/ డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
వయసు: పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్లు
ఎంపిక: ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్డ్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: Commandant 21 Field Ammunition Depot - 909721
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

సూక్తి

లక్ష్య సాధనలో ఎన్నిసార్లు ఓడినా సరే.. మరోసారి ప్రయత్నించు.



వావ్.. చార్లెస్ వంతెన

స్విట్జర్లాండ్‌లోని ఆల్ప్స్ పర్వతాల్లో పచ్చదనం పరుచుకున్న అందాలతో, ప్రకృతి శోభతో అలరారే రెండు కొండ ప్రాంత గ్రామాలే.. జెర్మట్, గ్రెచెన్. వాటి మధ్యలో లోతైన గ్రాబెంగూఫర్ లోయ. గ్రెచెన్ నుంచి జెర్మట్‌కు చేరుకోవాలంటే ఆ లోయతో పాటు, చిన్న చిన్న కొండలూ ఎక్కి దిగాల్సిందే. మొత్తంగా మూడు గంటల సమయం పడుతుంది. అక్కడి ప్రజలకు ఇప్పుడు ఆ సమస్య తీరిపోయింది. కేవలం పది నిముషాల్లోనే ఇరు గ్రామాలకు చకచకా వెళ్లిపోవచ్చు. ఎలానో తెలుసా? ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెన అక్కడ ప్రారంభించారు.



ఆల్ప్స్‌పర్వతాల్లోని రెండు కొండల మధ్య ఓ పొడవాటి వంతెన నిర్మించారు. దాని పేరు "చార్లెస్ కువోనెన్'. గాలికి ఊగుతూ, తూగుతూ ఉండే ఆ వంతెనను చూస్తుంటే.. కొందరికి కొండల మధ్య వెండి ఊయల్లా తోస్తుంది. ఇంకొందరికి నడిచే రోలర్ కోస్టర్‌లా కనిపిస్తుంది. ఇది సస్పెన్షన్ మోడల్ బ్రిడ్జి. వంతెనపై నడుస్తుంటే కాస్త ఊగుతూ ఉంటుంది.

జూలై 29న ప్రారంభమైన ఈ వంతేన ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనగా రికార్డుల్లోకి ఎక్కింది. దీని పొడవు 494 మీటర్లు.

ఈ వంతెన భూ ఉపరి తలానికి 85 మీటర్ల ఎత్తులో ఉంది.


ఇప్పటివరకు జర్మనీలోని 'టైటాన్ -ఆర్‌టీ' వంతెనను అతి పొడవైనదిగా పేర్కొనేవారు.

ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనల్లో రష్యాలోని 'స్కైపార్క్ బ్రిడ్జ్' మూడో స్థానంలో ఉంది. 2016 సోచి ఒలింపిక్స్ సందర్భంగా దీన్ని నిర్మించారు.


ఎత్తయిన ప్రదేశాలను చూసి భయపడేవారు, 'చార్లెస్ కువోనెన్' వంతెన దాటాలంటే కళ్లు మూసుకోవాల్సిందేనని జెర్మట్ ట్రావెల్ బోర్డు ప్రతినిధి అంటున్నారు.

రోడ్డు మార్గంలో వంతెన కట్టాలంటేనే ఓ నెల రోజుల సమయం పడుతుంది. కానీ రెండు కొండల మధ్యలో నిర్మించిన ఈ బ్రిడ్జిని కేవలం 10 వారాల్లోనే పూర్తి చేయడం విశేషం.

రంగులు వేయండి



బొమ్మ గీయండి



టంగ్ ట్విస్టర్స్



1. I would if I could, and if I couldn't, how could I? You couldn't, unless you could, could you?
2. The crow flew over the river with a lump of raw liver.
3. National Sheepshire Sheep Association

ఒకే అక్షరం

1. TOTAL	మొ	
2. BUD	మొ	
3. PLANT	మొ	

నవ్వుల్ నవ్వుల్

రాహుల్ : కుట్టేముందు దోమలు ఎందుకు శబ్దం చేస్తాయి?
రోహిత్ : దాడి చేయబోతున్నాను అని వర్తమానం ఇవ్వడం యుద్ధనీతిలో భాగం.



చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



చెప్ప గలరా?

జాలిలో ఉన్నా కానీ గాలిలో లేను
బిరుదులో ఉన్నా కానీ అరుదులో లేను
లిపిలో ఉన్నా కానీ తాపిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?


ఔనా!



వందలో డెబ్బై శాతం మంది 'హైపనిక్ జెర్క్' ఎదుర్కొన్నవారే. ఇదేదో కొత్త వ్యాధి అని అనుకుంటున్నారా? అదేం కాదు. మాంచి నిద్రలో ఉన్నప్పుడు ఎక్కడ నుంచో కింద పడుతున్నట్లు అనిపించి చటుక్కున మెలకువ వస్తుంది. అదే 'హైపనిక్ జెర్క్'.

మీకుతెలుసా?

మీకు చెట్లతో కూడిన అరణ్యాలే తెలుసు.. మరి శిలలతో ఉన్న అడవి తెలుసా? చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో ఉన్న పొడవైన శిలల సముదాయాన్నే 'స్టోన్ ఫారెస్ట్' అని పిలుస్తారు.



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ఐత్యంకమ ▸ ....
2. సందనపా ▸ ....
3. పిగూడుట్ట ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. IRAN ▸ ....
2. IDWE ▸ ....
3. DMBU ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1.RAIN 2.WIDE 3.DUMB
జంతర్‌మంతర్ : 1. ఐకమత్యం 2. సంపాదన 3. పిట్టగూడు
చెప్పగలరా? : జాబిలి
ఒకే అక్షరం : 1. మొత్తం 2. మొగ్గ 3. మొక్క

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్

భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్
లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్
సినీటౌన్ మల్టీప్లెక్స్ - మియాపూర్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్
లక్ష్మీ కళామందిర్ 70 ఎ/సి - అల్వాల్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

రాధికా - వరంగల్
నర్తకి ఎ/సి - ఖమ్మం
రాజా డీలక్స్ - కరీంనగర్
అశోకా - నిజామాబాద్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
తేజా మ్యాక్స్ - సూర్యాపేట్
కృష్ణ ప్రియ ఎ/సి - కోదాడ
శ్రీనివాస - సిద్దిపేట
వెంకటేశ్వర - మంచిర్యాల
రాజేష్ - గోదావరిఖని
మహేశ్వరి - కొత్తగూడెం
భద్రాద్రి - భువనగిరి
నటరాజ్ - జగిత్యాల
వెంకటరమణ - జడ్చర్ల
మరియు మీ అభిమాన థియేటర్లలో

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



PRASADS 8.45,8.45,8.45,9.30,12.15, 12.45,4.00,7.00,7.15,10.15,10.30,10.45
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN - 10.25,1.40,4.25,4.35,7.40,10.25
ASIAN LAXMIKALA CINEPRIDE - 11.00,2.15,6.00,9.15
ASIAN - 10.30,4.30,7.40,10.40
ASIAN - 10.30,1.30,4.20,7.10,10.35
ASIAN RADHIKA - 10.30,4.25,7.20,10.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 11.00,915
Cinetown - మియాపూర్ 11.00,6.15
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN SHAH SHAHENSHAH - చింతల్ 11.15,6.30
ASIAN - 10.30,4.25,6.55,10.30
GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

శాంతి 70 ఎంఎం ఎ/సి నారాయణగూడ

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట
లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్
అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి
సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్
శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం
సాయిరంగా ఎ/సి - మియాపూర్
సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం
నాగేంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ
కళ్యాణి 70 ఎంఎం ఎ/సి - బోయిన్‌పల్లి
సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
శ్రీరామా 70 ఎ/సి - బహదుర్‌పుర
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
జ్యోతి 70 ఎ/సి - ఐడిఎ బొల్లారం
రుక్మిణి 70 ఎ/సి - పటాన్‌చెరు
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర
వెంకటేశ్వర 70 ఎ/సి - వలిగొండ

వెంకటరామా - వరంగల్
సుందర్ మ్యాక్స్- ఖమ్మం
తిరుమల - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
పివిఎన్ సినీమ్యాక్స్ - నల్గొండ
నటరాజ్ - ఆదిలాబాద్
సాగర్ ఎ/సి - మెదక్
విజయ - హన్మకొండ
లక్ష్మీ ఎ/సి - మర్రిపెడ
వెంకటేశ్వర - తొర్రూర్
నారాయణ డీలక్స్ - హసన్‌పర్తి
సూర్యా కళామందిర్ - నెక్కొండ
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సీతారామా - ఇల్లందు
వాసవి ఎ/సి - వైరా
శివం 70 ఎ/సి - సారపాక
శ్రీనివాస - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
లక్ష్మీ 70 ఎ/సి - సిరిసిల్లా
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
లక్ష్మీ ఎ/సి - ఎల్లారెడ్డి
కృష్ణా ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర - దర్పల్లి
సాయిబాబా - షాద్‌నగర్
రాఘవేంద్ర - జడ్చర్ల
పార్థసారధి - కల్వకుర్తి
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి- నారాయణపేట్
రాఘవేంద్ర - దేవరకద్ర
పార్థసారధి - కల్వకుర్తి
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి - నారాయణపేట్
వెంకటరమణ - మక్తాల్
వెంకటేశ్వర - వనపర్తి
నవరంగ్ - గద్వాల్
లక్ష్మీ 70 ఎ/సి - కోస్గి
రాఘవ - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
ఓంకార్ - భువనగిరి
సాయికృష్ణ - కోదాడ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మీ - యాదగిరిగుట్ట
లక్ష్మీ 70 ఎ/సి - మాల్
తారా సినీమాస్ - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
మయూరి - మంచిర్యాల
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి నస్‌పూర్
సితారా - సంగారెడ్డి
వెంకటేశ్వర - సిద్దిపేట
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
చంద్రా ఎ/సి - తాండూర్
సందీప్ - గంగావతి
మరియు మీ అభిమాన థియేటర్లలో

RK Media - 7799777904

SUPER HIT నేడే చూడండి



దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.15,1.00,5.30,8.00,10.45

PVR Inorbit Mall 10.05,12.55,4.10,7.25,10.40

PVR RK Complex 10.00,1.05,7.20,11.00

PVR Central Mall 10.30,1.05,4.10,7.25,10.40

PVR Froum Mall 10.00,11.35,1.15,4.30,7.45,11.00

INOX 10.00,1.55,4.25,7.40,10.00

INOX 10.35,1.45,6.55,10.10

Cinemas Ameerpet 10.00,1.20,7.30,10.40

Cinemas Shameerpet 10.00,1.20,7.30,10.40

Cinépolis Kukatpally - కూకట్‌పల్లి 11.00,1.20,4.40,7.20,10.45

Cinépolis CCPL Malkajgiri మల్కాజ్‌గిరి 10.00,1.10,4.20,7.40,10.50

Cinépolis Attapur అత్తాపూర్ 11.00,2.00,4.30,7.50,10.30

TIVOLI Secunderabad 10.50,1.50,4.50,10.20

Cine Planet - కొంపల్లి 10.20,1.25,4.30,7.25

Miraj ఎ/సి - 10.00,1.10,7.40,10.30

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.15,9.00

Asian Cine Square Uppal - ఉప్పల్ 10.30,1.20,4.30,7.10,10.30

Asian Cinepride మూసాపేట్ 11.00,2.15,6.00,9.30

Asian Multiplex - కూకట్‌పల్లి 10.30,1.30,4.20,7.25,10.30

Asian Cinemas అత్తాపూర్ 10.30,1.35,4.30,7.35,10.40

Asian Radhika - కాప్రా 10.30,1.30,4.35,7.25,10.45

Asian Shiva Ganga దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.00

Cinetown Miyapur ఎ/సి - మియాపూర్ 11.00,6.00

BVK Multiplex L.B.Nagar 10.30,1.30,4.30,7.30,10.30

Asian Shah Shahenshah చింతల్ 11.15,2.30,6.15,9.30

Asian Cinemas హన్మకొండ 10.30,1.30,4.35,7.40,10.40

Geetha Asian - నిజామాబాద్ 10.30,1.30,4.30,7.30,10.30

ఎస్2 సినిమాస్ - వరంగల్

SVC Cinemas మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

తారకరామ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంతోష్ ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీలత ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళా ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి మూవిమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00

శ్రీరామా - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శారద ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 12.00,3.00,7.00,10.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
కృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

SVC Cinemas ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC Cinemas కృష్ణ కళామందిర్ - జనగాం | SVC Cinemas శ్రీతిరుమల ఎ/సి - ఖమ్మం Dolby Atmos Sound System

వరంగల్

జెమిని ఎ/సి - వరంగల్
అశోక్ ఎ/సి - హన్మకొండ
శాంభవి - కాజిపేట
ముకుంద్ - మహబూబాబాద్
అరవింద్ - నర్సంపేట
ఆనంద్ - భుపాలపల్లి
కాకతీయ - పరకాల
అశ్విన్ కళామందిర్ - తొర్రూర్
శాంతి ఎ/సి - మర్రిపెడ
లక్ష్మి - స్టేషన్ ఘన్‌పూర్
తిరుమల - ములుగు
శ్రీ లక్ష్మి ఎ/సి - డోర్నకల్
సూర్య కళామందిర్ - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
నారాయణ - హసన్‌పర్తి
మోహన్ - కేసముద్రం
భారతీయ - వర్ధన్నపేట
మెహర్‌రంగ - పసర
అన్నపూర్ణ - చెల్పూర్
లక్ష్మిశ్రీనివాస - ములుగుఘన్‌పూర్
బాలాజీ ఎ/సి - చేర్యాల

ఖమ్మం

పూర్ణ - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రాచలం
శ్రీనివాస - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత ఎ/సి - ఇల్లందు
లక్ష్మిశ్రీనివాస - మధిర
వాసవి 70 ఎ/సి - వైరా
శివం ఎ/సి - సారపాక
బాలాజీ ఎ/సి - దమ్మపేట
శ్రీదుర్గా ఎ/సి - బోనకల్
లక్ష్మినరసింహా - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం
వెంకటలక్ష్మి ఎ/సి - చెర్ల
సాయిసుమన్ - ఆశ్వారావుపేట
శాంతి - పాల్వంచ

కరీంనగర్

సాయికృష్ణ - కరీంనగర్
ఊర్వశి- గోదావరిఖని
SVLS శ్రీరామా - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
సాయికృష్ణ- మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
శారదా కళామందిర్ - కమలాపూర్
శివరామకృష్ణ - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్
కిన్నెర ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్

దేవి ఎ/సి - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట
శ్రీనివాస ఎ/సి - భీంగల్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పరమేశ్వర - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
మనోహర్ - నారాయణ్‌పేట్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
భువనేశ్వర్ ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - మక్తాల్
రాఘవేంద్ర - దేవరకద్ర
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
సత్యనారాయణ - మద్దూరు
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - ఆమన్‌గల్
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ

వెంకటేశ్వర - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
కిషోర్ - సూర్యాపేట
వెంకటేశ్వర - కోదాడ
కె.జె.ఆర్ - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబ - హుజూర్‌నగర్
వెంకటేశ్వర - దేవరకొండ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి 70 ఎ/సి - మాల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
వెంకటరమణ - నేరేడుచర్ల
తారా సినిమా - మోత్కూరు
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - తిరుమలగిరి
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్

నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
లక్ష్మి ఎ/సి మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
కమల ఎ/సి - భైంసా

మెదక్

గంగినేని ఎ/సి - మెదక్
బాలాజి ఎ/సి - సిద్దిపేట
నటరాజ్- సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
అనురాగ్ -జహీరాబాద్
యాదగిరి - గజ్వేల్
దేవి సిసి - నర్సాపూర్
సంతోష్ - రామయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

రంగారెడ్డి

శైలజ ఎ/సి - వికారాబాద్
శాంత మహల్ - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ - చేవెళ్ళ

రాయచూర్

పూర్ణిమ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
అపర్ణ ఎ/సి - మాన్వి
కొడాలి సంగమేశ్వర్ - సింధనూర్
లక్ష్మి 70 ఎ/సి - కర్తగి
సవిత - దేశాయ్‌క్యాంప్
భారత్ ఎ/సి - దేవదుర్గ
విజయ ఎ/సి - మస్కి
శ్రీలక్ష్మి ఎ/సి - కొప్పల్

బీసీ బిల్లుకు అన్ని రాజకీయపార్టీలు మద్దతివ్వాలి

● జాజుల లింగయ్య గౌడ్

మిర్యాలగూడ టౌన్: బీసీ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతివ్వాలని బీసీ విద్యార్థిసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాజుల లింగయ్య గౌడ్ అన్నారు. ఈ విషయమై మంగళవారం అన్ని రాజకీయ పార్టీల నేతలకు, కుల సంఘాల జాతీయ, ప్రాంతీయ అధ్యక్షులకు పోస్టు కార్డులు పంపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీల న్యాయపరమైన డిమాండ్‌లకు మద్దతిస్తూ చట్ట సభల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. ఏడు దశాబ్దాల కాలంలో బీసీలకు ఒరిగిందేమీలేదని, అన్నిరాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు బీసీలను ఓట్లకోసం వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో బీసీ బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదింపజేసేందుకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. అంతేగాక బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి కాకునూరి రామకృష్ణాగౌడ్, కొండలు, మల్లేష్, శ్రీకాంత్, సింహాద్రి, రాము, మహేష్‌చారి, నరేష్, గోపి, వంశీ, లక్ష్మీనారాయణ, శ్రీధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

● చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...

చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఈ నెల 6న చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర అంజిబాబు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఐటిక్యాల సైదులు, చారి, మహేష్, వెంకటేశ్వర్లు, రాజేష్ పాల్గొన్నారు.



ఉత్తరాలు పోస్టు చేస్తున్న బీసీ నాయకులు

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని రిలే దీక్షలు



రిలే దీక్షల్లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మిర్యాలగూడ అర్బన్: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ జేఏసీ కన్వీనర్ డాక్టర్ రాజు, ఎమ్మార్పీఎస్ పోలిట్ బ్యూరో సభ్యుడు దైద సత్యం మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణ కోసం గడిచిన 18 ఏళ్లగా పోరాటం చేస్తున్నా పాలకులు స్పందించక పోవడం దురదృష్టకరమన్నారు. రిలే నిరాహారదీక్షలకు బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాజుల లింగయ్యగౌడ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఖమ్మంపాటి శంకర్, బుడిగ జంగాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలిమెల పద్మయ్యలు తమ సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తలకొప్పుల సైదులు, ఇరుగు యల్లయ్య, హరీష్, కిరణ్, దైద రవి, ఉబ్బపల్లి రాజశేఖర్ పాల్గొన్నారు.

త్రిపురారం: పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహర దీక్షలు 9వ రోజుకు చేరాయి. మంగళవారం టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు దీక్షకు మద్దతు పలికారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మడుపు శ్రీనివాస్, అధికార ప్రతినిధి మంద శ్రీను, యువసేన కన్వీనర్ చిలు ముల శ్రీను, సత్యం, రాములు, నరేష్, శోభన్ పాల్గొన్నారు.

గుర్రంపోడు: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్రత కల్పించాలని కోరుతూ గుర్రంపోడులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహిళలు రిలే దీక్షను నిర్వహిం చారు. కార్యక్రమంలో గంటెకంపు భాగ్యమ్మ, కొమ్ము నర్సమ్మ, ఈదమ్మ, జ్యోతి, గాదెపాక కోటేష్, రేపాక నర్సింహ, కొమ్ము సూరయ్య, శ్రీకాంత్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

దామరచర్ల : మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్‌పై వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించి పుట్టిన బిడ్డకు తల్లిపాల ఆవశ్యకతను అంగన్‌వాడీ కేంద్రాల్లో వివరించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు శంకర్‌నాయక్, శ్రీనివాసరావు, సీహెచ్‌వో వెంకటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ టౌన్: ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్‌చేస్తూ ఆగస్టు 5న నిర్వహించే జిల్లా వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు దుండిగళ్ల మధుకుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సంఘం నాయకులు వెంకటేష్, జె.శ్రీకాంత్ యాదవ్, వేణు, శేకర్, అజయ్, వెన్నీ, శివ, ప్రశాంత్, విజయ్, వెంకట సాయి, శంకర్ పాల్గొన్నారు.

టీపీపీఎస్సీ వైఫల్యాలను ప్రభుత్వం గుర్తించాలి

మిర్యాలగూడ టౌన్: టీపీపీఎస్సీ వైఫల్యాలను ప్రభుత్వం గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ఉదయ్, వివేక్, సాయి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'మంత్రుల అండతోనే ఇసుక అక్రమ రవాణ'

మిర్యాలగూడ: అధికారుల అండదండలతోనే సిరిసిల్ల జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎడ్ల రమేష్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానికంగా మాట్లాడుతూ ఆ జిల్లా ఇసుక అక్రమ రవాణా కేసులో దందాతో సంబంధం లేని దళితులను నిర్బంధించి థర్డ్ డిగ్రీ ప్రయోగించడం సరికాదన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రేపాల పురుషోత్తంరెడ్డి, జొన్నలగడ్డ కమలాకర్‌రెడ్డి, నక్క రవిబాబు, చిలుకూరి శ్యామ్, సతీష్, శంకర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో పనిచేయాలి : సీపీఎం

మిర్యాలగూడ : సీపీఎం పార్టీలో పని చేస్తూ అమరులైన నాయకుల స్ఫూర్తితో పార్టీ కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ కోరారు. కామ్రేడ్ నక్రేకంటి అంజయ్య రెండవ వర్ధంతిని మంగళవారం పట్టణ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాట పటిమతో అంజయ్య చేసిన సేవలు స్ఫూర్తి దాయకమన్నారు. కార్యక్రమంలో నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జగదీష్‌చంద్ర, మహమ్మద్ బిన్ సయ్యద్, 20వ వార్డు కౌన్సిలర్ బావండ్ల పాండు, మల్లు గౌతమ్‌రెడ్డి, రామచంద్రు, రవినాయక్, సత్యనారాయణరావు, అయూబ్ ఖాన్, శంకర్, రెహమాన్ ఖాన్, చారి, రామమూర్తి, సైదానాయక్, రాంరెడ్డి, మల్లేశ్వరి, రాజ్యం, నాగమణి, శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

మిర్యాలగూడ అర్బన్ : విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్- 327 నిరంతం కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ జి. ముత్తయ్య అన్నారు. మంగళవారం స్థానికంగా జరిగిన యూనియన్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. వెంకటేశ్వర్లు, అమర్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కోటిరెడ్డి, రాజేశ్వర్ రావు, డి. శ్రీనివాస్, పాషా, సలీం, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదును ఉద్యమంలా చేపట్టాలి

మిర్యాలగూడ టౌన్: సభ్యత్వ నమోదును ఉద్యమంలా చేపట్టాలని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అల్లుబెల్లి అమరేందర్‌రెడ్డి అన్నారు. టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి, రమేష్, టీఆర్ఎస్ నాయకులు బానావత్ రతన్‌సింగ్ నాయక్, అంజిరెడ్డి, బాలాజీనాయక్, శ్రీనివాస్, మనోహర్, విక్రమ్, సుజిత్, గోపి, వెంకటేష్, కోటేష్, ప్రసాద్, రాము, బిక్కున్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలకు గడువు పెంపు

మిర్యాలగూడ టౌన్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీలో ప్రవేశం పొందగోరే వారు ఈ నెల 4వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ ఎం.రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులలో ప్రవేశాల కొరకు ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని, ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు ప్రవేశ పరీక్షకు హాజరై ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుందన్నారు. ప్రవేశానికి దరఖాస్తులను ఆన్‌లైన్ విధానం ద్వారా చేసుకోవాలని ఇతర వివరాలకు 7382929640 నెంబర్‌ను సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

మిర్యాలగూడ టౌన్: ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ సత్యబాబు కోరారు. మంగళవారం కార్యాలయంలో మాట్లాడుతూ 2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను కార్యాచరణ ప్రణాళిక ద్వారా షెడ్యూల్ కులాల కుటుంబాలను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం రుణాలు అందజేయనుందన్నారు. సంవత్సర ఆదాయం 2 లక్షల లోపు ఉండి 21 నుంచి 50 ఏళ్ల లోపు అభ్యర్థులు ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు కార్యాలయంలోని మెప్మా విభాగంలో సంప్రదించాలన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

మిర్యాలగూడ: విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని డాక్టర్ జాడి రాజు సూచించారు. ప్రజాసైన్స్ వేదిక ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హాజరై మాట్లాడారు. నిరక్షరాస్యతతో నేటికి మారుమూల గ్రామాల్లో మూఢనమ్మకాలపై ప్రజలు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. విద్యతో పాటు సైన్స్ పరిజ్ఞానం పెంపొందించుకోవడం వలన అపోహలు, మూఢనమ్మకాల నుంచి ప్రజలు బయటపడతారని అన్నారు. సైన్స్‌పై అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో విరివిగా సదస్సులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ధన్‌రాజ్, సంజీవరెడ్డి, శ్రీనివాస్, లక్ష్మయ్య, మల్లయ్య, ప్రవీణ్, రామకృష్ణ, మాధవి, కందుకూరి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక

తిరుమలగిరి(సాగర్): తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా తునికినూతల గ్రామానికి చెందిన రమావత్ దేవునాయక్ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శంకర్‌నాయక్, రమేష్‌నాయక్, వినోద్ పాల్గొన్నారు.

గిరిజన మహాసభను విజయవంతం చేయాలి

తిరుమలగిరి(సాగర్): నాగార్జునసాగర్‌లోని విజయవిహార్‌లో ఈనెల 11వ తేదీన నిర్వహించే ప్రపంచ గిరిజన ఆదివాసి దినోత్సవ రాష్ట్ర స్థాయి మహాసభను విజయవంతం చేయాలని ఈ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమావత్ దినేష్‌నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాసభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు ఆంగోతు భగవాన్‌నాయక్, సర్దార్‌నాయక్, మంగ్తానాయక్, దీప్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

పెద్దవూర: మండల పరిధిలోని దుబ్బతండాకు చెందిన ఎం.బిచ్యానాయక్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ 45వేల చెక్కును మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో టీఆర్ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు గడ్డంపల్లి రవిందర్ రెడ్డి, కర్నాటి విజయభాస్కర్‌రెడ్డి, గుంటుక వెంకట్‌రెడ్డి, గజ్జల లింగారెడ్డి, గాలి సైదిరెడ్డి, రమావత్ రవి నాయక్, పరమేష్, నాగేశ్వర్ రావు తదితరులు ఉన్నారు.

టీఎస్‌యూ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ టౌన్: తెలంగాణ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆగస్టు5న హైదరాబాద్‌లో నిర్వహించే ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని టీఎస్‌యూ జిల్లా నాయకుడు సన్ని అన్నారు. మంగళవారం స్థానికంగా టీఎస్‌యూ పోస్టర్, గోడపత్రికను విడుదల చేశారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే మహాసభకు విద్యార్థులందరూ తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కొండ ప్రశాంత్, అల్లుబెల్లి సాయి, వెంకటేష్, అజయ్ నల్లపు, విజయ్, ముండ్లగిరి విజయ్‌చంద్ర, రాజు, శివ, లాలు, అష్రఫ్, శ్రీకాంత్, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి: జిట్ట నగేష్

చిట్యాల: కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, పంట రుణాలు ఇచ్చి ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు జిట్ట నగేష్, రైతు సంఘం మండల కార్యదర్శి ఐతరాజు నర్సింహలు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో మాట్లాడారు. రైతులకు ప్రత్యేక పింఛన్లు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పామనగుల్ల అచ్చాలు, రైతు సంఘం మండల అధ్యక్షుడు లడే రాములు, జనపాల యాదయ్య, బొల్లాగ్రి శంకరయ్య, జిట్ట రంగయ్య పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే ధ్యేయం: ఎమ్మెల్యే



గుడివాడలో గొర్రెలను అందజేస్తున్న ఎమ్మెల్యే

కేతేపల్లి: రాష్ట్ర ప్రజలు ఆరు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న దారిద్ర్యం, పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కేతేపల్లి మండలంలోని గుడివాడ గ్రామంలో 10 మంది లబ్ధిదారులకు మంజూరైన గొర్రెల యూనిట్లను మంగళవారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్రాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్, టీడీపీలు ప్రజలకు కష్టాలు మిగిల్చాయన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రతి ఏటా రూ.8 వేల కోట్లకు వెచ్చిస్తుందని తెలిపారు. దశల వారీగా యాదవులందరికీ సబ్సిడీ గొర్రెల యూనిట్లు అందుతాయన్నారు. ఈ యూనిట్లను సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి రావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మంజుల, తహసీల్దార్ రాజు, ఎంపీటీసీ యాదగిరి, బొజ్జ సుందర్, చిమట వెంకన్న, పగిడి రామ్మూర్తి, గుత్తా మాధవరెడ్డి, కత్తుల వీరన్న, ఆర్.నాగయ్య, కదిరె వీరేందర్, పగిడి నరేష్, కాల్సాని వెంకన్న, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని అన్ని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం వనరులు సమకూర్చుతోందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు మంజూరైన 62 చెత్త బండ్లను మంగళవారం ఆయన పంచాయతీ సిబ్బందికి అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.కరుణ, వైస్ ఎంపీపీ ముత్తయ్య, సర్పంచులు బి.అహల్యమ్మ, వి.రాము, కె.లింగయ్య, కె.వెంకటరమణ, డి.సాయిరెడ్డి, ఎంపీటీసీలు మట్టి సునీత, దాసరి సునీత, ఈజీఎస్ ఏపీవో రమణయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మౌనిక, ఎం.కరుణాకర్‌రెడ్డి, మట్టి సాల్మన్, బి.దయాకర్‌రెడ్డి, ఎం.వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

●ఎస్సీ రుణాల దరఖాస్తుల గడువు పొడిగింపు

నకిరేకల్: ఎస్సీ వార్షిక ప్రణాళిక కింద నకిరేకల్ మండలానికి మంజూరైన రుణాల లబ్ధిదారుల దరఖాస్తు గడువును ఈనెల 15వ తేదీ వరకు పొడిగించినట్లు నకిరేకల్ ఎంపీడీవో సురేష్ తెలిపారు. అర్హులైన వారు ఆన్‌లైన్ చేయించి దరఖాస్తుకు సంబంధిత ధ్రువపత్రాలు జతచేసి తమ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

●బొప్పారం చెరువు వేలం నేడు

కేతేపల్లి: మండలంలోని బొప్పారం ఊర చెరువులో చేపల పెంపకానికి బుధవారం వేలం నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ కాల్సాని లింగయ్య తెలిపారు. చెరువు వేలం కనీస ధర రూ.9లక్షల 77వేల 166 రూపాయలుగా నిర్ణయించినట్లు తెలిపారు. వేలంలో పాల్గొనేవారు రూ.50వేలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు.

●పట్టణ రజక సంఘం అధ్యక్షుడిగా పగిళ్ల వెంకన్న

నకిరేకల్: నకిరేకల్ రజక సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నకిరేకల్ పట్టణ రజక సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పగిళ్ల వెంకన్న, ఉపాధ్యక్షులుగా యాసారపు శ్రీను, సతీష్, ప్రధాన కార్యదర్శిగా డివెంకన్న, సహాయ కార్యదర్శులుగా చింతల యాదయ్య, శంకర్, కోశాధికారిగా పెద్ద వెంకన్నలతో పాటు మరో తొమ్మిది మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

●బాజకుంటను ప్రత్యేక గ్రామపంచాయతీగా గుర్తించాలి

నార్కట్‌పల్లి: అక్కెనపల్లి పరిధిలోని బాజకుంట గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా గుర్తించాలని మాజీ ఎంపీటీసీ కొమ్ము యాదయ్య మంగళవారం ఓ ప్రకటనలో జిల్లా అధికారులను కోరారు.

●ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలి: ఎంపీపీ

నార్కట్‌పల్లి: ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగదొడ్డి నిర్మించుకోవాలని ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెం, బీ.వెల్లెంల, చౌడంపల్లి తదితర గ్రామాల్లో సంబంధిత అధికారులతో కలిసి ఓడీఎఫ్‌పై క్షేత్రస్థాయి సమీక్ష చేశారు. లబ్ధిదారులను కలిసి పనులు ప్రారంభించేలా ఒప్పించారు. ఓ ఇంటి వద్ద ఐహెచ్‌ఎల్ నిర్మాణ పనులను ఎంపీపీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుర్రం సురేశ్, బీ.వెల్లెంల సర్పంచ్ చిరుమర్తి సునీత, కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

●పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: జడ్పీటీసీ

కట్టంగూరు: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జడ్పీటీసీ మాద యాదిగి అన్నారు. కట్టంగూరుకు చెందిన ఐతగోని వెంకయ్యకు మంజూరైన రూ.20 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం ఆయన అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సింగ్ శ్రీను, బొల్లెద్దు యాదయ్య, ఐతగోని నర్సింహ్మా, నిమ్మనగోటి సైదులు, చిక్కుల లింగయ్య, మర్రి రాజు, పోగుల నర్సింహ్మాలు ఉన్నారు.

●కరాటేలో నకిరేకల్ విద్యార్థుల ప్రతిభ



కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

నకిరేకల్: జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహారాష్ట్రలో జులై 28 నుంచి 30వ తేదీ వరకు జరిగిన 8వ జూనియర్ నేషనల్ కరాటే పోటీలలో నకిరేకల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్ 16 బాలికల విభాగంలో డి. లక్ష్మీప్రసన్న, బాలుర విభాగంలో ఎండీ ఆసిఫ్, అండర్ 10 బాలికల విభాగంలో ఎం.అమృతహరీష్ పతకాలు సాధించడంతో పాటు సీహెచ్ శివరాం, టి.లక్ష్మిలు ప్రశంసాపత్రాలు సాధించారు. గెలుపొందిన విద్యార్థులు 2018 జనవరి 20 నుంచి 23 వరకు చత్తీస్‌ఘడ్‌లో జరుగు సీనియర్ నేషనల్ పోటీలకు ఎంపికయ్యారని జిల్లా ఉపాధ్యక్షుడు, కోచ్ అంతటి సోములు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కోచ్‌లు శివ, విజయ్‌లు అభినందించారు.

'మాదిగలకు ఇచ్చిన హామీని బీజేపీ నిలబెట్టుకోవాలి'

నార్కట్‌పల్లి: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ విషయంలో మాదిగ సామాజిక వర్గానికి ఇచ్చిన హామీలను బీజేపి నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీను డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట కొనసాగుతున్న నిరాహారదీక్షా శిబిరంలో మంగళవారం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొమ్ము యాదయ్య, నల్ల అశోక్, కత్తుల లింగస్వామి, బుచ్చయ్య, ముప్పిడి లింగస్వామి, మేడి కృష్ణ, పెరిక శ్రీకాంత్, బోడ అంజయ్య, మల్లేశ్, సింగపంగి రామలింగయ్య, బుర్రి నరేశ్‌లు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్వీని బలోపేతం చేయాలి: సతీష్

శాలిగౌరారం: టీఆర్‌ఎస్వీ సభ్యత్వ నమోదును గ్రామగ్రామాన విస్తరించి విద్యార్థి విభాగాన్ని బలోపేతం చేయాలని టీఆర్‌ఎస్వీ సూర్యాపేట జిల్లా ఇన్‌ఛార్జి పడాల సతీష్, జిల్లా కోఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్‌బాబు కోరారు. శాలిగౌరారం మండలం వల్లాల మోడల్ స్కూల్‌లో మంగళవారం టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చౌగోని అశోక్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదును ప్రారంభించి మాట్లాడారు.. కార్యక్రమంలో జడ్పీటీసీ అయితగోని సునీత, సింగిల్‌విండో చైర్మన్ లోకసాని రంగారెడ్డి, వల్లాల సర్పంచ్ భూపతి మంగమ్మ, నాయకులు అయితగోని వెంకన్న, గుండ్ల శంకర్, చౌగోని దానయ్య, టి.శివాజి, అన్వర్, గోపి, టి.మోషా, జానయ్య పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కిలో: దోస రూ.25, బెండ 40, కాకర 40, బీర 35, ఆలుగడ్డ 18, దొండ 25, వంకాయ 30, గోకరకాయ 30, చిక్కుడు 50, టమాట 60, సొరకాయ 25, క్యాప్సికం 50, మిర్చి 60, క్యాబేజీ 20, బీన్స్ 55, క్యారెట్ 60, బీట్‌రూట్ 40, బీన్స్ 55, కీర 30, మునగ 80

సినిమాలు

నకిరేకల్

రామకృష్ణ - గౌతమ్‌నంద
-వెంకటేశ్వర - ఫిదా

చిట్యాల

సుజన - ఫిదా

సిగ్నల్స్ లేక స్తంభించిన బ్యాంకు లావాదేవీలు

కేతేపల్లి: కేతేపల్లిలోని ఏపీజీవీబీలో ఆన్‌లైన్ సిగ్నళ్లు అందకపోవడంతో మంగళవారం రోజంతా లావాదేవీలు స్తంభించాయి. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పంట రుణాలు తీసుకోవడం, రుణమాఫీ, సమభావన సంఘాల మహిళల రుణాల వంటి లావాదేవీలు ముమ్మరంగా సాగుతున్నాయి. మండలం మొత్తానికి కేతేపల్లిలోని ఏపీజీవీబీ ఒకటే ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం అధికసంఖ్యలో మహిళలు, రైతులు వివిధ గ్రామాల నుంచి బ్యాంకుకు వచ్చారు. ఉదయం 10.30గంటలకు బ్యాంకు తెరిచినప్పటి నుంచి బ్యాంకు పనివేళల ముగిసే సాయంత్రం 4 గంటలక వరకు ఆన్‌లైన్ సిగ్నల్స్ అందుబాటులోకి రాలేదు. దీంతో బ్యాంకు లావాదేవీలు సాగక సిగ్నల్స్ కోసం రైతులు, మహిళలు బ్యాంకు సిబ్బంది మరో వైపు ఎదురు చూశారు. సాయంత్రం వరకు సిగ్నల్స్ రాకపోవడంతో అందరూ ఉసూరుమంటూ వెనుదిరిగారు. బ్యాంకు సిబ్బంది రికార్డులు రాసుకుంటూ రోజంతా గడిపారు.

'టీఎస్‌యూ ప్రథమ మహాసభను విజయవంతం చేయాలి'



నకిరేకల్‌లో పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీఐపీ నాయకులు

నకిరేకల్: హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 5న నిర్వహించే తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్ ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ ఇంటిపార్టీ రాష్ట్ర నాయకురాలు చెరుకు లక్ష్మి కోరారు. పట్టణంలోని తెలంగాణ ఇంటి పార్టీ కార్యాలయంలో మంగళవారం ప్రథమ మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేయడంలేదని విమర్శించారు. కార్యక్రమంలో బొల్లెపల్లి అంజయ్య, చింతమళ్ల వెంకటేష్, దోమలపల్లి సంపత్, చెరుకు సైదులు, జిల్ల సురేష్, కందికంటి నాగేంద్రబాబు, జిల్లా సంపత్, నాగయ్య, మహేష్, సైదులు, శ్రవణ్, గణేష్, సతీష్, రాకేష్

కేతేపల్లి: హైదరాబాద్‌లో ఈ నెల 5న ని ర్వహించే తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్ ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర నాయకుడు బొల్లెపల్లి అంజయ్య కోరారు. కేతేపల్లిలో మంగళవారం యూనియన్ ప్రథమ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. విద్యా ర్థుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో గుండగోని శేషు, డి.సంపత్, బయ్య కృష్ణ, చెరుకు సైదులు, ఇరుగు వెంకటేష్, వి.కల్యా ణ్, ఎస్.ప్రవీణ్, జి.శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బట్టు అరుణ, జడ్పీటీసీ శేపూరి రవీందర్‌లు కోరారు. మంగళవారం చిట్యాలలో చొల్లేటి సాయి కుమార్, గంజి ప్రవీన్ కుమార్‌లకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుండెబోయిన శ్రీలక్ష్మిసైదులు, ఎంపీటీసీ రెమిడాల మల్లేష్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కాటం వెంకటేష్, పల్లపు బుద్దుడు, బెల్లి సత్తయ్య, కూనూరు సంజయ్, మందడి జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రాఖీ పూజలు

చిట్యాల: హిందూ ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం చిట్యాల శివారులో రాఖీ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ జాగరణ మండల ప్రముఖ్ శికిలంమెట్ల అశోక్ మాట్లాడుతూ



పూజలు చేస్తున్న జాగరణ కమిటీ సభ్యులు

రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీక అని అన్నారు. కార్యక్రమంలో వాసుదేవ శర్మ, గట్కోజు నరేంద్రచారి, శంకర్, సుదర్శన్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి,శ్రీనివాస్, బాదం శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ఇళ్ల స్థలాలు ఇవ్వాలి'

చిట్యాల: మండలంలోని తాళ్లవెల్లంల గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి శికిలంమెట్లఅశోక్, గట్టోజు నరేంద్ర చారి పాల్గొన్నారు.

సాక్షర భారత్ కోఆర్డినేటర్లకు పుస్తకాల పంపిణీ

కట్టంగూరు: సాక్షర భారత్ కో ఆర్డినేటర్లు విధిగా బాధ్యతలు నిర్వర్తించాలని ఎంపీపీ కొండా లింగస్వామి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సాక్షర భారత్ కో ఆర్డినేటర్లకు పుస్తకాలను పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాకూబ్ నాయక్, ఎంసీవో కోటయ్యలు ఉన్నారు.

బీసీ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతివ్వాలి

● జాజుల లింగయ్య గౌడ్

మిర్యాలగూడ టౌన్: బీసీ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతివ్వాలని బీసీ విద్యార్థిసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాజుల లింగయ్య గౌడ్ అన్నారు. ఈ విషయమై మంగళవారం అన్ని రాజకీయ పార్టీల నేతలకు, కుల సంఘాల జాతీయ, ప్రాంతీయ అధ్యక్షులకు పోస్టు కార్డులు పంపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీల న్యాయపరమైన డిమాండ్‌లకు మద్దతిస్తూ చట్ట సభల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. ఏడు దశాబ్దాల కాలంలో బీసీలకు ఒరిగిందేమీలేదని, అన్నిరాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు బీసీలను ఓట్లకోసం వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో బీసీ బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదింపజేసేందుకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. అంతేగాక బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ నియోజక వర్గ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి కాకునూరి రామకృష్ణాగౌడ్, కొండలు, మల్లేష్, శ్రీకాంత్, సింహాద్రి, రాము, మహేష్‌చారి, నరేష్, గోపి, వంశీ, లక్ష్మీనారాయణ, శ్రీధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

● చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...

చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఈ నెల 6న చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర అంజిబాబు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఇటిక్యాల సైదులు, చారి, మహేష్, వెంకటేశ్వర్లు, రాజేష్ పాల్గొన్నారు.



ఉత్తరాలు పోస్టు చేస్తున్న బీసీ నాయకులు

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని రిలే దీక్షలు



రిలే దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మిర్యాలగూడ అర్బన్: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ జేఏసీ కన్వీనర్ డాక్టర్ రాజు, ఎమ్మార్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యుడు దైద సత్యం మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణ కోసం గడిచిన 18 ఏళ్లుగా పోరాటం చేస్తున్నా పాలకులు స్పందించక పోవడం దురదృష్టకరమన్నారు. రిలే నిరాహారదీక్షలకు బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాజుల లింగయ్యగౌడ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఖమ్మంపాటి శంకర్, బుడిగ జంగాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలిమెల పద్మయ్యలు తమ సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తలకొప్పుల సైదులు, ఇరుగు యల్లయ్య, హరీష్, కిరణ్, దైద రవి, ఉబ్బపల్లి రాజశేఖర్ పాల్గొన్నారు.

త్రిపురారం: పార్లమెంట్‌ల్ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 9వ రోజుకు చేరాయి. మంగళవారం టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు దీక్షకు మద్ధతు పలికారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మడుపు శ్రీనివాస్, అధికార ప్రతినిధి మంద శ్రీను, యువసేన కన్వీనర్ చిలు ముల శ్రీను, సత్యం, రాములు, నరేష్, శోభన్ పాల్గొన్నారు.

గుర్రంపోడు: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణకు చట్ట భద్రత కల్పించాలని కోరుతూ గుర్రంపోడులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహిళలు రిలే దీక్షను నిర్వహిం చారు. కార్యక్రమంలో గంటెకంపు భాగ్యమ్మ, కొమ్ము నర్సమ్మ, ఈదమ్మ, జ్యోతి, గాదెపాక కోటేష్, రేపాక నర్సింహ, కొమ్ము సూరయ్య, శ్రీకాంత్ చిరంజీవీ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

దామరచర్ల : మిజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌పై వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించి పుట్టిన బిడ్డకు తల్లిపాల ఆవశ్యకతను అంగన్‌వాడీ కేంద్రాల్లో వివరించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు శంకర్‌నాయక్, శ్రీనివాసరావు, సీహెచ్‌వో వెంకటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ టౌన్: ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్‌చేస్తూ ఆగస్టు 5న నిర్వహించే జిల్లా వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు దుండిగళ్ల మధుకుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సంఘం నాయకులు వెంకటేష్, జీ.శ్రీకాంత్ యాదవ్, వేణు, శేకర్, అజయ్, వెస్లీ, శివ, ప్రశాంత్, విజయ్, వెంకట సాయి, శంకర్ పాల్గొన్నారు.

టీపీపీఎస్సీ వైఫల్యాలను ప్రభుత్వం గుర్తించాలి

మిర్యాలగూడ టౌన్: టీపీపీఎస్సీ వైఫల్యాలను ప్రభుత్వం గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ఉదయ్, వివేక్, సాయి, నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

'మంత్రుల అండతోనే ఇసుక అక్రమ రవాణ'

మిర్యాలగూడ: అధికారుల అండదండలతోనే సిరిసిల్ల జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎడ్ల రమేష్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానికంగా మాట్లాడుతూ ఆ జిల్లా ఇసుక అక్రమ రవాణా కేసులో దందాతో సంబంధం లేని దళితులను నిర్భందించి థర్డ్ డిగ్రీ ప్రయోగించడం సరికాదన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రేపాల పురుషోత్తంరెడ్డి, జొన్నలగడ్డ కమలాకర్‌రెడ్డి, నక్క రవిబాబు, చిలుకూరి శ్యామ్, సతీష్, శంకర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో పని చేయాలి: సీపీఎం

మిర్యాలగూడ : సీపీఎం పార్టీలో పని చేస్తూ అమరులైన నాయకుల స్ఫూర్తితో పార్టీ కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ కోరారు. కామ్రేడ్ నక్రేకంటి అంజయ్య రెండవ వర్ధంతిని మంగళవారం పట్టణ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాట పటిమతో అంజయ్య చేసిన సేవలు స్ఫూర్తి దాయకమన్నారు. కార్యక్రమంలో నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జగదీష్‌చంద్ర, మహమ్మద్ బిన్ సయ్యద్, 20వ వార్డు కౌన్సిలర్ బావండ్ల పాండు, మల్లు గౌతమ్‌రెడ్డి, రామచంద్రు, రవినాయక్, సత్యనారాయణరావు, అయూబ్ ఖాన్, శంకర్, రెహమాన్ ఖాన్, చారి, రామమూర్తి, సైదానాయక్, రాంరెడ్డి, మల్లేశ్వరి, రాజ్యం, నాగమణి, శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

మిర్యాలగూడ అర్బన్ : విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్- 327 నిరంతం కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ జి. ముత్తయ్య అన్నారు. మంగళవారం స్థానికంగా జరిగిన యూనియన్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనేజింగ్ సెక్రటరీ పి. వెంకటేశ్వర్లు, అమర్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కోటిరెడ్డి, రాజేశ్వర్ రావు, డి. శ్రీనివాస్, పాషా, సలీం, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదును ఉద్యమంలా చేపట్టాలి

మిర్యాలగూడ టౌన్: సభ్యత్వ నమోదును ఉద్యమంలా చేపట్టాలని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకలు అల్లుబెల్లి అమరేందర్‌రెడ్డి అన్నారు. ీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి, రమేష్, టీఆర్ఎస్ నాయకులు బానావత్ రతన్‌సింగ్ నాయక్, అంజిరెడ్డి, బాలాజీనాయక్, శ్రీనివాస్, మనోహర్, విక్రమ్, సుజిత్, గోపి, వెంకటేష్, కోటేష్, ప్రసాద్, రాము, బిక్కన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలకు గడువు పెంపు

మిర్యాలగూడ టౌన్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీలో ప్రవేశం పొందగోరే వారు ఈ నెల 4వ తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలని స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ ఎం.రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులలో ప్రవేశాల కొరకు ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని, ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు ప్రవేశ పరీక్షకు హాజరై ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుందన్నారు. ప్రవేశానికి దరఖాస్తులను ఆన్‌లైన్ విధానం ద్వారా చేసుకోవాలని ఇతర వివరాలకు 7382929640 నెంబర్‌ను సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

మిర్యాలగూడ టౌన్: ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ సత్యబాబు కోరారు. మంగళవారం కార్యాలయంలో మాట్లాడుతూ 2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను కార్యాచరణ ప్రణాళిక ద్వారా షెడ్యూల్ కులాల కుటుంబాలను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం రుణాలు అందజేయనుందన్నారు. సంవత్సర ఆదాయం 2 లక్షల లోపు ఉండి 21 నుంచి 50 ఏళ్ల లోపు అభ్యర్థులు ఈ నెల 15వ తేదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు కార్యాలయంలోని మెప్మా విభాగంలో సంప్రదించాలన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

మిర్యాలగూడ: విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని డాక్టర్ జాడి రాజు సూచించారు. ప్రజాసైన్స్ వేదిక ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హాజరై మాట్లాడారు. నిరక్షరాస్యతతో నేటికి మారుమూల గ్రామాల్లో మూఢనమ్మకాలపై ప్రజలు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. విద్యతో పాటు సైన్స్ పరిజ్ఞానం పెంపొందించుకోవడం వలన అపోహలు, మూఢనమ్మకాల నుంచి ప్రజలు బయటపడతారని అన్నారు. సైన్స్‌పై అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో విరివిగా సదస్సులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ధన్‌రాజ్, సంజీవరెడ్డి, శ్రీనివాస్, లక్ష్మయ్య, మల్లయ్య, ప్రవీణ్, రామకృష్ణ, మాధవి, కందుకూరి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక

తిరుమలగిరి(సాగర్): తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా తునికినూతల గ్రామానికి చెందిన రమావత్ దేవునాయక్ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శంకర్‌నాయక్, రమేష్‌నాయక్, వినోద్ పాల్గొన్నారు.

గిరిజన మహాసభను విజయవంతం చేయాలి

తిరుమలగిరి(సాగర్): నాగార్జునసాగర్‌లోని విజయవిహార్‌లో ఈనెల 11వ తేదీన నిర్వహించే ప్రపంచ గిరిజన ఆదివాసి దినోత్సవ రాష్ట్ర స్థాయి మహాసభకు విజయవంతం చేయాలని ఈ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమావత్ దినేష్‌నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాసభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు ఆంగోతు భగవాన్‌నాయక్, సర్దార్‌నాయక్, మంగ్తానాయక్, దీప్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

పెద్దవూర: మండల పరిధిలోని దుబ్బతండాకు చెందిన ఎం.బిచ్చానాయక్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ 45వేల చెక్కును మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో టీఆర్ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు గడ్డంపల్లి రవింధర్ రెడ్డి, కర్నాటి విజయభాస్కర్‌రెడ్డి, గుంటుక వెంకట్ రెడ్డి, గజ్జల లింగారెడ్డి, గాలి సైదిరెడ్డి, రమావత్ రవి నాయక్, పరమేష్, నాగేవ్వర్ రావు తదితరులు ఉన్నారు.

టీఎస్‌యూ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ టౌన్: తెలంగాణ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆగస్టు5న హైదరాబాద్‌లో నిర్వహించే ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని టీఎస్‌యూ జిల్లా నాయకుడు సన్ని అన్నారు. మంగళవారం స్థానికంగా టీఎస్‌యూ పోస్టర్, గొడపత్రికను విడుదల చేశారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే మహాసభకు విద్యార్థులందరూ తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కొండ ప్రశాంత్, అల్లుబెల్లి సాయి, వెంకటేష్, అజయ్ నల్లపు, విజయ్, ముండ్లగిరి విజయ్‌చంద్ర, రాజు, శివ, లాలు, అష్రఫ్, శ్రీకాంత్, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20
నల్లగొండ
బుధవారం 2 ఆగస్టు 2017

చెరువుగట్టు అక్రమాలపై విచారణ

● అధికారుల బదిలీలకు రంగం సిద్ధం ● వాటిని అడ్డుకునేందుకు అధికారుల పైరవీలు
● వారి తీరుపై రాష్ట్ర స్థాయి అధికారుల ఆగ్రహం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)
చెరువుగట్టులో వివిధ పనుల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడటమే కాకుండా ఏళ్లుగా తిష్ట వేసిన అధికారుల బదిలీకి రంగం సిద్ధమైంది. చెరువుగట్టులో అవినీతి పట్ల రాష్ట్రస్థాయి అధికారులు విచారణ నిర్వహించడమేగాక ఉద్యోగుల స్థాన చలనం చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఈనెల 28న 'ఆంధ్రజ్యోతి' మినీలో 'చూడు చూడు అవినీతి జాడలు' పేరిట ప్రత్యేక కథనం ప్రచురితమైంది. ముడా తగాదాలు, చెల్లింపుల్లో బేర సారాలు, మూడేళ్లుగా జాడలేని అభివృద్ధి పనులు, అసౌకర్యాలతో భక్తులు పడుతున్న ఇబ్బందులపై వెలువడిన కథనానికి రాష్ట్రస్థాయి అధికారులు స్పందించడమేగాక చర్యలకు సిద్ధమయ్యారు. అయితే బదిలీ విషయం తెలుసుకున్న సదరు అధికారులు పైరవీల కోసం స్థానిక అధికార పార్టీ నేతలు, వారి ఇళ్లచుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్లు తెలిసింది. కాగా, పైరవీల విషయం తెలిసిన రాష్ట్రస్థాయి అధికారులు మరింత ఆగ్రహంతో ఉన్న ట్లు సమాచారం. ఎన్ని ఒత్తిడులు వచ్చినా అక్రమాలను చూస్తూ ఊరుకోకుండా బదిలీలు చేసేందుకే వారు సిద్ధమైనట్లు వినికిడి.

భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

● ఎలబర్స్ పర్వతారోహకురాలు శ్రీవిద్యను అభినందించిన కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ
● ఆలేరులో విజయోత్సవ ర్యాలీ

యాదాద్రి, ఆంధ్రజ్యోతి, ఆలేరు, యాదాద్రి టౌన్ : ఐరోపా ఖండంలోని అత్యంత ఎత్తయిన పర్వతం ఎలబర్సును అధిరోహించి రికార్డు సాధించిన ఆలేరు సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థిని బి.శ్రీవిద్యను మంగళవారం కలెక్టర్ అనితా రామచంద్రన్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి వేర్వేరుగా అభినందించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన హరితహారం కార్యక్రమంలో శ్రీవిద్య తల్లిదండ్రులను కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీవిద్య భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వదించారు. బాలబాలికలు శ్రీవిద్యను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా శ్రీవిద్య మాట్లాడుతూ ప్రపంచంలో ఎత్తయిన ఎవరెస్ట్ శిఖరం అధిరోహించడం తన లక్ష్యమని తెలిపింది. తాను భవిష్యత్తులో ఐపీఎస్ అధికారిగా సేవలుఅందించాలని ఆశాభావం వ్యక్తం చేసింది. ఇక హైదరాబాద్‌లోని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతను ఆమె నివాసంలో గురుకుల విద్యాలయం అధ్యాపక బృందంతో కలిసి శ్రీవిద్య, తల్లిదండ్రులు కలిశారు. ఎలబర్స్ పర్వతా శిఖరం అధిరోహణతో ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాతలు సాధించి పెట్టడం హర్షణీయమన్నారు. శ్రీవిద్యకు ప్రభుత్వపరంగా ఆర్థిక సాయంతో పాటు అన్ని వసతులు కల్పిస్తామని ఆమె చెప్పారు.



శ్రీవిద్యను అభినందిస్తున్న విప్ సునీత



శ్రీవిద్యను అభినందిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

ఆలేరులో విజయోత్సవ ర్యాలీ

ఆలేరు : ఎలబర్స్ పర్వతా శిఖరాన్ని అధిరోహించిన గురుకుల విద్యార్థిని శ్రీవిద్యను విద్యార్థులు, అధ్యాపకులు అభినందిస్తూ మంగళవారం సాయంత్రం ఆలేరులో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. శ్రీవిద్యతోపాటు ఆమె తల్లిదండ్రులను ప్రత్యేక వాహనంలో విద్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. రైల్వే గేటు చౌరస్తా, పోలీస్ స్టేషన్, బస్టాండ్ మీదుగా ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు శ్రీవిద్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ క్యాసగల్ల అనసూయ, మాజీ సర్పంచ్ టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆకవరం మోహన్ రావు, బీగెస్ సంస్థ అధ్యక్షుడు రవీందర్ చౌహాన్ పలువురు శ్రీవిద్యను అభినందిస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. కార్యక్రమంలో గురుకుల విద్యాలయ సంస్థ ఆర్‌సీవో శకునాయక్, డీసీవో లక్ష్మీనారాయణ, విద్యాలయం ప్రిన్సిపల్ శ్రీశైలం, శ్రీధర్ రావు, ప్రకాశ్ రావు, వెంకట నర్సయ్య, అనుపమ, శ్రీవిద్య తల్లిదండ్రులు స్వరూప, సైదులు పాల్గొన్నారు.



దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో సామూహిక అర్చనలు

కనగల్ : కనగల్ మండలం దర్వేశిపురం స్టేజి వద్ద గల శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయానికి శ్రావణ మాసం రద్దీ కొనసాగుతోంది. మంగళవారం వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో సామూహిక అభిషేక, కుంకుమార్చన పూజలను జరిపారు. శివుని విగ్రహం వద్ద కొబ్బరికాయలు కొట్టారు. పుట్ట వద్ద పాలుపోసి పసుపు కుంకుమలు చల్లి ముడుపులు కట్టారు. కొంత మంది భక్తులు బోనాలతో తరలివచ్చి ఇష్టదైవానికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పాలకూరి గణేష్ గౌడ్, అర్చకులు మల్లాచారి, శ్రవణ్‌కుమారాచార్యులు, సుదర్శనాచార్యులు, ఫణి, నాగరాజు, శ్రీను సిబ్బంది చంద్రయ్య, లింగయ్య, ఆంజనేయులు, ఉపేందర్‌రెడ్డి, నాగరాజు ధర్మకర్త నగేష్ ఉన్నారు.



దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో సమూహిక అర్చనలు చేస్తున్న భక్తులు

గొర్రెల కొనుగోళ్లను వేగవంతం చేయాలి

● కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్

నల్లగొండ : గొర్రెలను మొదట కొనుగోలు చేసిన అనుభవంతో ఇప్పుడు కూడా వేగవంతం చేయాలని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. మంగళవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గొర్రెల పంపిణీలో జిల్లా రాష్ట్రంలోనే ముందంజలోనే ఉందని, నిర్దేశించిన లక్ష్యానికి చేరుకోవడానికి కృషి చేయాలన్నారు. గొర్రెలకు ఇన్స్యూరెన్స్ చేసి ట్యాగ్ వేయాలన్నారు. గొర్రెలకు ఆరోగ్య సమస్యలు రాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లా సరిహద్దుల్లో, చెక్‌పోస్టుల్లో గొర్రెలు తరలిపోకుండా తనిఖీలు చేయాలన్నారు. సమావేశంలో పశు సంవర్ధక శాఖ జేడీ సీహెచ్ రమేష్, ఏడీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



తల్లిపాల వారోత్సవంపై అవగాహన కల్పించాలి

తల్లిపాల వారోత్సవాల్లో తల్లిపాల ప్రాముఖ్యత గురించి గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. మంగళ వారం ఆయన తన క్యాంప్ కార్యాలంలో సీడీపీవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డలకు ఎంతో మేలు చేస్తాయని, పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించటంతోపాటు కనీసం 6నెలలు బిడ్డకు తల్లి పాలు పట్టించినట్లైతే బిడ్డతోపాటు తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. సమావేశంలో మహిళా కోఆర్డినేటర్ మాలె శరణ్యారెడ్డి సంక్షేమ శాఖాధికారిణి పుష్పలత, ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ నర్సింగ్ రావు, డీఈఓ చంద్రమోహన్, ఐసీడీఎస్ జిల్లా కోఆర్డినేటర్ రవికుమార్, డీసీపీవో గణేష్ తదితరులు పాల్గొన్నారు.





సీఎం కేసీఆర్, గవర్నర్‌ను కలిసిన సామేల్

శాలిగౌరారం : తన కుమారుడి వివాహానికి హాజరుకావాలని సీఎం కేసీఆర్ దంపతులను, గవర్నర్ నరసింహన్‌ను రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ మందుల సామేల్ మంగళవారం కలిసి పెళ్లి పత్రిక, పట్టువస్త్రాలు అందజేసి ఆహ్వానించారు.

